epaper.ninadamnews.com

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, ఆగస్టు 1, 2026 | సంపుటి - 22 | సంచిక 304 | వెల - 7 | పేజీలు - 12 - 8

Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## రంగనాథ్‌ను తొలగించండి

### హైకోర్టు ఉత్తర్వులు

హైడ్రా ,శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్ కంపెనీ కేసులో..






**హైదరాబాద్,జూలై31(నినాదం):** హైడ్రా, శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్ కంపెనీ కేసులో తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు వెలువడ్డాయి. లోతుకుంట భూముల వ్యవహారంలో ఇటీవల ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తప్పించాలని సీఎస్‌ను హైకోర్టు కోరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దానికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడ్డాయి.

▸▸తరువాయి2లో..



## సెప్టెంబర్‌లో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు

- భారత్ ఆతిథ్యంలో సమావేశాలు
- హాజరుకానున్న చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్

**న్యూఢిల్లీ,జూలై31(నినాదం):** చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ త్వరలో భారత్ పర్యటనకు రానున్నారు. 2020లో గల్వాన్ లోయలో భారత్`చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణ తర్వాత తొలిసారి జిన్‌పింగ్ భారత్ పర్యటనకు రాబోతున్నారు. సెప్టెంబర్‌లో భారత్‌లో జరగనున్న బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి రావాల్సిందిగా జిన్‌పింగ్‌కు భారత్ ఆహ్వానం పంపింది.

▸▸తరువాయి2లో..



## పివోకెలో పాక్ ఆర్మీ దాడులు

తీవ్రంగా ఖండించిన భారత్

▸▸తరువాయి2లో..

## విదేశీ విద్యార్థులపై ఫీజుల పిడుగు

### లక్ష డాలర్ల ఫీజుపై ట్రంప్ కసరత్తు



**న్యూయార్క్,జులై31(నినాదం):** అంతర్జాతీయ విద్యార్థుల నుంచి ట్రంప్ సర్కారు లక్ష డాలర్ల ఫీజు వసూల్ చేసే ప్రణాళిక వేసింది. అమెరికా వర్సిటీల్లో విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత అక్కడే పని చేయాలనుకుంటున్న స్టూడెంట్స్ నుంచి లక్ష డాలర్లు వసూల్ చేసే ఆలోచనలో ట్రంప్ సర్కారు ఉన్నట్లు తెలుస్తోంది. వాల్ స్ట్రీట్ జర్నల్ దీనిపై కథనాన్ని రాసింది. హెచ1`బీ వీసాదారుల నుంచి లక్ష డాలర్ల ఫీజు వసూల్ చేయాలన్న ప్రతిపాదనను అమెరికా కోర్టు కొట్టివేయడంతో.. ట్రంప్ సర్కారు కొత్త మార్గాన్ని అన్వేషిస్తున్నది.

▸▸తరువాయి2లో..

## ఉపాధి, ఉద్యోగాల కల్పనపై సీఎం ఫోకస్



- టామ్‌కాంకు కొత్త బాధ్యతలు అప్పగింత
- డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ
- స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

***టామ్‌కాంకు కొత్త బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. పాస్‌పోర్టు నుంచి ఉద్యోగం వరకు సేవలు అందజేయాలని సూచించారు. విదేశీ ఉద్యోగాల కోసం టామ్‌కాం, మ్యాన్‌పవర్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిపారు.***

**హైదరాబాద్,జూలై31(నినాదం):** యువత ఉపాధి, నైపుణ్యాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో యువత ఉపాధి, నైపుణ్యాలపై శక్తి శాఖ అధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు అంశాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. విదేశాలకు వెళ్లే కార్మికుల పూర్తి వివరాలను నమోదు చేయాలని సీఎం మార్గనిర్దేశం చేశారు. టామ్‌కాంకు మాజీ ఐఎఫ్‌ఎస్ అధికారిని సీఈవోగా నియమిస్తామని అన్నారు. డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జర్మన్, జపనీస్, కొరియన్ సహా విదేశీ భాషలకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. బ్లూ కాలర్ ఉద్యోగ శిక్షణార్థులకు స్కాలర్‌షిప్‌లపై అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఇంజినీరింగ్, ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఏటీసీల్లో ఈవీ సర్వీసింగ్, డ్రోన్ టెక్నాలజీ కోర్సులు ప్రవేశపెడతామని చెప్పుకొచ్చారు. నర్సుల గ్లోబల్ డిమాండ్‌కు అనుగుణంగా కొత్త నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



2 తరువాయి

## తెలంగాణలో ఫ్యామిలీ సర్టిఫికెట్

- జారీని ప్రారంభించిన డిప్యూటీ సిఎం భట్టి

## మెటాపై సైబర్ క్రైమ్ కేసు

### పలువురు సోషల్ మీడియా యూజర్లపైనా కేసు

### ప్రధాని మోడీ వీడియో మార్ఫింగ్ ఘటనపై




**హైదరాబాద్,జులై31(నినాదం):** భారత ప్రభుత్వం, ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం 'మెటా' మధ్య కొనసాగుతున్న వివాదం మరింత ముదిరింది. కేంద్ర మంత్రిత్వ శాఖ గురువారం మెటాకు మరోసారి నోటీసులు జారీ చేయగా, తాజాగా హైదరాబాద్ పోలీసులు కూడా రంగంలోకి దిగారు. మెటా ఇండియా హెడ్ అరుణ్ శ్రీనివాస్‌తో పాటు పలువురు సోషల్ మీడియా యూజర్లపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోడీకి సంబంధించిన ఓ వీడియోను ఎఐ సాంకేతికతతో మార్ఫింగ్ చేసి, సోషల్ మీడియాలో వ్యాప్తి చేసినట్లు ఆరోపణలు రావడంతో ఈ చర్యలు తీసుకున్నారు.

▸▸తరువాయి2లో..





## నేలకొరిగిన ఉద్యమ కెరటం

- బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది కన్నుమూత
- చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి
- కన్నీటి సముద్రంగా మారిన నర్సంపేట
- 'పెద్ది' అంతిమయాత్రకు పోటెత్తిన జనం!
- దారి పొడవునా కన్నీటి నీరాజనాలు
- అభిమాన నాయకుడు మరణంతో విషాదం

**తెలంగాణ ఉద్యమ కెరటం, కేసీఆర్ ప్రధాన అనుచరుడు, నర్సంపేట రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన రైతు బాంధవుడు, ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర సాధనలో తనదైన ముద్ర వేసి అందరి మన్ననలు పొందిన ఉద్యమ నేత, నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఇకలేరు. గత ఐదు రోజులుగా చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున ఉదయం 12 గంటల 51 నిమిషాలకు కన్నుమూశారు.**

**నర్సంపేట జులై 31 (నినాదం ):** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరణ వార్త విని కడసారి చూపు కోసం నర్సంపేట నియోజకవర్గం అంతా కన్నీటి సంద్రంగా మారింది. గిర్నీ బావి నుంచి నర్సంపేట వరకు పెద్ది సుదర్శన్ రెడ్డి కడసారి చూపు కోసం వేలాదిగా జనం తరలివచ్చారు. ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలిచిన నాయకుడికి చివరి వీడ్కోలు పలికేందుకు దారి పొడవునా నిల్చున్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు, ఇతర పార్టీ నేతలను చూడగానే గుక్కపెట్టి ఏడుస్తూ, తమ ఆవేదనను కన్నీటి

▸▸తరువాయి2లో..

## తెలంగాణలో మరోమారు సర్ గడువు పొడిగింపు

### మరో వారం రోజులు పొడిగిస్తూ ఇసి ఆదేశాలు

### ఆగస్టు 10 వరకు పొడగించినట్లు వెల్లడి



***కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని మరోమారు పొడిగించింది. ఆగస్టు 10 వ తేదీ వరకు ఓటర్లు తమ వివరాలను బీఎల్‌వో లకు అందజేయాలని స్పష్టం చేసింది.***

▸▸వివరాలు2లో..



## ఫార్ములా ఈ రేస్ కేసు 25కు వాయిదా

### నాంపల్లి ఎసిబి కోర్టుకు హాజరైన కెటిఆర్

**హైదరాబాద్,జూలై31(నినాదం):** ఫార్ములా`ఈ రేస్ కేసు విచారణలో భాగంగా నాంపల్లి ఏసీబీ కోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ఈ విచారణకు మాజీ మంత్రి, బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరయ్యారు. ఏసీబీ కోర్టు నోటీసులతో తొలిసారిగా విచారణకు కేటీఆర్, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎలఎన్ రెడ్డి హాజరయ్యారు.

▸▸తరువాయి2లో..

## ఇందిరమ్మ టవర్స్‌కు టెండర్ ప్రారంభం

### ఆగస్టు చివరలో నిర్మాణాలకు శ్రీకారం : రెవెన్యూ మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,జూలై31(నినాదం):** ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు ఆగస్టు చివరి వారంలో శ్రీకారం చుడతామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. క్యూర్ లో ఇందిరమ్మ టవర్స్ టెండర్ ప్రక్రియ ప్రారంభం చేస్తామన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు..

▸▸తరువాయి2లో..

## రాష్ట్రంలోని ప్రాజెక్టులకు జలకళ

- శ్రీరాంసాగర్‌కు పెరిగిన వరద ఉధృతి
- జూరాలకు భారీగా చేరుకుంటున్న వరద
- ఎల్లంపల్లి వద్ద శ్రీపాదకు భారీగా నీరు రాక
- భద్రాచలం వద్ద గోదావరికి ఒకటో నంబర్ హెచ్చరిక జారీ

▸▸వివరాలు2లో..




## మళ్లీ దొరికిన అనకొండ

### 'నినాదం' కథనాలతో బిగిసిన ఉచ్చు

### హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**(హైదరాబాద్ - నినాదం):**

***జగిత్యాల జిల్లాలో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా పై 'నినాదం' దినపత్రిక చేసిన పోరాటం ఫలించింది. ప్రతి కదలికపై నిఘా పెట్టిన 'నినాదం ప్రతినిధులు'.., స్పష్టమైన సమాచారంతో కథనాలు అందించారు. ఈ కథనాలతో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా బిగ్ షాట్ , కొండా లక్ష్మణ్ చుట్టూ ఉచ్చు బిగుసుకుంది.***

ఎట్టకేలకు రెండవసారి చట్టం రికార్డులలోకి ఎక్కనున్నట్లు సమాచారం. గతంలోనే పీడి యాక్ట్ పెట్టినప్పటికీ కూడా తన అక్రమ దందాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపకుండా వేలకోట్ల సామ్రాజ్యాన్ని నిర్మించినట్లు అధికారులు గుర్తించారు. జగిత్యాల జిల్లాలోని పలు రైస్ మిల్లులలో సిఎంఆర్ కుంభకోణం కూడా జరిగినట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. ఈ మేరకు 'కొండ'ను సరైన రీతిలో విచారణ చేయడంతో పాటు అతను అనుచరులు వాడిన అన్ని మొబైల్ ఫోన్లు, మిల్లుల వద్ద ఉన్న సీసీ కెమెరా రికార్డులను కూడా పరిశీలిస్తే మరిన్ని కీలకమైన ఆధారాలు దొరికే అవకాశం ఉన్నట్లు అభిప్రాయాలు వినవస్తున్నాయి. దీంతో 'కొండ'తో అంట కాగిన అధికారుల నాయకుల వివరాలతో వేలాది కోట్ల అక్రమ వ్యవహారాలు బయటపడే అవకాశం ఉంది. కాగా 'నినాదం' కథనాలపై రాష్ట్ర ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు.






## నకిలీ ఎరువులు కొని మోసపోవద్దు

### లైసెన్స్ పొందిన డీలర్ల వద్దే కొనండి

### రైతులకు వ్యవసాయ శాఖ హెచ్చరిక

**తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లోని రైతులు.. నకిలీ ఎరువులు కొనుగోలు చేసి.. ఇబ్బంది పడుతున్నట్లు వ్యవసాయశాఖకు ఫిర్యాదులు అందాయి. రాష్ట్ర వ్యవసాయశాఖ వెంటనే అప్రమత్తమైంది. దాంతో రైతులకు కీలక సూచనలు చేసింది.**

▸▸వివరాలు2లో..

# సెప్టెంబర్‌లో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు



అయితే భారత్ పర్యటనకు జిన్‌పింగ్ సిద్ధంగా ఉన్నట్లుగా వార్తలు వెలువడుతున్నాయి. గల్వాన్ ఘటన అనంతరం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు కనిష్ట స్థాయికి చేరుకున్న నేపథ్యంలో జిన్‌పింగ్ పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. బ్రిక్స్ కూటమికి ఈ ఏడాది భారత్ అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తోంది. బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలకు చైనా మద్దతు ప్రకటించిన నేపథ్యంలో.. జిన్‌పింగ్ ఢిల్లీలో జరిగే శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యే అవకాశం ఉందని ఈ పరిణామాలపై అవగాహన ఉన్న వర్గాలు తెలిపినట్లు సమాచారం. అయితే జిన్‌పింగ్ భారత పర్యటనపై ఇప్పటివరకు చైనా లేదా భారత్ నుంచి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ బ్రిక్స్ సదస్సుకు హాజరుకావాలని చైనా అధ్యక్షుడికి భారత్ ఇప్పటికే అధికారిక ఆహ్వానం పంపినట్లు తెలుస్తోంది.చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ మాట్లాడుతూ.. అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు, అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య సహకారానికి బ్రిక్స్ ఒక ముఖ్యమైన వేదిక అని పేర్కొన్నారు. బ్రిక్స్ సహకారానికి చైనా అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఈ కూటమి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటుందని తెలిపారు. ఈ ఏడాది బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్న భారత్.. శిఖరాగ్ర సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చైనా పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం సెప్టెంబర్ 12, 13 తేదీల్లో న్యూఢిల్లీలో జరగనుంది. ఈ సమావేశానికి జిన్‌పింగ్ హాజరుపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. జిన్‌పింగ్ భారత్‌కు వస్తే.. 2020 గల్వాన్ ఘర్షణ తర్వాత ఆయన చేపట్టే తొలి భారత పర్యటనగా ఇది నిలవనుంది. చివరిసారిగా జిన్‌పింగ్ 2019 అక్టోబర్‌లో భారత్‌లో పర్యటించారు. ఆ సమయంలో తమిళనాడులోని మామల్లపురంలో ప్రధాని మోడీతో రెండో అనధికారిక శిఖరాగ్ర సమావేశం నిర్వహించారు. అనంతరం 2020లో గల్వాన్ లోయలో ఇరు దేశాల సైనికుల మధ్య ఘర్షణ చోటుచేసుకోవ డంతో భారత్`చైనా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. మరోవైపు ప్రధాని మోడీ 2025లో చైనాలో పర్యటించారు. టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్నారు. దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత ప్రధాని మోడీ చైనాలో పర్యటించడం ఇదే తొలిసారి. బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా భారత్‌కు వచ్చే అవకాశం ఉందని క్రెమ్లిన్ ఇప్పటికే ధ్రువీకరించింది. బ్రిక్స్ సభ్య దేశమైన ఇరాన్ కూడా సమావేశంలో పాల్గొనే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే ఇరాన్ నుంచి ఏ స్థాయి ప్రతినిధి బృందం హాజరవుతుందన్న విషయంపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇదిలా ఉండగా.. బంగ్లాదేశ్ కూడా బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో అత్యున్నత స్థాయిలో పాల్గొనే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. న్యూఢిల్లీలో జరగనున్న బ్రిక్స్ సదస్సుకు హాజరుకావాలని బంగ్లాదేశ్ ప్రధానికి ప్రధాని మోడీ ఆహ్వానం పంపినట్లు తెలుస్తోంది. ఈ ఆహ్వానాన్ని ప్రస్తుతం సవిక్షిస్తున్నామని బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి ఖలీలుర్ రహ్మాన్ బుధవారం తెలిపారు.

బ్రిక్స్ కూటమిలో తొలుత బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా సభ్యదేశాలుగా ఉన్నాయి. 2024లో ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, య ఏఈ దేశాలు బ్రిక్స్‌లో చేరాయి. 2025లో ఇండోనేషియా కూడా కూటమిలో సభ్యత్వం పొందింది. ప్రస్తుతం విస్తరించిన బ్రిక్స్ కూటమికి భారత్ అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తుండటంతో.. సెప్టెంబర్‌లో న్యూఢిల్లీలో జరగనున్న శిఖరాగ్ర సమావేశంపై అంతర్జాతీయంగా ఆసక్తి నెలకొంది.

# కొత్తగా రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులు

**ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజనకు 5,070 కోట్లు**

**పిఎం కిసాన్ సమ్మాన్ నిధికి 3,15,614 కోట్ల రూపాయలు**

**కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన అశ్వినీ వైష్ణవ్**

**న్యూఢిల్లీ,జూలై31(నినాదం):**

కేంద్ర కేబినెట్ నేడు రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఈ వివరాలను మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. మొత్తం 4,50,988 కోట్ల రూపాయల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజనకు 5,070 కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పారు. ఇప్పటికే తలసరి సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంలో భారత్ మొదటి స్థానంలో ఉందని మంత్రి అన్నారు. ఈ పథకం కింద డ్యామ్‌లు, సరస్సులపై ఫ్లోటింగ్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి 5000 మెగా వాట్స్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశిరచుకున్నామని అన్నారు. రాబోయే ఐదేళ్లల్లో ఎ`లోటింగ్ సోలార్ ప్యానెల్ విద్యుత్ ఉత్పత్తిని 7 రెట్లు పెంచుతామని చెప్పారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధికి 3,15,614 కోట్ల రూపాయలు కేటాయించి నట్టు మంత్రి తెలిపారు. 2026`2030 మధ్య కాలానికి ఈ మొత్తాన్ని కేటాయించినట్టు తెలిపారు. ఇక సముద్ర మంథన్ పథకానికి 84,084 కోట్ల రూపాయలను కేంద్రం కేటాయించింది. 2030`31 వరకూ ఈ మొత్తాన్ని వినియోగించనున్నారు. సముద్రం అడుగున దాగున్న ముడిచమురు, సహజవాయువు వనరుల గుర్తింపు కోసం కేంద్రం ఈ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే.

## రంగనాథ్‌ను తొలగించండి

హైడ్రా కమిషనర్ కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారన్నది సుస్పష్టమని హైకోర్టు అందులో పేర్కొంది. వివాదాస్పద ఆస్తిలోకి యంత్రాలు, సిబ్బందితో వెళ్లడం చట్టవిరుద్ధమని తెలిపింది. రంగనాథ్‌ను వీలైనంత త్వరగా బదిలీ చేయాలని.. ఆయన స్థానంలో మరొకరిని నియమించాలని సీఎస్‌కు సూచించింది. టాటా మోహన్‌రావు కేసులో సుప్రీంకోర్టు ఉత్తర్వులను ఈ సందర్భంగా ఉదహరించింది. చట్టపాలన మాత్రమే కొనసాగాలని.. వ్యక్తుల ఆధిపత్యం పెరిగితే ప్రజాస్వామ్యానికి మరణ శాసనం అవుతుందని పేర్కొంది.

## విదేశీ విద్యార్థులపై ఫీజుల పిడుగు

విద్యార్థులకు ఇచ్చే ఎఫ్`1 వీసాలకు ఎక్స్‌టెన్షన్‌గా భావించే ఆప్టికల్ ప్రాక్టికల్ ట్రై నింగ్ వీసాలపై అధిక ఫీజును వసూల్ చేయాలని ఆ దేశ హోంశాఖ భావిస్తున్నట్లు ద వాల్ స్ట్రీట్ జర్నల్ తన కథనంలో వెల్లడించింది. ఓపీటీ ప్రోగ్రామ్ ప్రకారం విదేశీ విద్యార్థులు తాము విద్యను పూర్తి చేసుకున్న ప్రాంతంలో సుమారు మూడేళ్ల వరకు పనిచేసే అవకాశం ఉంటుంది. 2024 నాటి రికార్డుల ప్రకారం సుమారు 4 లక్షల 19వేల విదేశీ విద్యార్థులు ఓపీటీ స్కీమ్ కింద అమెరికాలో పనిచేస్తున్నట్లు తెలిసింది. హెచ1`బీ వీసాదారులపై లక్ష డాలర్ల ఫీజును వసూల్ చేయడాన్ని అమెరికాలోని టెకీ కంపెనీలు వ్యతిరేకించాయి. అమెరికా వర్సిటీల్లో చదివే విద్యార్థులకు ఆ కంపెనీలే ఎక్కువ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంటాయి.

## మెటాపై సైబర్ క్రైమ్ కేసు

సీజేపీ నిరసన సమయంలో ప్రధాని మోడీ షేర్ చేసిన వీడియోను కొందరు ఎఐ సహాయంతో ఎడిట్ చేసి, తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ప్రచారం చేశారని పోలీసులు తెలిపారు. మెటా యాజమాన్యంలోని ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో ఈ మార్ఫింగ్ వీడియోలు వైరల్ అయినట్లు విచారణలో తేలింది. ఈ విజువల్స్ ప్రజలను తీవ్రంగా తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, నూతన భారతీయ న్యాయ సంహిత , ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయని దర్యాప్తు సంస్థలు వెల్లడించాయి. ఈ డీప్‌ఫేక్ వీడియోలను ఎవరు సృష్టించారు? సోషల్ విడియాలో ఇవి అంత విస్తృతంగా ఎలా వ్యాపించాయి? ప్లాలట్‌ఫామ్స్ వద్ద ఉన్న భద్రతా చర్యలు వీటిని అడ్డుకోవడంలో సరిపోలేదా? అనే కోణంలో సైబర్ క్రైమ్ పోలీసులు సమగ్ర విచారణ జరుపుతున్నారు. వీటిని రూపొందించి, షేర్ చేసిన ప్రతి ఒక్కరి పాత్రపై ఆరా తీస్తున్నారు. ఇటీవలే హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు మెటా ప్రతినిధులను పిలిపించి, ప్లాట్‌ఫామ్‌లలో ఎ స్కామ్‌లు, నకిలీ ప్రకటనలు, మార్ఫింగ్ కంటెంట్‌ను గుర్తించి తొలగించే ప్రక్రియపై వివరణ కోరారు. దీనిపై స్పందించిన మెటా ప్రతినిధులు అధికారుల ముందు హాజరై, తమ వద్ద ఉన్న కంటెంట్ మోడరేషన్ విధానాలు, నిబంధనల వివరాలను సమర్పించారు. ప్రస్తుతం ఈ విచారణ ప్రాథమిక దశలోనే ఉందని పోలీసులు స్పష్టం చేశారు. డిజిటల్ ఆధారాల ప్రకారమే అన్ని ఆరోపణలను పరిశీలిస్తామని, ప్రస్తుతం ఎవరిపై నేరం రుజువు కాలేదని, దర్యాప్తు ఫలితాల ఆధారంగానే తదుపరి చర్యలు ఉంటాయని తెలిపారు.

## ఫార్ములా ఈ రేస్ కేసు 25కు వాయిదా

ఫార్ములా`ఈ రేస్ కేసులో ఇప్పటికే చార్జ్‌షీట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. కార్ రేస్‌తో ఊఓఆంకు రూ.54.88 కోట్ల నష్టం జరిగిందని చార్జ్‌షీట్‌లో ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. కేటీఆర్, ఐఏఎస్ అర్వింద్ కుమార్, హెచఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎలఎన్ రెడ్డి, ఈఇక్ష కంపెనీని నిందితులుగా ఏసీబీ అధికారులు ఈ కేసులో చేర్చారు. ఛార్జ్‌షీట్ ధాఖలు చేసిన తర్వాత మొదటి కేసును న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ ఛార్జ్‌షీట్‌ను పరిగణలోకి తీసుకున్నామని కోర్టు తెలిపింది. తదుపరి ఈ కేసులో ట్రయల్ మొదలు పెట్టనుంది. తదుపరి విచారణను ఆగస్టు25వ తేదీకి ఏసీబీ కోర్టు వాయిదా వేసింది. కేటీఆర్ లక్ష పూచీకత్తు , 2 షూరిటీస్ సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది.

## నకిలీ ఎరువులు కొని మోసపోవద్దు

**హైదరాబాద్,జూలై31(నినాదం):**

తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లోని రైతులు.. నకిలీ ఎరువులు కొనుగోలు చేసి.. ఇబ్బంది పడుతున్నట్లు వ్యవసాయశాఖకు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయశాఖ వెంటనే అప్రమత్తమైంది. దాంతో రైతులకు కీలక సూచనలు చేసింది. నకిలీ డీఏపీ ఎరువులు కొనుగోలు చేయవద్దని రైతులకు స్పష్టం చేసింది. లైసెన్స్ పొందిన డీలర్ల వద్ద మాత్రమే ఎరువులు కొనాలని సూచించింది. ఎరువులు కొనుగోలు చేసిన తర్వాత.. బిల్లు తప్పనిసరిగా తీసుకుని భద్రపరచుకోవాలని విజ్ఞప్తి చేసింది. తక్కువ ధర పేరుతో ఎరువులు కొని మోసపోవద్దని రైతులకు తెలంగాణ వ్యవసాయ శాఖ వివరించింది. రహదారి పక్కన, లారీల్లో విక్రయించే ఎరువులు కొనవద్దని రైతులకు విజ్ఞప్తి చేసింది. అలాగే ఎరువుల సంచిపై తయారీ, గడవు తేదీలతోపాటు ఎంఆర్‌పీ వివరాలు తప్పనిసరిగా పరిశీలించాలని రైతులను కోరింది. అనుమానాస్పద ఎరువుల బస్తాలను గుర్తిస్తే.. వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని రైతులకు సూచించింది. తక్కువ ధర పేరుతో మోసాలకు గురికావద్దని రైతులను హెచ్చరించింది. జిల్లాల్లో టాస్క్‌ఫోర్స్ తనిఖీలను వ్యవసాయ శాఖ ముమ్మరం చేసింది. నకిలీ ఎరువుల తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించింది.

## పివోకెలో పాక్ ఆర్మీ దాడులు

**న్యూఢిల్లీ,జూలై31(నినాదం):**

పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో పాకిస్థాన్ ఆర్మీ దాడులపై భారత్ తీవ్ర స్థాయిలో స్పందించింది. పౌరులపై పాకిస్థాన్ అరాచకాలను భారత్ ఖండించింది. పీఓకేలో దాడులను అంతర్జాతీయ సమాజం పరిశీలించాలని విజ్ఞప్తి చేసింది. పాకిస్థాన్‌ను జవాబుదారీగా చేయాలని భారత్ పిలుపునిచ్చింది. స్థానిక మానవ హక్కుల సంఘాలు, జాయింట్ అవామి యాక్షన్ కమిటీ తెలిపిన వివరాల మేరకు.. జులై 27, 28 తేదీల్లో రావల్‌కోట్, వి ర్‌పూర్, కోట్లి, ముజఫరాబాద్ సహా పలు ప్రాంతాల్లో ప్రజలు శాంతియుతంగా లాంగ్ మార్చ్ నిర్వహిస్తుండగా పాక్ ఆర్మీ విచక్షణారహితంగా కాల్పులు జరిపింది. ఈ కాల్పుల్లో 40 మందికి పైగా నిరసనకారులు ప్రాణాలు కోల్పోయారు. 100 మందికి పైగా గాయపడ్డారు. పాక్ ఆర్మీ వందలాది మందిని అక్రమంగా అరెస్ట్ చేసి జైళ్లకు తరలించింది. పాక్ సైన్యం తమ అరాచకాలను దాచడానికి స్థానిక ఆసుపత్రులు, వీధుల నుంచి అమాయక పౌరుల మృతదేహాలను బలవంతంగా ఎత్తుకెళ్లి మాయం చేస్తోందని నేతలు ఆరోపిస్తున్నారు.

# నేలకొరిగిన ఉద్యమ కెరటం



రూపంలో కార్యకర్తలు, మహిళలు వ్యక్తం చేశారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడికి ఘన నివాళులు అర్పించారు

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతితో నర్సంపేట నియోజకవర్గం విషాదంలో మునిగిపోయింది. ప్రజలతో మమేకమైన నాయకుడిగా పేరొందిన ఆయనకు తుది వీడ్కోలు పలికేందుకు పార్టీలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మల్లెపువ్వొస్తావ్ పెద్దన్న.. మాకు పెద్ద దిక్కెవ్వరే అంటూ కార్యకర్తలు, అభిమానులు భావోద్వేగంతో కన్నీటి పర్యంతమయ్యారు. దుగ్గొండి మండలం గిర్నిబావి నుంచి ప్రారంభమైన అంతిమయాత్రలో వేలాదిగా ప్రజలు పాల్గొన్నారు. ఆయన పార్థివదేహానికి పుష్పాంజలి ఘటిస్తూ పలువురు నాయకులు, సామాజిక సంఘాల ప్రతినిధులు నివాళులర్పించారు.

పెద్ది సుదర్శన్ రెడ్డి మరణానికి సంతాప సూచకంగా నియోజకవర్గంలోని పలు విద్యాసంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. దుకాణాలను మూసివేసి, నల్ల బ్యాడ్జీలు ధరించి పలుచోట్ల నివాళి కార్యక్రమాలు నిర్వహించారు. అంతిమయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రహదారుల వెంట భారీగా తరలివచ్చిన ప్రజలతో గిర్నిబావి గ్రామం, పరిసర ప్రాంతాలు శోకసంద్రంగా మారాయి. ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, సామాజిక సంఘాల ప్రతినిధులు, అభిమానులు మాజీ ఎమ్మెల్యేకు కన్నీటి వీడ్కోలు పలికారు.

**నర్సంపేట నియోజకవర్గంలో గత ముప్పై ఏండ్లుగా ప్రజా జీవితంలో పెద్ది**

విద్యార్థి దశ నుంచే యువజన కార్యకలాపాలతో రాజకీయాల్లోకి అడుగు పెట్టిన పెద్ది తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలు చేపట్టారు. అనతికాలంలోనే ఉద్యమ నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఈ క్రమంలోనే బీఆర్‌ఎస్ అధినాయకుడు కేసీఆర్ దృష్టిలో పడ్డారు.

ఈ నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉద్యమాలకు సంబంధించి కీలక బాధ్యతలు అప్పజెప్పేవారు. పదవిలోకి వచ్చాక కన్నా రాకముందు నుంచే డివిజన్ ప్రజలతో అనుబంధం కొనసాగింది. తనను సాయం కోరుతూ వచ్చే వాళ్లకు న్యాయం చేయడం, చావు బతుకుల్లో జనాల ఇండ్లకు వెళ్లి కలిసి ధైర్యం చెప్పడం పెద్ది దినచర్యలో భాగం అయింది. బోర్లు, చెరువులపై ఆధారపడుతున్న రైతాంగం సమస్యను చూసి రెండు పంటలు పండేలా చేస్తానని నర్సంపేటకు దేవాదుల నీళ్లు తెప్పించడం, జిల్లాకు పరిమితమయ్యే మెడికల్ కాలేజీ, ఏం.జీ.ఎం తరహా ఆస్పత్రి నర్సంపేటకు తీసుకురావడంలో పెద్ది సక్సెస్ అయ్యాడు. పదవిలో ఉన్నా లేకున్నా ప్రజలతో మమేకం అవడం పెద్దిని ప్రతిపక్ష పార్టీలు సైతం గౌరవంగా చూసేలా చేసింది.

**ఉద్యమంలో కీలక పాత్ర...**

తెలంగాణ ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులను, ప్రజా సంఘాలను ఉద్యమంలో భాగస్వాములు అయ్యేలా కృషి చేశాడు. ఇంటర్ డిగ్రీ, బీటెక్ తదితర కాలేజీలకు స్వయంగా వెళ్ళి విద్యార్థులకు ఉద్యమం అవసరాన్ని, ఆవశ్యకతను వివరించేవారు. ఈ క్రమంలోనే 2010 లో వరంగల్ గర్జన సభ పెద్ద ఎత్తున నిర్వహించడంలో కీలక పాత్ర పెద్ది పోషించారు. కేసీఆర్ ఆదేశాల మేరకు ఈ సభ ఏర్పాట్లు, కార్యకర్తల సమీకరణ లో ముందుండి పని చేశాడు. లక్షల సంఖ్యలో జనాలు ఈ సభకు హాజరయ్యారు. అప్పటికే ఊపు మీద ఉన్న ఉద్యమానికి ఈ సభ మరింత ఉత్సాహం నింపింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అప్పటి టీఆర్‌ఎస్ పార్టీ బలపడటానికి కారణమైంది. ఈ క్రమంలోనే పార్టీకి సంబంధించి వరంగల్ లో జరిగే కీలక పనులను కేసీఆర్ పెద్దికి అప్పజెప్పేవారు. అధినేత కేసీఆర్ కు నమ్మిన బంటుగా ఉంటూ సమర్థవంతమైన నాయకుడిగా పేరు తెచ్చుకున్నాడు.

**రాజకీయ అరంగేట్రం...**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రం పెద్ది సుదర్శన్ రెడ్డి స్వస్థలం. 1974 ఆగస్టు 6 న పెద్ది జన్మించాడు. విద్యార్థిగా ఉన్నప్పుడే రాజకీయాల పట్ల ఆసక్తి కలిగి ఉండేవారు. కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి విభాగమైన ఎన్.ఎస్.యూ.ఐ ద్వారా రాజకీయాల్లోకి అరంగేట్రం చేశాడు. తర్వాత యూత్ పార్టీలో చేరారు. అనంతరం యువజన కాంగ్రెస్, మండల కాంగ్రెస్, దుగ్గొండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పని చేశాడు. రాజకీయ ఉద్దండుడు ఓంకార్ ఏం.సీ.పీ.ఐ పార్టీ నేతను ఎదురొడ్డి నిలిచాడు. ప్రాణహాని ఉన్నందున ప్రభుత్వం అతనికి గన్ లైసెన్స్ మంజూరు చేసింది. అనంతరం 1998లో ఉమ్మడి వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా సైతం బాధ్యతలు తీసుకున్నాడు. ఉద్యమం కోసం తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడుతున్న తరుణంలో 2001 నుంచే ఆ పార్టీలో చేరి పోటీ చేసి నల్లబెల్లి జెడ్పీటీసీ సభ్యుడిగా విజయం సాధించారు. జెడ్పీ ఫ్లోర్ లీడర్ గా సేవలందించారు. అనంతరం 2004లో ఉమ్మడి వరంగల్ జిల్లా టీఆర్‌ఎస్ కన్వీనర్, 2005లో రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా 2013 వరకు పనిచేస్తూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం జిల్లా ఇంచార్జిగా బాధ్యతలు నిర్వర్తించారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు జిల్లాలో పార్టీకి పెద్ద దిక్కుగా నిలిచాడు. మహాగర్జన సభతో పాటు అనేక ఉద్యమ కార్యక్రమాలకు నాయకత్వం వహించారు. కేసీఆర్ నిరాహార దీక్ష అనంతరం ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఉద్యమంలో ముందుండి పనిచేశారు. 2014లో నర్సంపేట నుంచి టీఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీ చేశాడు. ఎన్నికల్లో ఓటమి చవిచూసినా వెనుకడుగు వేయలేదు. ప్రజల మధ్యే ఉంటూ పార్టీని బలోపేతం చేసే దిశగా పని చేశారు. 2018లో జరిగిన ఎన్నికల్లో నర్సంపేట ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధితో పాటు శాసనసభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యుడిగా సేవలందించారు. 2023 లో జరిగిన ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ ప్రజా జీవితంలో చురుగ్గా పని చేస్తున్నారు. నర్సంపేట రాజకీయాల్లో గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రజా క్షేత్రంలో ఉన్న నేతగా పెద్దికి పేరుంది.



# తెలంగాణ ప్రాజెక్టులకు జలకళ

హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులు జలకళ సంతరించుకున్నాయి. ఆయా ప్రాజెక్టుల్లోకి వరదనీరు చేరడంతో కళకళలాడుతున్నాయి. నిజామాబాద్ జిల్లా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఎగువ నుంచి జలాశయంలోకి 74,950 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1091 అడుగులకు గాను ప్రస్తుతం 1069.20 అడుగులకు చేరింది. పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 21.7 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి భారీగా వరద నీరు తరలివస్తుంది . ఎగువ నుంచి 1,46,000 క్యూసెక్కుల నీరు వస్తుండగా అప్రమత్తమైన ఇంజినీరింగ్ అధికారులు 28 గేట్లను ఎత్తి దిగువకు 1,33,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో శ్రీశైలం జలాశయానికి వరద నీటి ప్రవాహం నిరంతరాయంగా కొనసాగుతోంది. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు జలకళ సంతరించుకుంది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో పాటు కడెం జలాశయం గేట్లు ఎత్తడంతో పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు 15 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 1,21,354 క్యూసెక్కులు కాగా అవుటఎ□`లో 1,08,493 క్యూసెక్కులుగా ఉంది. పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 20.175 టీఎంసీలకు గాను ప్రస్తుతం 18.45 టీఎంసీల నీరు నిల్వ ఉంది. గోదావరి పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఎగువ నుంచి వస్తున్న వరదతో భద్రాచలం వద్ద గోదావరిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. శుక్రవారం ఉదయం 10.30 గంటల వరకు గోదావరి ప్రవాహం 43 అడుగులకు చేరింది. కల్యాణ కట్ట, స్నానఘట్టాలు వరద నీటిలో ఉన్నాయి. ఎగువ నుంచి వరద ప్రవాహం కొనసాగుతుండటంతో నీటిమట్టం ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నీటి మట్టం 43 అడుగులకు చేరడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ములుగు జిల్లాలో గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. మేడిగడ్డ నుంచి 8.35లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తోంది. దీంతో తుపాకులగూడెంలోని సమ్మక్క బ్యారేజీ 59 గేట్లు ఎత్తి నీరు విడుదల చేస్తున్నారు. వాజేడు మండలం టేకులగూడెం వద్ద రహదారిపైకి వరద నీరు చేరింది. వరద నీటితో తెలంగాణ`ఛత్తీస్‌గఢ్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.

## ఇందిరమ్మ టవర్స్‌కు టెండర్ ప్రారంభం

తొలి విడతలో 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. మరో 4 నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు పూర్తయిందని చెప్పారు. లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఆగస్టు 10వ తేదీ తర్వాత ఈ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదన్నారు. ఆధార్‌తో పాటు ఓటర్ ఐడీ, □డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ పాస్‌బుక్ కూడా చెల్లుబాటు అవుతుందని వివరించారు. ఇల్లు రాకపోతే రూ.10 వేల ఈఎండీ 100 శాతం రీఫండ్ చేస్తామని స్పష్టం చేశారు. య పిఎ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లిస్తే అదే ఖాతాకు నగదు రీఫండ్ చేస్తామని చెప్పారు. ఒక్కో ప్లాట్ మార్కెట్ విలువ రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉందని వివరించారు. లబ్దిదారుల పేరుపై 20 నుంచి 22 గజాల అన్‌డివైడెడ్ షేర్ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలోనూ ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. పేదలకు అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో గౌరవప్రదమైన నివాసం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి తెలిపారు.

## తెలంగాణలో ఫ్యామిటీ సర్టిఫికెట్

**హైదరాబాద్,జూలై31(నినాదం):**

తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం కొత్త సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. రాష్ట్రంలో ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీ పక్రియ ప్రారంభమైందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇకపై కుటుంబ సభ్యుల సమాచారం.. వారి పూర్తి వివరాలతో కూడిన ఫ్యామిలీ ధ్రువపత్రాలను తహశీల్దార్ కార్యాలయాలు, మీ సేవా కేంద్రాల ద్వారా పొందవచ్చని తెలిపారు. కుటుంబ వివరాలను అధికారికంగా ధ్రువీకరించుకునేందుకు ఈ సర్టిఫికెట్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ కుటుంబ సమాచారానికి సంబంధించి అవసరమైన సందర్భాల్లో ఈ ధ్రువపత్రాన్ని వినియోగించుకోవచ్చని చెప్పారు. ఫ్యామిలీ సర్టిఫికెట్ అన్ని చోట్ల చెల్లుబాటు అవుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు, వివిధ అధికారిక అవసరాలు, కుటుంబ వివరాలను సమర్పించాల్సిన సందర్భాల్లో ఈ ధ్రువపత్రం కీలకంగా మారనుందని తెలిపారు. ఇప్పటివరకు కుటుంబ వివరాల ధ్రువీకరణ కోసం ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించడంతో పాటు, ప్రజలకు సులభంగా సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ పక్రియను ప్రారంభించినట్లు వెల్లడించారు. తహశీల్దార్ కార్యాలయాలు, మీ సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న ఈ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

## తెలంగాణలో మరోమారు సర్ గడువు పొడిగింపు

**హైదరాబాద్,జూలై31(నినాదం):**

కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని మరోమారు పొడిగించింది. ఆగస్టు 10 వ తేదీ వరకు ఓటర్లు తమ వివరాలను బీఎల్‌వో లకు అందజేయాలని స్పష్టం చేసింది. బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించాలని ఆదేశాలు జారీ చేసింది. ఆగస్టు 17న డ్రాఫ్ట్ పబ్లికేషన్‌ను విడుదల చేస్తామని సెప్టెంబర్ 16వ తేదీ వరకు క్లెంలు, అభ్యంతరాలను స్వీకరిస్తామని వివరించింది. ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు క్లెయిములను అభ్యంతరాలను పరిష్కరిస్తామని , అక్టోబర19న ఫైనల్ పబ్లికేషన్‌ను విడుదల చేస్తామని వెల్లడించింది. ఈ మేరకు తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ గడువును మరోసారి పొడిగించారు. ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించే గడువును ఆగస్టు 10 వరకు పొడిగించారు. ఆగస్టు 3న ముగియాల్సిన గడువును 10వ తేదీ వరకు పొడిగిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. తొలుత ఈ గడువు జులై 24 వరకే ఉండగా ఆగస్టు 3కు పొడిగించారు. తాజాగా ఆ తేదీని ఆగస్టు 10కి మార్పు చేశారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 77.12 శాతం ఎన్యూమరేషన్ పూర్తయిందని ఈసీఐ తెలిపింది. హైదరాబాద్ జిల్లాలో 56.31 శాతం, రంగారెడ్డిలో 63.43, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 61.37 శాతం పూర్తయినట్లు పేర్కొంది. ఇదిలావుంటే కేంద్ర ఎన్నికల సంఘం సెక్రటరీ నవీన్ కుమార్ తెలంగాణలో పర్యటించారు. సర్ పక్రియను సవిక్షించేందుకు ఆయన రాష్ట్రానికి వచ్చారు. అంతకుముందు ఆయనకు తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి, అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వాసం వెంకటేశ్వర రెడ్డి స్వాగతం పలికారు. నవీన్ కుమార్ సుదర్శన్‌రెడ్డితో రాష్ట్రంలో జరుగుతున్న 'సర' పక్రియ పురోగతిపై చర్చించారు. అనంతరం జీహెచఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎలక్షన్ ఆఫీసుకు వెళ్లి అధికారులతో మాట్లాడారు.

## పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి
# వారి సంరక్షణకు తోడ్పడాలి

అందరూ క్రమశిక్షణగా ఉండాలి

జల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య

సంగారెడ్డి లోని బాల సదన్ ఆకస్మిక తనిఖీ



**సంగారెడ్డి బ్యూరో, జూలై 31 (నినాదం):** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల ప్రకారం ఈ రోజు బాల సదన్ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య తనికి నిర్వహించటం జరిగినది. ఈ తనికి లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య మాట్లాడుతూ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారి సంరక్షణను తోడ్పడాలని అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తేలిపారు. వర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు, విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. చట్టాలపై అవగాహన పెంచుకోవాలి అని అన్నారు. ఎవరికైనా న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు.

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా **HYDERABAD - ECIL X ROAD** బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి **31.10.2026** నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

**Muthoot Finance Ltd**
Elevated Ground Floor,
H NO:42-585 & 42-586,
Plot No-31 & 32, Survey No-357/1/2,
Shiva Sharadha Complex, Opp: Kushaiguda Bus Depot, Green Hills Colony, Moula Ali, Ecil, Hyderabad, Medchal-Malkajgiri District, Telangana State, Pin - 500062.
Phone No : 09188903667, 09567262309.
Email id : mgeci3129@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

**PROCLAMATION U/s. 82 & 83 OF CR.PC.**
**IN THE COURT OF THE HON'BLE XII JUDIDCIAL MAGISTRATE OF FIRST CLASS, MANORANJAN COMPLEX, AT: HYDERABAD**

**S.T.C. NI. No. 2570 OF 2021**

**Between:**
**1. M/s. Chandana Associates, Rep. by Meena Devi Kumari Jain,** R/o. # 4 1 1235/1, Ground Floor, G 1, Rehman Plaza, Bogulakunta, Hyderabad 500001. **...Complainant**

**AND**

**1. Mohd Abdul Sattar, S/o. Mohd Abdul Khadeem,** R/o. # 8 3 230/B. Venkatagirinagar, Yousufguda, N/Q, Watermark, Hyderabad 500045. **...Accused**

Take Notice that Complainant in **STC. NI. 2570/2021** is filed for Offence Under Section 138 of NI Act against the Accused for his presence in the Court but you are hereby directed that, you have to appear in the said Court on **18.09.2025 at 10.00. AM,** as such you hereby called upon to appear in person or through advocate. If you have any kind of objection whatsoever, failing which the matter will be decided in your absence at your movables or immovables will be attached and sold out in the Public Auction.

**// BY ORDER OF THE HON'BLE XII JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, MANORANJAN COMPLEX, AT: HYDERABAD THROUGH ADVOCATE//**

Sd/-
**M/s. N. RAGHUVEER & N. RAJANI**
**Advocates & Associates,**
2nd Floor, Rahul Towers, adj.Narayanaguda Metro Station, YMCA, Hyd-500029. Ph: 9177696253.

**PROCLAMATION U/s. 82 & 83 OF CR.PC.**
**IN THE COURT OF THE HON'BLE XII JUDIDCIAL MAGISTRATE OF FIRST CLASS, MANORANJAN COMPLEX, AT: HYDERABAD**

**S.T.C. NI. No. 2577 OF 2021**

**Between:**
**M/s. Chandana Associates, Rep. by Meena Devi Kumari Jain,** R/o. # 4 1 1235/1, Ground Floor, G 1, Rehman Plaza, Bogulakunta, Hyderabad 500001. **...Complainant**

**AND**

**2. Mohd Abdul Sattar, S/o. Mohd Abdul Khadeem,** R/o. # 8 3 230/B. Venkatagirinagar, Yousufguda, N/Q, Watermark, Hyderabad 500045. **...Accused**

Take Notice that Complainant in **STC. NI. 2577/2021** is filed for Offence Under Section 138 of NI Act against the Accused for his presence in the Court but you are hereby directed that, you have to appear in the said Court on **18.09.2025 at 10.00. AM,** as such you hereby called upon to appear in person or through advocate. If you have any kind of objection whatsoever, failing which the matter will be decided in your absence at your movables or immovables will be attached and sold out in the Public Auction.

**// BY ORDER OF THE HON'BLE XII JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, MANORANJAN COMPLEX, AT: HYDERABAD THROUGH ADVOCATE//**

Sd/
**M/s. N. RAGHUVEER & N. RAJANI**
Advocates & Associates,
2nd Floor, Rahul Towers, adj.Narayanaguda Metro Station, YMCA, Hyd-500029. Ph: 9177696253.

**PROCLAMATION U/s. 82 & 83 OF CR.PC.**
**IN THE COURT OF THE HON'BLE XII JUDIDCIAL MAGISTRATE OF FIRST CLASS, MANORANJAN COMPLEX, AT: HYDERABAD**

**S.T.C. NI. No. 2579 OF 2021**

**Between:**
**M/s. Chandana Associates, Rep. by Meena Devi Kumari Jain,** R/o. # 4 1 1235/1, Ground Floor, G 1, Rehman Plaza, Bogulakunta, Hyderabad 500001. **...Complainant**

**AND**

**2. P. Srinivas Rao, S/o. P. Venkateshwarlu,** R/o. # A 15/680, Karmanghat, Nandanavanam Colony, Near by TKR College, Rangareddy District 500097 **...Accused**

Take Notice that Complainant in **STC. NI. 2579/2021** is filed for Offence Under Section 138 of NI Act against the Accused for his presence in the Court but you are hereby directed that, you have to appear in the said Court on **18.09.2025 at 10.00. AM,** as such you hereby called upon to appear in person or through advocate. If you have any kind of objection whatsoever, failing which the matter will be decided in your absence at your movables or immovables will be attached and sold out in the Public Auction.

**// BY ORDER OF THE HON'BLE XII JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, MANORANJAN COMPLEX, AT: HYDERABAD THROUGH ADVOCATE//**

Sd/-
**M/s. N. RAGHUVEER & N. RAJANI**
Advocates & Associates,
2nd Floor, Rahul Towers, adj.Narayanaguda Metro Station, YMCA, Hyd-500029. Ph: 9177696253.

**Chola** Enter a better life

**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032,టి.ఎన్.

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టము") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్")లోని నిబంధనల క్రింద
సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్)** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీతలను కోరడమైనది. డిమాండ్ నోటీసు(లు) స్వీకరించకుండా రుణగ్రహీత(లు) తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు విశ్వసనీయంగా భావిస్తున్నారు. అందువలన రూల్స్ ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు యొక్క సర్వీసును అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) అంశాలు దిగువ పేర్కొనబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు మరియు సహ-రుణగ్రహీత/లు పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం | ఆస్తి/ సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నెం.(లు): **LAP1KRM000064838** **1. శ్రీ/ శ్రీమతి రమేష్ గొల్లెం** **2. శ్రీ/ శ్రీమతి రాధిక గొల్లెం** **క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా :** ఇంటి నం. 5-66, జ్యోతి నగర్, సిరిసిల్ల, కరీంనగర్, హనుమాన్ ఆలయం దగ్గర, కోనరావుపేట, తెలంగాణ - 505301. **క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా :** సర్వే నం. 2456/బి / ఇంటి నం.2-8/1, హుజూరాబాద్ ప్రాంతం, నివాస భవనం, హుజూరాబాద్ గ్రామం, హుజూరాబాద్ మండలం, కరీంనగర్ జిల్లా - 505468, తెలంగాణ రాష్ట్రం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల దగ్గర, హుజూరాబాద్ - 505468. | రూ.20,00,000/- | **09.07.2026** **09.07.2026 నాటికి రూ. 21,38,710/-** **(రూపాయలు ఇరవై ఒక లక్షల ముప్పై ఎనిమిది వేల ఏడు వందల పది మాత్రమే)** | ఎస్ఆర్‌వో హుజూరాబాద్ పరిధిలో డాక్యుమెంట్ నెం.682 ఆఫ్ 2023, కరీంనగర్ జిల్లా, హుజూరాబాద్ గ్రామం & మండలం వద్ద గల 421.87 చ.అ.ల ఆర్‌సిసి ఇంటి ప్లింత్ ఏరియాతో నిర్మించిన 545 చ.గ.లు లేదా 456.62 చ.మీ.ల విస్తీర్ణం గల భూమిలో సర్వే నెం.2456/బి లో ఇం.నెం.2-8/1 గల ఆర్‌సిసి ఇల్లు యావత్తు. సరిహద్దులు : తూర్పు : కాలువ, పడమర : మున్సిపల్ రోడ్డు, ఉత్తరం : బంజాల శ్రీను ఇల్లు, దక్షిణం : సొల్లు సర్వయ్య ఇల్లు. |
| 2 | రుణ ఖాతా నెం.(లు): **HL04KHL000010349** **1. శ్రీ/ శ్రీమతి కంజుల కళ్యాణ్ రెడ్డి** **2. శ్రీ/ శ్రీమతి జ్యోతి కంజుల** **క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా :** ఇం.నెం.14-3-100/3, జయనగర్ కాలనీ, జయనగర్ కాలనీ, ఖమ్మం, ఖమ్మం, తెలంగాణ - 507002 **క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా :** ప్లాట్. నం. 57, సర్వే నెం.156/ఎ వెలుగుమట్ల, ఖమ్మం జిఆర్ఆర్ రియాల్టీస్, వెలుగుమట్ల, ఖమ్మం 507002. | రూ.35,00,000/- | **09.07.2026** **09.07.2026 నాటికి రూ. 36,83,341/-** **(రూపాయలు ముప్పై ఆరు లక్షల ఎనభై మూడు వేల మూడు వందల నలభై ఒకటి మాత్రమే)** | ఖమ్మం టౌన్ & జిల్లా, జిఆర్ఆర్ ఎన్‌క్లేవ్ వద్ద స్థలంలో సర్వే నెం.156/ఎలో ప్లాట్ నెం.57, 234 చ.గ.ల కొలతలు గల సైట్ యావత్తు. సరిహద్దులు : తూర్పు : ప్లాట్ నెం.50, పడమర : 30' వెడల్పు ప్రతిపాదిత రోడ్డు, ఉత్తరం : 40' వెడల్పు ప్రతిపాదిత రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.58. |

డిమాండ్ నోటీసు(ల)ను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి **60 రోజులలోగా** చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి స్థిరాస్తి/ ఆస్తులపై సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీతలు గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తిగా, రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే అందులోని చట్టం క్రింద మరియు అందులోని నిబంధన క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత బదిలీ కాకుండా దానితో పాటు సెక్యూర్డ్ అస్తు(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ హక్కు కలిగియుంటారు మరియు చెల్లింపు వసూలు చేసుకుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందుకు సెక్యూర్డ్ ఆస్తి(ల) **అటాచ్ చేయుటకు మరియు/ లేదా సీలు** వేయుటకు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు.
సెక్యూర్డ్ అస్తు(ల) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించబడే బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది.
సెక్యూర్డ్ అస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ను మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13)ను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. దీని ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏవేని సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం, లీజ్ లేదా ఇతరత్ర (సాధారణ వ్యాపార కార్యకలాపాలు కాకుండా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహారం నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/ నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకందారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పని వేళలో తీసుకోవచ్చును.

సం/-
అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

ప్రదేశం : కరీంనగర్, ఖమ్మం, తెలంగాణ,
తేది : 09.07.2026

**కెనరా బ్యాంక్**
భారత ప్రభుత్వ రంగ సంస్థ
सिंडिकेट Syndicate

**SAM బ్రాంచ్**
టిఎస్ఆర్ కాంప్లెక్స్, 2వ అంతస్తు, 1-7-1, ఎస్‌పి రోడ్, సికింద్రాబాద్ 500003. మొబైల్ నెం: 9014706002,
ఇమెయిల్: cb7619@canarabank.com

**అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6) మరియు 9 నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలము అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ ఛార్జ్ పెట్టగా వాటిని **కెనరా బ్యాంక్ యొక్క స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్** యొక్క అధీకృత అధికారి ద్వారా **నిర్మాణాత్మక స్వాధీనము** చేసుకొని సెక్యూర్డ్ క్రెడిటార్ బకాయి ఉన్న మొత్తం **1. మెస్సర్స్ మైనా ఫార్మ్స్ & ఫీడ్స్, (రుణగ్రహీత) ప్రాతినిధ్యం వహించు ఏకైక యజమాని శ్రీ పి. మహేందర్ రెడ్డి, తండ్రి శ్రీ పిట్ట సుదర్శన్ రెడ్డి,** ఇంటి నెం. 5-7-108/2, ప్లాట్ నెం. 329, బి.ఎన్.రెడ్డి నగర్, హనుమాన్ గుడి దగ్గర, వనస్థలిపురం, హైదరాబాద్, తెలంగాణ - 500070, **2. శ్రీ పి. మహేందర్ రెడ్డి, (యజమాని మరియు తనఖాదారు) తండ్రి శ్రీ పిట్ట సుదర్శన్ రెడ్డి,** నివాసం. 5-7-108/2, ప్లాట్ నెం. 329, బి.ఎన్.రెడ్డి నగర్, హనుమాన్ గుడి దగ్గర, వనస్థలిపురం, హైదరాబాద్, తెలంగాణ - 500070. **3. శ్రీమతి పిట్ట స్వరూప, (హామీదారు & తనఖాదారు) భర్త శ్రీ పి. సుదర్శన్ రెడ్డి,** నివాసం. 5-7-108/2, ప్లాట్ నెం. 329, బి ఎన్ రెడ్డి నగర్, హనుమాన్ గుడి దగ్గర, వనస్థలిపురం, హైదరాబాద్, తెలంగాణ - 500070 వారి నుండి బకాయి మొత్తం **తేది. 31.05.2026 నాటికి రూ. 24,56,65,956/-** (రూపాయలు ఇరవై నాలుగు కోట్ల యాభై ఆరు లక్షల అరవై ఐదు వేల తొమ్మిది వందల యాభై ఆరు మాత్రమే) మరియు **01.06.2026** నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలతో వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తులను **"ఎక్కడ ఎలా వుందో ఏది ఎలా వుందో, ఏదైతే ఎలా వుందో అది అలానే"** ప్రాతిపదికన తేది: **20.08.2026** న అమ్మబడును.

**వేలం తేది & సమయం: 20.08.2026 న ఉ.11.30 గం.ల నుండి మ.12.30 గం.ల వరకు**
**(అమ్మకం ముగిసేంత వరకు ప్రతిదానికి 5 నిమిషముల అపరిమిత పొడిగింపుతో)**
**బయానాను 19.08.2026 న సా॥ 5.00 గం॥లకు లేదా ఆలోగా డిపాజిట్ చేయవలెను (పోర్టల్ : https://baanknet.com)**

**స్థిరాస్తుల వివరములు మరియు పూర్తి వివరణ**

**ఆస్తి నెం. 1 :** యాదాద్రి భువనగిరి, మోటకొండూరు మండలం, చాడ గ్రామం వద్దగల 10043 చ.గ.లకు సమానమైన లేదా ఎ.02-03 గుం.ల విస్తీర్ణంతో మొత్తం భూమిలో ఎ.1-26 గుం.ల విస్తీర్ణంతో సర్వే నెం.190/1/1/1 లో ఎ.0-10 1/2 గుం.ల విస్తీర్ణంతో, సర్వే నెం.189/2/1/1 లో ఎ.0-06 1/2 గుం.ల విస్తీర్ణంతో సర్వే నెం.188/5 లో పౌల్ట్రీ షెడ్లు మరియు సివిల్ స్ట్రక్చర్లతో పాటు ఎ.02.03 గుం.ల భూమి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** పన్నాల బుచ్చిరెడ్డి & కొప్పుల బుచ్చిరెడ్డి భూమి, **దక్షిణం:** వరగాని రాములు & వరగాని సత్తయ్య భూమి & దొంక, **తూర్పు:** కొప్పుల బుచ్చిరెడ్డి & కొప్పుల శ్రీనివాస్ రెడ్డి & కొప్పుల ఎల్లారెడ్డి భూమి, **పడమర:** గుండెబోయిన రమేష్, బీస అడుమయ్య భూమి & దొంక, **శ్రీ పిట్ట మహేందర్ రెడ్డి** పేరున కలదు.

**రిజర్వ్ ధర: రూ. 7,32,00,000/-, బిడ్డు గుణాంకాలు: రూ. 1,00,000/-, బయానా: రూ. 73,20,000/-**

**ఆస్తి నెం. 2 :** రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, ఇంజాపూర్ గ్రామం మరియు గ్రామపంచాయతి వద్దగల సర్వే నెం.110/ఎ (ఎ.0.34 గుం.లు), 111/ఎ (ఎ.0.25 గుం.లు), 112/ఎఎ1 (ఎ.0.03 గుం.లు) లేదా 7502 చ.గ.లలో ఎ.1.22 గుం.లలో భూమి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** ఇంజాపూర్ నుండి తొర్రూర్ రోడ్డు, **దక్షిణం:** పిట్ట చంద్రశేఖర్ రెడ్డి భూమి, **తూర్పు:** పిట్ట లక్ష్మా రెడ్డి భూమి, **పడమర:** గ్రామం రోడ్డు, **శ్రీమతి పిట్ట స్వరూప** పేరున కలదు.

**రిజర్వ్ ధర: రూ. 16,20,00,000/-, బిడ్డు గుణాంకాలు: 1,00,000/-, బయానా: రూ. 1,62,00,000/-**

**ఆస్తి నెం. 3 :** తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్ సర్కిల్ లోని జిహెచ్ఎంసి పరిధిలలో హయత్‌నగర్ రెవెన్యూ మండలం, సాహెబ్ నగర్ కాలాన్ గ్రామం వద్ద 2808 చ.గ.లు లేదా 2347.84 చ.మీ.ల విస్తీర్ణంతో సర్వే నెం.96/ఎ/4 లో ఖాళీ భూమి (వ్యవసాయేతర) యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** పిట్ట స్వరూప ఖాళీ భూమి, **దక్షిణం:** 20' వెడల్పు రోడ్డు, **తూర్పు:** పి.సత్తిరెడ్డి ప్లాట్లు, **పడమర:** 25' వెడల్పు రోడ్డు, **శ్రీమతి పిట్ట స్వరూప** పేరున కలదు.

**రిజర్వ్ ధర: రూ. 5,30,00,000/-, బిడ్డు గుణాంకాలు: 1,00,000/-, బయానా: రూ. 53,00,000/-**

**ఆస్తి నెం. 4 :** తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్ సర్కిల్ లోని జిహెచ్ఎంసి పరిధిలలో హయత్‌నగర్ రెవెన్యూ మండలం, సాహెబ్ నగర్ కాలాన్ గ్రామం వద్ద 3000 చ.గ.ల విస్తీర్ణంతో సర్వే నెం.96/ఎ/4 లో ఖాళీ ప్లాట్ (వ్యవసాయేతర) యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** పిట్ట స్వరూప ఖాళీ భూమి, **దక్షిణం:** పిట్ట స్వరూప ఖాళీ భూమి, **తూర్పు:** పి.సత్తిరెడ్డి యొక్క ప్లాట్ నెం.లు, **పడమర:** 25' వెడల్పు రోడ్డు, **శ్రీమతి పిట్ట స్వరూప** పేరున కలదు.

**రిజర్వ్ ధర: రూ. 5,67,00,000/-, బిడ్డు గుణాంకాలు: రూ. 1,00,000/-, బయానా: రూ. 56,70,000/-**

ఆస్తుల తనిఖీ తేది: **12.08.2026** ఉ॥ **11.30** నుండి సా॥ **04.30** గం॥ల మధ్య
**వేలం విధానం:** ఇ-వేలం, వేలం సర్వీస్ ప్రొవైడర్ వివరాలు: **M/s PSB Alliance (BAANKNET)** : (సంప్రదించు నెం.**7046612345/6354910172/ 8291220220/9892219848/8160205051** మరియు ఇ-మెయిల్: **support.baanknet@psballiance.com/support.ebkray@procure247.com**) వెబ్‌సైట్: **https://baanknet.com/**

బిడ్డు దాఖలు చేసే ముందు ఆస్తుల ప్రభావితం చేసే తాకట్టు రుణ భారములు ఆస్తుల టైటిల్, క్లెయిములు/హక్కులు/బకాయిలకు సంబంధించి తమ సొంత స్వతంత్ర విచారణ జరుపుకోవల్సిందిగా కాగోరు బిడ్డర్లు సూచించబడుతున్నారు. అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు **కెనరా బ్యాంక్** వారి వెబ్‌సైట్ (**www.canarabank.com**) లో ఏర్పాటు చేసిన **"ఇ-వేలం"** లింక్‌ను రెఫర్ చేయగలరు లేదా **శ్రీమతి పి. హేమమాలిని, చీఫ్ మేనేజర్ SAM బ్రాంచ్, సికింద్రాబాద్** వారిని **ఫోన్ నెం. 9014706002** పై ఏదైనా పని దినమున కార్యాలయ పనివేళలో సంప్రదించవచ్చును.

తేది: 30.07.2026, ప్రదేశము: సికింద్రాబాద్ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## సిరి ఫ్యూచర్ కిడ్స్ స్కూల్లో..
# ఘనంగా క్రమశిక్షణామండలి వేడుకలు





- బాధ్యతతో ఇతరులకు ఆదర్శంగా నిలవడమే నిజమైన నాయకత్వం
- జిల్లా క్రీడల ఇంచార్జ్ దామోదర్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, జూలై 31 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ సూరారం హోం జెండా వద్ద ఉన్న సిరి ఫ్యూచర్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా క్రమశిక్షణామండలి విద్యార్థుల క్యాబినెట్ ఎంపిక వేడుకలు పాఠశాల డైరెక్టర్ టి.కృష్ణారెడ్డి ప్రిన్సిపల్ రాజమణి ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించే లక్ష్యంతో పాఠశాలలో క్రమశిక్షణ మండలి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు డైరెక్టర్ టి.కృష్ణారెడ్డి తెలిపారు. విద్యార్థుల్లో బాధ్యత, క్రమశిక్షణ, నాయకత్వం, సేవాభావాన్ని పెంపొందించేలా ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా సాగిందన్నారు. ఈ కార్యక్రమానికి మెద్చల్--మల్కాజ్‌గిరి జిల్లా స్పోర్ట్స్ ఇన్‌చార్జ్, జిల్లా యువజన క్రీడల అధికారి ( డి వై ఎస్ ఓ) వై. దామోదర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాయకత్వం అంటే కేవలం పదవి కాదని, బాధ్యతతో ముందుండి ఇతరులకు ఆదర్శంగా నిలవడమే నిజమైన నాయకత్వమని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఇటీవల జరిగిన క్యాబినెట్ ఎన్నికల్లో ఎన్నుకోబడిన విద్యార్థి నాయకులకు వివిధ బాధ్యతలను అధికారికంగా అప్పగించి, నాయకత్వ ప్రమాణ స్వీకారం చేయించారు. హౌస్ క్యాప్టెన్లు, డిప్యూటీ క్యాప్టెన్లు, డిసిప్లిన్, స్పోర్ట్స్, కల్చరల్, లిటరసీ తదితర విభాగాల విద్యార్థి నాయకులు తమ బాధ్యతలను స్వీకరించారు.విద్యార్థులు తమ హౌస్‌ల రంగులు, సాష్‌లు, నాయకత్వ గుర్తులతో కార్యక్రమంలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమం మొత్తం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ఉత్సాహం, నాయకత్వ స్ఫూర్తిని నింపింది.

**నాయకత్వం.. స్ఫూర్తి సేవ**


"రేపటి నాయకులు... నేటినుంచే ప్రారంభం అని విద్యార్థులలో నాయకత్వ లక్షణాలకు పునాదిగా మారిందని పాఠశాల ప్రిన్సిపాల్ రాజమణి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. తమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను కేవలం క్రమశిక్షణతో కూడిన విద్యలోనే కాకుండా, బాధ్యతాయుతమైన నాయకులుగా, మంచి పౌరులుగా తీర్చిదిద్దడమే సిరి ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ లక్ష్యం అని పాఠశాల యాజమాన్యం వివరించారు. పాఠశాలలో ఘనంగా క్రమశిక్షణ మండలి కార్యక్రమం నిర్వహించుటకు సహకరించిన అధ్యాపక బృందానికి పాఠశాల యాజమాన్యం ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## రాబోయే రోజుల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం



**వలిగొండ, జూలై 31 (నినాదం):** రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. శుక్రవారం బిజెపి ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా మండలంలోని వర్కట్ పల్లి, సంగెం గ్రామాలల్లో శక్తి కేంద్రాల పరిధిలో రెండవ రోజు సర్ ప్రక్రియను పరిశీలించి, విశ్వహిందూ పరిషత్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పూర్వ ప్రతినిధులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త శక్తి వంచన లేకుండా కంకణబద్ధులై పని చేయాలని, రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, శివానంద చార్యులు, కొప్పుల యాదిరెడ్డి, మందుల లక్ష్మి, బోళ్ల సుదర్శన్, రాచకొండ కృష్ణ, తానేష, నర్సింహ, మైసొల్ల రామనర్సు, రాస వెంకట్, మండలోజు రాజేశ్వర ఆచారి, కుమారస్వామి,నాగరాజు, రంజిత్ రెడ్డి, అమరేందర్, రమేష్, లోడే సుజాత లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్న జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత



**మునుగోడు, జూలై 31 (నినాదం):** జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్న సందర్భంగా, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్న జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత లపంగి నరసింహ అనంతరం వారు మాట్లాడుతూ, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆశీర్వాదం పొందడం ఎంతో ఆనందంగా, గర్వంగా అనిపించిందని అన్నారు. జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్నందుకు అభినందనలు తెలియజేసి, రాంరెడ్డి పల్లి గ్రామ అభివృద్ధికి ఆయన కృషిని ప్రశంసించారు. అలాగే, రాంరెడ్డిపల్లి గ్రామ సమగ్ర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించడం జరిగింది. గ్రామంలో చేపట్టాల్సిన రహదారులు, తాగునీరు, డ్రైనేజీ, విద్య, మౌలిక వసతులు తదితర అభివృద్ధి పనులపై వారు సానుకూలంగా స్పందిస్తూ, గ్రామాభివృద్ధికి తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ప్రజల విశ్వాసమే నా బలం... ప్రజాసేవే నా ధ్యేయం. ప్రతి అడుగూ రాంరెడ్డిపల్లి అభివృద్ధి కోసమే కొనసాగు తుందని,మీ అందరి ప్రేమ, ఆదరణ, ఆశీస్సులే నాకు కొండంత బలమని లపంగి నర్సింహా అన్నారు.

# అలకాపూర్ టౌన్‌షిప్‌లో 'ఫ్రైడే డ్రై డే'..

- డెంగ్యూ నివారణపై విస్తృత అవగాహన



**రాజేంద్రనగర్ , జూలై 31 ( నినాదం):** నార్సింగి సర్కిల్ పరిధిలోని అలకాపూర్ టౌన్‌షిప్‌లో డెంగ్యూ, సీజనల్ జ్వరాల నివారణే లక్ష్యంగా 'ఫ్రైడే డ్రై డే' కార్యక్రమాన్ని శుక్రవారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ వెంకటగోపాల్ రెడ్డి, నార్సింగి డిప్యూటీ కమిషనర్ లక్ష్మా రెడ్డి, జిల్లా మలేరియా అధికారి డా. రాకేష్, హెల్త్ ఆఫీసర్ డా. రవిలతో పాటు సీఎంసీ బృందం పాల్గొని నివాసితులకు పలు సూచనలు చేశారు.?ఈ సందర్భంగా అధికారులు డెంగ్యూ కేసులు నమోదైన పలు అపార్ట్‌మెంట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమల వృద్ధిని అరికట్టేందుకు పరిశుభ్రత పాటించాలని స్థానికులకు సూచించారు. అనంతరం నెక్నాంపూర్ సరస్సులో దోమల లార్వాను నాశనం చేసేందుకు డ్రోన్ ద్వారా యాంటీ లార్విసైడ్ కెమికల్ పిచికారీ చేపట్టారు. 'ఫెడరేషన్ ఆఫ్ ఆల్ కాలనీస్ ఆర్‌డబ్ల్యూఏస్ – మణికొండ' అధ్యక్షుడు అర్వపల్లి వంశీ . అలకాపూర్ టౌన్‌షిప్ మాదిరిగానే మణికొండ పరిధిలోని అన్ని కాలనీల్లోనూ డెంగ్యూ అవగాహన, నివారణ కార్యక్రమాలను, అలాగే రహదారులపై పడివున్న చెట్ల కొమ్మలను తొలగించాలని, ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా కఠిన చర్యలు తీసుకో వాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన అధికారులు.. మణికొండలోని అన్ని కాలనీల్లోనూ క్రమం తప్పకుండా డెంగ్యూ నివారణ చర్యలు చేపడతామని, పారిశుధ్య పనులను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏటీఆర్ డబ్ల్యూఏ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి శంకర్ దేవ్, ఉపాధ్యక్షులు ప్రవీణ, శశిధర్, సంయుక్త కార్యదర్శి శ్రీధర్, కార్యవర్గ సభ్యులు మహేంద్ర చారి, ఎస్‌వీఎన్ఎస్ శర్మ, పవన్, కిషన్, అలకాపూర్ టౌన్‌షిప్ నివాసితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డెంగ్యూ కేసులు అరికట్టేందుకు..
# ముందస్తు చర్యలు తీసుకోండి

- ప్రతిరోజూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కనీసం 300 మందికి రక్త పరీక్షలు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, జూలై 31 (నినాదం):** వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య శాఖ అధికారులు, మెడికల్ ఆఫీసర్లతో సీజనల్ వ్యాధులు, టి.బి నిర్మూలన, ఎ.ఎన్.సి నమోదు, పి.హెచ్.సి లలో ప్రసవాల సంఖ్య పెంచటంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలు వ్యాప్తి చెంది డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా వంటి వ్యాధులతో పాటు డయేరియా కేసులు పెరిగే అవకాశం ఉంటుందని, అందువల్ల వీటిని అరికట్టడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎక్కడైతే గత సంవత్సరం డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా కేసులు నమోదు అయ్యాయో అక్కడ ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు.పాము కాటు, కుక్క కాటు వంటి ప్రమాదాలు జరిగినప్పుడు చికిత్సలు అందించే విధంగా మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.క్షయ వ్యాధిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని, దగ్గు, జ్వరం లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి రక్త పరీక్షలు నిర్వహించి సరైన వైద్యం అందించాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఎ.ఎన్.సి నమోదు పెరిగే విధంగా చూడాలని అదే విధంగా ఎ.ఎన్.సి నమోదు సకాలంలో జరిగే విధంగా చూడాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాల సంఖ్యను పెంచాలని, పేద గర్భిణులకు ప్రైవేట్ హాస్పిటల్ లో కాకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి నెల ప్రసవాల రికార్డులు చూస్తామని, అత్యధికంగా ప్రసవాలు నిర్వహించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి లక్ష రూపాయల నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య పరికరాలు ఏమైనా కావాలంటే అట్టి ప్రతిపాదనలు పెట్టాలని సూచించారు.జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, ప్రభుత్వ వైద్యశాల సుపరిండెంట్ డాక్టర్ చంద్రమోహన్, ఆర్.యం.ఓ డాక్టర్ జావిద్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భాస్కర్, డాక్టర్ పరిమళ, మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు

## ఘనంగా సీఐ ఆంజనేయులు పదవి విరమణ



**నిజామాబాద్ ప్రతినిధి,జులై 31 (నినాదం) :** నిజామాబాద్ సిఐడి సిఐ ఆంజనేయులు పదవి విరమణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. హైదరాబాద్ లోని సిఐడి డీజీపీ కార్యాలయంలో సిఐడి డిఐజీ పరిమిల హన నూతన్, హైదరాబాద్ ఎస్పీ డా.బి.నవీన్ కుమార్ లు సిఐ ఆంజనేయులుకు మెమోంటో, శాలువాతో సత్కరించారు. 42 సంవత్సరాల పాటు పోలీసు శాఖలో వివిధ విభాగాల్లో ఆంజనేయులు పని చేసి విజయవంతంగా సర్వీసు పూర్తి చేశారు. ఎస్సైగా విధుల్లో చేరిన ఆంజనేయులు మెదక్, కామారెడ్డి, పిట్లం, సిద్దిపేట్, సంగారెడ్డి, గజ్వేల్ జిల్లాలో పని చేశారు. నిజామాబాద్ సిఐడి విభాగంలో సిఐగా ఆంజనేయులు పదవి విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు కుటుంబ సభ్యులతో పాటు సిఐడి అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ గ్యారేజ్ లో కృష్ణయ్య చేసిన సేవలు మరువలేనివి

డిఎం రామ్మోహన్‌రావు





**మిర్యాలగూడ, జులై 31 (నినాదం):** ఆర్టీసీ సేవలు మరువరాని అని మిర్యాలగూడ డిపో మేనేజర్ రామ్మోహన్రావు అన్నారు శుక్రవారం స్థానిక డిపోలో టీ.జి.ఎస్.ఆర్.టి.సి లో గత 36 సంవత్సరాలు గా సూర్యాపేట,కోదాడ,దేవరకొండ, మిర్యాలగూడ ఆర్. టి.సి డిపో లలోలీడింగ్ మెకానిక్ , సూపర్వైజర్ రాగోజు కృష్ణయ్య విధులు నిర్వహించి మిర్యాలగూడ ఆర్. టి సి గ్యారేజ్ లో తోటి ఉద్యోగుల అభినందనల తో అందరి చేత విశిష్ట మన్నాలను పొంది కుటుంబ ఉన్నతికి తల్లి లాంటి ఆర్టీసీ పురోభివృద్ధికి నిరంతరం శ్రమించి ఎందరికో ఆదర్శంగా నిలిచి తోటి ఆర్టీసీ కార్మికులతో కలిసి ఉద్యోగ వి రమణ సన్మాన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా డిపో మేనేజర్ రామ్మోహన్ రావు, గ్యారేజ్ ఇంచార్జి యాదగిరి పాల్గొని మాట్లాడుతూ 36 సంవత్సరాలుగా ఆర్టీసీలో విధులు నిర్వహిస్తూ ఏనాడు ఎలాంటి తప్పిదం లేకుండా అందర్నీ కలుపుకొంటూ తన పని తాను చేసుకుంటూ సహచర ఉద్యోగులతో కలిసిమెలిసి పనిచేసేవాడన్నారు. కృష్ణయ్య మృదుస్వభావి అని, తాను ఎక్కడ ఉన్నా ఆర్టీసీ కార్మికులకు అందుబాటులో ఉంటూ సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. కృష్ణయ్య మాట్లాడతూ ఆర్టీసీ చెట్టు లాంటిదని చెట్టు ఏ విధంగా నీడనిస్తుందో కార్మికులకు డిపో చెట్టు లాంటిదని వారన్నారు. అనంతరం ఆర్టీసీ కార్మికులతో కలిసి కృష్ణయ్య అనిత దంపతులకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి హృదయపూర్వక పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ గ్యారేజ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## జూరాల ప్రాజెక్ట్‌ను పరిశీలించిన ఎస్పీ శ్రీనివాసరావు

### కర్ణాటక నుంచి భారీగా వస్తున్న వరద నీరు.. 24 గేట్ల ద్వారా నీటి విడుదల





**గద్వాల ప్రతినిధి,జూన్ 31 (నినాదం):** వర్షాలు, వరదల నేపథ్యంలో ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు. శుక్రవారం ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ కె. శంకర్,గద్వాల డీఎస్పీ మొగిలయ్యతో కలిసి జూరాల ప్రాజెక్ట్‌ను సందర్శించారు. కృష్ణా నదికి కర్ణాటక రాష్ట్రం నుంచి వస్తున్న వరద ప్రవాహాన్ని, ప్రాజెక్ట్‌లోని నీటి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డిపార్ట్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు ప్రస్తుత వరద ప్రవాహం, ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో, ఎత్తిన గేట్లు, భవిష్యత్‌లో ఏర్పడే పరిస్థితులపై ఎస్పీకి వివరించారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్ట్‌కు సుమారు 1,30,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 1,15,515 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్ట్‌లో 64 గేట్లు ఉండగా, ప్రస్తుతం 24 గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తునట్లు వివరించారు. ఎస్పీ మాట్లాడుతూ, కృష్ణా నదికి వచ్చే వరదలు, భారీ వర్షాల కారణంగా ఎలాంటి విపత్తు ఎదురైనా పోలీస్ శాఖ తక్షణమే స్పందించి ప్రజలను రక్షించేందుకు సిద్ధంగా ఉందన్నారు.
కర్ణాటక నుంచి వరద ప్రవాహం మరింత పెరిగిన పక్షంలో జిల్లాలోని ఆరు గ్రామాలు ప్రభావితమయ్యే అవకాశం ఉన్నందున, ఆయా గ్రామాల్లో ముందస్తు చర్య లు చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచిం చారు. వరదలు, భారీ వర్షాల సమయంలో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వా లని, ఇతర ప్రభుత్వ శాఖల అధికారు లతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని పోలీస్ అధికారు లను ఆదేశించారు. అవసర మైన సందర్భాల్లో ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరావు, అదనపు ఎస్పీ కె. శంకర్, గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్య, ఏఈలు సుదర్శన్, సిద్దయ్య, కిషోర్ కుమార్, గద్వాల రూరల్ ఎస్ఐ సీహెచ్. శ్రీకాంత్, ధరూర్ ఎస్ఐ నందీకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్లు గల్లంతు అయితే బిఎల్ఓ బిఎల్ఏలదే బాధ్యత

### కమిషనర్ మహమూద్ షేక్



**కల్వకుర్తి జులై 31 (నినాదం)** కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకంలో కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ నందు డిజిటలైజేషన్ తో పాటు డబల్ ఓట్లు మరియు మరణించిన వ్యక్తుల ఓట్లు కలుపుకొని ఇప్పటి వరకు 95% పూర్తయిందని మిగిలిన 5% శాతం పూర్తి చేసినందుకు మూడు రోజులు గడువు మాత్రమే ఉందని ఆగస్టు 3 తేదీలోపు 100% పూర్తి చేయాలని బిఎల్ఓ లకు ఆదేశాలు జారీ చేసిన కమిషనర్. ఇట్టి విషయంలో పట్టణ ప్రజలు ఇంకా ఎవరైనా తమరి ఓటు ఎన్యూమరేషన్ ఫామ్ ను బిఎల్ఓ లకు అందజేయని వారి వివరాలు వెంటనే అందజేసి వారి ఓటును డిజిటలైజ్ చేయిం చుకోవాలని కోరడం జరిగింది. పట్టణ ప్రజలు ఎవరైనా తమ ఎన్యూమరేషన్ ఫారం ను బిఎల్ఓ లకు అందజేయకపోయినా, తమ వివరాలు తెలియజేయ కపోయినా తమ ఓటు గల్లంతవుతుందని తెలియజేయడం జరిగింది. పట్టణంలో తమ ఓటు ఎన్యూమరేషన్ ఫారం అందజేయని వారు వెంటనే సంబంధిత బిఎల్ఓ కు వివరాలతో కూడిన ఎన్యూమరేషన్ ఫారం అందజేయాలని కోరారు. సమావేశంలో వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్, బిఎల్వోలు మరియు బిఎల్ఏ లు సిబ్బంది పాల్గొన్నారు.

## వంతెనల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి


### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 31 (నినాదం) :** నగరంలోని వంతెనల అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు మంజూరు చేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ కోరారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ని గురువారం రాత్రి ఢిల్లీలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ తో కలిసి ప్రతిపాదనలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలోని దేవీ రోడ్డు – నాందేవాడ (ఆర్వోబీ) అదనపు వంతెన మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు. ప్రధానంగా ఈ రైల్వే లైను దాటడానికి విజయ థియేటర్, అలాగే నాందేవాడ వద్ద రెండు మార్గాలు మాత్రమే ఉన్నాయన్నారు. రద్దీ ఎక్కువగా కావడంతో ట్రాఫిక్ సమస్యలు తప్పడం లేదని, కావున నూతన ఆర్ వోబీ మంజూరు చేయాలన్నారు. అలాగే ఎల్లమ్మ గుట్ట వద్ద సోనీ ఫంక్షన్ హాల్ సమీపంలో మరొక ఆర్ యూబీ అత్యంత ఆవశ్యకమైన, ఇందుకోసం రూ. 170 కోట్లు మంజూరు చేయాలన్నారు.

## సబ్సిడీ స్పింకర్‌లు రైతులు సద్వినియోగం చేసుకోవాలి


### సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి



**కల్వకుర్తి జులై 31 (నినాదం) :** తలకొండపల్లి ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై అందిస్తున్న స్ప్రింక్లర్ల పథకానికి దరఖాస్తుల గడువు నేటి (జూలై 31)తో ముగియనున్నందున అర్హులైన రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి కోరారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో తలకొండపల్లి మండలం, పడకల్ గ్రామ రైతుల కోసం ప్రభుత్వం తలకొండపల్లి మండలానికి 100 స్ప్రింక్లర్లను మంజూరు చేయడం జరిగింది అని సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి తెలిపారు. రైతులు కేవలం రూ,9000 డిమాండ్ డ్రాఫ్ట్ (డీడీ)తో పాటు అవసరమైన పత్రాలను జత చేసి దరఖాస్తు సమర్పించాలని సూచించారు. వ్యవసాయంలో నీటి వినియోగాన్ని తగ్గిస్తూ పంటలకు సమర్థవంతంగా సాగునీరు అందించడంలో స్ప్రింక్లర్ విధానం ఎంతో ఉపయోగకరమని, దీనివల్ల మెరుగైన దిగుబడులు సాధించవచ్చని సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సబ్సిడీ అవకాశాన్ని ప్రతి అర్హ రైతు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నేటితో గడువు కాలం ముగించడంతో ఇక ఆలస్యం చేయకుండా సంబంధిత వ్యవసాయ మార్కెట్ కార్యాలయాన్ని సంప్రదించి దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గడువు అనంతరం దరఖాస్తులు స్వీకరించే అవకాశం ఉండదని, ఈ అవకాశాన్ని ఏ రైతూ కోల్పోవద్దని సూచించారు.

## పత్రాలను పూరించి ఇస్తేనే ఎలక్టోరోల్లో ఓటరుగా నమోదు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**గద్వాల బ్యూరో జూలై 31 (నినాదం ):** అర్హులైన ప్రతి ఒక్కరూ ఎన్నుమరేషన్ పత్రాలను పూరించి ఇస్తేనే ఎలక్ట్రోరోల్లో ఓటరుగా నమోదు కాబడతారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం గద్వాల పట్టణంలోని 17వ వార్డు భీమ్ నగర్, రెవెన్యూ కాలనీలకు సంబంధించి, పోలింగ్ స్టేషన్ 256 పరిధిలో బూత్ లెవెల్ అధికారులు ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో భాగంగా మొదట నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత పిఎస్ పరిధి లో ఉన్న మొత్తం ఓటర్లు, ఎన్నుమరేషన్ ఫారాలు పంపిణీ, ఓటర్ల నుంచి తిరిగి తీసుకున్న పూరించిన ఫారాల సంఖ్య, డిజిటలైజేషన్ శాతం వివరాలను అడిగారు. ఆగస్టు 3 తేదీలోగా డిజిటలైజేషన్ పూర్తి కావాల్సి ఉన్నందున బిఎల్ఓలు ఇంకా ఫారాలు పూరించి ఇవ్వని ఓటర్లతో తిరిగి తీసుకోవాలన్నారు. మరణించిన, డబుల్ ఓట్లు కలిగిన, చిరునామా మారిన, వలస వెళ్లిన ఓటర్ల విషయంలో నిబంధనల ప్రకారం ముందుకెళ్లాలన్నారు. పర్యటనలో గద్వాల తహసిల్దార్ హరికృష్ణ, ఉప తహసిల్దార్ అజిత్, సూపర్వైజర్ తిమ్మప్ప, బిఎల్ఓ సునీతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చింతగుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ

## అధ్యక్షుడిగా గోపయ్య ఏకగ్రీవ ఎన్నిక..



**ఖమ్మం, జులై 31(నినాదం):** చింతగుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా సూదగాని గోపయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త సమావేశం గ్రామంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కార్యకర్తల అభిప్రాయాలు ప్రకారం అధ్యక్షుడిగా గోపయ్య, ప్రధాన కార్యదర్శిగా అద్దంకి ముత్తయ్య, ఉపాధ్యక్షుడిగా జీడిమెట్ వెంకటరమణ తో పాటు మరో ఎనిమిది మంది కార్యవర్గ సభ్యులు ఎన్నిక అయినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవ్ సింగ్ తెలిపారు

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలను వెంటనే పంపించాలి

### అర్హుల ఎంపికలో పూర్తి పారదర్శకత పాటించాలి కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



**నాగర్ కర్నూల్ జూలై 31 (నినాదం) :** ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం లక్ష్యాలను సకాలంలో సాధించాలంటే క్షేత్రస్థాయిలో అధికారులు మరింత అప్రమత్తంగా పనిచేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, ఇన్చార్జి పిడి హౌసింగ్ గోపాల్ నాయక్‌లతో కలిసి హౌసింగ్ ఏఈలు, వివిధ శాఖల జిల్లా అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత లబ్ధిదారుల వివరాల ఎంపిక తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ,.. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అధికారులు వేగవంతమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పథకం అమలులో పారదర్శకత, వేగం, సమర్థతకు ప్రాధాన్యతనిస్తూ అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో ప్రయోజనాలు అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసి, అర్హుల పూర్తి వివరాలను నిర్ణీత గడువులోగా జిల్లా కేంద్రానికి పంపించాలని కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువు లోగా పూర్తి చేయడానికి అవసరమైన చర్యలను ముమ్మరం చేయాలని, జిల్లాలోని అన్ని మండలాల్లో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అందిన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించాలని ఆదేశం చారు. ఫీల్డ్ వెరిఫికేషన్‌ను వేగవంతంగా పూర్తి చేసి అర్హుల తుది జాబితాలను సిద్ధం చేసి వెంటనే జిల్లా కలెక్టరేట్‌కు పంపించాలని సూచించారు. గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలు, గృహరహిత కుటుంబాలు, అత్యంత వెనుకబడిన వర్గాలకు చెందిన అర్హులను ప్రత్యేకంగా గుర్తించి, వారికి రెండో విడతలో ప్రాధాన్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చా రు. మండలాల వారీగా అర్హుల జాబితాలను పూర్తి స్థాయిలో సిద్ధం చేసి, అవసరమైన అన్ని వివరాలతో వెంటనే జిల్లా కేంద్రానికి సమర్పించాలని సూచించారు.
ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ అర్హుల ఎంపికలో పూర్తి పారదర్శకతను కొనసాగించాలని తెలిపారు.
గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్ణీత గడువులోగా లబ్ధిదారుల వివరాలను ప్రభుత్వానికి పంపించి రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని, పథకం అమలులో నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనమే విజయానికి మూలమని, ప్రతి అధికారి ప్రజలకు జవాబుదారిగా పనిచేయాలని ఆయన సూచించారు. సమావేశంలో డిపిఓ శ్రీరాములు, హౌసింగ్ ఏఈ లు ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంత ప్రజలు వెంటనే పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలి

### కలెక్టర్ అంకిత్

రెండవ ప్రమాద హెచ్చరిక నేపథ్యంలో అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తం

సహాయార్థం 24గంటలు ఫ్లడ్ కంట్రోల్ రూమ్ సేవలు






**కొత్తగూడెం,జూలై31(నినాదం):** భద్రాచలం వద్ద గోదావరి నదికి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ అయిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి శుక్రవారం భద్రాచలం వద్ద గోదావరి వరద పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొదట విస్తా కాంప్లెక్స్ స్లూయిస్ వద్ద వరద నీటి పారుదల పరిస్థితి, మోటార్ల పనితీరును ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీరు వేగంగా బయటకు వెళ్లేలా మోటార్లను నిరంతరం నిర్వహించాలని, ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం కరకట్టపై నుంచి గోదావరి వరద ఉధృతిని పరిశీలించిన కలెక్టర్, స్నాన ఘాట్ల వద్ద పరిస్థితిని సమీక్షించారు. గోదావరిలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలను అనుమతించరాదని, ప్రమాద ప్రాంతాల వద్ద నిరంతర నిఘా కొనసాగిస్తూ ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అలాగే కూనవరం--భద్రాచలం ప్రధాన రహదారిపై గోదావరి వరద నీరు ఎక్కడ వరకు చేరిందనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రహదారుల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, రాకపోకలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూలి , భద్రాచలం ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరిలో వరద ప్రవాహం వేగంగా పెరుగుతోందన్నారు. శుక్రవారం గోదావరి నీటిమట్టం 48.00 అడుగులకు చేరుకోవడంతో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం 11,44,645 క్యూసెక్కుల వరద నీరు దిగువకు ప్రవహిస్తోందని, నీటిమట్టం 53 అడుగులకు చేరితే మూడవ ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే ఆలస్యం చేయకుండా పునరావాస కేంద్రాలకు తరలించేలా అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచామని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, విద్యుత్, పారిశుధ్యం, వైద్య సేవలు, మహిళలు, చిన్నారులు, వృద్ధులకు అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుం డా రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్, పంచాయతీరాజ్, మున్సిపల్, వైద్య, విద్యుత్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. జిల్లా యంత్రాంగం పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని, ఎన్‌డీఆంఎఫ్ , ఎస్‌డీఆర్ఎఫ్ , డీఆర్ఎఫ్ బృం దాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు భద్రాచలం ఫ్లడ్ కంట్రోల్ రూమ్ 24 గంటల పాటు పనిచేస్తోందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఫ్లడ్ కంట్రోల్ రూమ్ ఫోన్: 08744–241950, వాట్సాప్: 939291 9743 ద్వారా సమాచారం అందించాలని సూచించారు. ఎస్పీ రోహిత్ రాజు మాట్లా డుతూ, గోదావరి వరద ఉధృతి అధికంగా ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని , గోదా వరిలోకి దిగరాదని, సెల్ఫీలు, వీడియోల కోసం ప్రమాద ప్రాంతాలకు వెళ్లి ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోవద్దని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఫ్లడ్ కంట్రోల్ రూమ్‌ను లేదా 100 నంబర్‌కు సమాచారం అందించి పోలీసు సహాయం పొందాలని సూచించారు. పరిశీలనలో ఇరిగేషన్ ఎస్సీ మహేశ్వరరావు, దేవస్థానం ఈవో దామోదర్ రావు, భద్రాచలం తాసిల్దార్ రామకృష్ణ, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, డిడి ఆర్ఎఫ్ అధికారులు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆషాఢ మాసంలో గ్రామదేవతలకు పూజించేది "ఊర పండుగ"

### ఖిల్లా నుంచి దుబ్బ వరకు రూట్ మ్యాప్ పరిశీలించిన ఎమ్మెల్యే ధన్ పాల్





**నిజామాబాద్ ప్రతినిధి, జులై 31 (నినాదం) :** ఆషాద మాసంలో గ్రామదేవతలను ప్రత్యేకంగా పూజించడం ఆనవాయితీగా వస్తుందని, ఈ రోజును ఇందూరులో ఊర పండగగా నిర్వహిస్తామని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని ఖిలా వద్ద గల అమ్మవార్ల గద్దె నుంచి గాజుల పేట్, పెద్ద బజార్ మీదుగా వెళ్లే అమ్మవార్ల రూట్ మ్యాప్ ను శుక్రవారం పరిశీలించారు. అలాగే మామిడి చెట్టుతో నిష్ఠగా చేసే దేవుళ్ళను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 2న ఇందూరులో సర్వసమాజ్ ఆధ్వర్యంలో ఊరపండగ ఘనంగా నిర్వహిస్తున్నారని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా పూర్తి చేస్తున్నారన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టు కొని గద్దెను శ్రీ లక్ష్మీ బాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అదనపు నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా గద్దె ఎత్తును కూడా పెంచినట్లు తెలిపారు. అలాగే గాజుల పేట లో "సరి" వద్ద ఎటువంటి తోపులాట జరగకుండా పోలీసు శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆషాఢ మాసంలో తెలంగాణలో బోనాల పండుగ సాంప్రదాయంగా వస్తుందని గుర్తు చేశారు. ఇందూరులో అన్ని కుల సంఘాలు ఐక్యంగా నిర్వహించుకునే అతి పెద్ద పండగ ఊర పండగ అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామదేవతలను కొలిచే సంప్రదాయం ఇందూరులో మాత్రమే ఉందన్నారు. కార్యక్రమంలో సర్వసమాజ్ కమిటీ ప్రతినిధులు బంటు రాజేశ్వర్, బీజేపీ కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, మల్కాయి మహేందర్, జగదీష్ కులకర్ణి, బంటు రాము, పసునూరి రాము, బెల్లాల్ శశాంక్, వైష్ణవి సుధా, కల్పే అర్చనా చిరంజీవి, జ్యోతి మురళి, ప్రసూన శ్రీనివాస్, ప్రీతి ప్రవీణ్, బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్, ప్రసన్న, శ్యామల, సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

### 3లోగా ప్రతి ఓటరు గణనఫారాన్ని సమర్పించేలా

## రాజకీయ పార్టీలు సహకరించాలి

### బూత్ స్థాయి ఏజెంట్లు క్షేత్రస్థాయిలో బూత్‌స్థాయి అధికారులకు సహకరించాలి



**ఖమ్మం,జూలై31(నినాదం):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి ఓటరు గణన ఫారాన్ని ఆగస్టు 3 లోపు తప్పనిసరిగా సమర్పించేలా రాజకీయ పార్టీలు చురుకుగా సహకరించాలని కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతోందన్నారు. 31,967 మంది మృతి చెందిన ఓటర్లు, 10,060 డబుల్ ఎంట్రీలు, 94 వేల మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లుగా గుర్తించినట్లు చెప్పారు. ఇంకా సుమారు 31 వేల మంది ఓటర్లు గణన ప్రక్రియకు స్పందించడం లేదని, వీరిలో అధిక సంఖ్యలో ఖమ్మం నగరానికి చెందిన వారు ఉన్నారని తెలిపారు. గణన ఫారాలు పూరించి ఇవ్వని పక్షంలో సంబంధిత ఓటర్ల పేర్లు ముసాయిదా ఓటరు జాబితా నుంచి తొలగించబడే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఒకవేళ పేరు ముసాయిదా జాబితాలో లేకపోతే అనంతరం అవసరమైన ధృవపత్రాలతో ఫారం–6 ద్వారా తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల నమోదు అధికారులు రాజకీయ పార్టీలకు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నారని, రాజకీయ పార్టీలు కూడా తమ కార్యకర్తలు, మద్దతుదారులను చైతన్యపరచి గడువులోగా గణన ఫారాలు సమర్పించేలా చూడాలని కోరారు. జిల్లాలో అందిన సుమారు 10 లక్షల గణన ఫారాల్లో 42 వేల మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తి కాలేదని, వారికి భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించేందుకు నోటీసులు జారీచేయనున్నట్లు తెలిపారు. ధృవీకరణ పత్రం అవసరమైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మొత్తం 1,460 పోలింగ్ కేంద్రాల్లో 677 కేంద్రాల్లో 100 శాతం గణన ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని, మరో 544 కేంద్రాల్లో 95 శాతం, 158 కేంద్రాల్లో 90 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు) క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారులకు (బీఎల్‌వోలు) సహకరించి ప్రతి ఓటరు సరైన వివరాలతో గణన ఫారం సమర్పించేలా చూడాలని సూచించారు. ఆగస్టు 3 గణన ఫారాల సమర్పణకు చివరి తేదీ అని, ఆగస్టు 10న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 9 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించి, అక్టోబర్ 8 నాటికి వాటిని పరిష్కరించి, అక్టోబర్ 12, 2026న తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, డీఆర్వో సి. హెచ్. రామ్మూర్తి, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి డి. సౌజన్య, బీఆర్ఎస్ ప్రతినిధులు రమేష్, వేణుగోపాల్, వెంకటరావు, బీజేపీ ప్రతినిధి రాజేష్, టీడీపీ ప్రతినిధి కృష్ణప్రసాద్, బీఎస్పీ ప్రతినిధి రామయ్య, ఆప్ ప్రతినిధి సుబ్బారావు, అధికారులు, పాల్గొన్నారు.

## బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్య యాదవ్



**నాగర్‌కర్నూల్ ,జులై 31 (నినాదం) :** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ. 8,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్య యాదవ్ డిమాండ్ చేశారు. కాలేజీల బంద్ నేపథ్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట సంఘం ఆధ్వర్యంలో నిరసన నిర్వహించి, అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో పేద విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే బకాయిలు చెల్లించి పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని కోరారు. స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు రాచూరి బాల్‌రాజు, డా. కాళ్ల నిరంజన్, కుంభం మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా హైలెవెల్

## వంతెనల నిర్మాణం పూర్తిచేస్తాం

### శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు




**లక్ష్మీదేవిపల్లి, జూలై 31 (నినాదం):** ఏజెన్సీ ప్రాంతాల్లో గ్రామీణ రవాణా వ్యవస్థను మెరుగుపరచడం, గ్రామాల మధ్య అనుసంధానాన్ని పెంచడం అత్యంత కీలకమని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని హేమచంద్రపురం – అనిశెట్టిపల్లి గ్రామాల మధ్య గల ముర్రేడు వాగుపై రూ. 7.00 కోట్ల వ్యయంతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రేగళ్ల ప్రాంతంలోని మున్యాతండా – పెద్దతండా గ్రామాల మధ్య గంగమ్మగుడి వాగుపై రూ. 1.80 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించబోయే మరో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ.. వర్షాకాలంలో వాగులు ఉప్పొంగి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయే మారుమూల గ్రామీణ, ఏజెన్సీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వంతో పోరాడి నిధులు మంజూరు చేయించామని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల సమీకరణలో ఎక్కడా రాజీపడేది లేదని స్పష్టం చేశారు. ఈ వంతెనల నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాల ప్రజలకు సత్వర రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమాల్లో ఎంపిడివో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, ఎంపిడివో సుస్మిత, తహశీల్దార్ శిరీష, అధికారులు రఘురామయ్యా, శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, రత్నకుమారి, సర్పంచులు అంజలి, పూర్ణ, హతి రామ్, వీర బాబు, దేవరగట్ల రాంబాబు, సపావట్ రవి, జర్పుల ఉపేందర్, గోవిందు, వెంకటనర్సయ్య, సత్యనారాయణ, ఎల్లావుల ఉపేందర్, బైకాని కృష్ణ, పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

### పంట రుణాలను సకాలంలో

## రెన్యువల్ చేసుకోండి

### సీఈవో జయప్రకాశ్ రెడ్డి



**కోడేరు జూలై 31 (.నినాదం).** కోడేరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము నుండి పంట రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో రెన్యువల్ చేసుకోవాలని వ్యవసాయ సహకారసంఘం సీఈవో జయప్రకాశ్ రెడ్డి అన్నారు రైతులు తీసుకున్న రుణాలను సంవత్సరంలోపే వడ్డీ చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని ఆయన సూచించారు సంవత్సరము దాటిన తర్వాత రెన్యువల్ చేసుకుంటే అపరాధ వడ్డీ పడుతుందని ఆ వడ్డీ రైతులకు భారం అవుతుందని ఆయన అన్నారురైతులు మధ్యవర్తులను ఎవరిని నమ్మకుండా నేరుగా సొసైటీ కి వచ్చి వారి వారి బకాయిలను చెల్లించాలని ఆయన తెలిపారు తీసుకున్న రుణాలను సకాలంలో వడ్డీ చెల్లించే రెన్యువల్ చేసుకోవడం వలన కొత్తవారికి బ్యాంకు నుండి రుణాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన సూచించారు రైతులు రెన్యువల్ చేసుకుని బ్యాంకు అభివృద్ధికి దోహదపడతారని ఆయన అన్నారు

# నేటి నుండి తల్లి పాల వారోత్సవాలు

### జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య




**హన్మకొండ,జూలై31, (నినాదం):** నేటి నుండి 7 వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాల అక్రమాలు జరుగుతాయని అనుమకొండ జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తల్లి పాల ప్రాముఖ్యతపై వారం రోజులపాటు ఆరోగ్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వారోత్సవాలలో భాగంగా మొదటి 6 నెలల బిడ్డ కు తల్లి పాలను మాత్రమే తాగిశీచాలని, కాన్పు అయిన మొదటి కొద్ది రోజులు తల్లిపాలు చిక్కగా, పసుపు రంగులో ఉంటాయని, దీనిని ముర్రుపాలు లేదా కొలెస్ట్రాశీ అంటా రని తెలిపారు. ఇందులో ప్రోటీన్లు, రోగాలను ఎదుర్కొనే శక్తిని పెంచే గుణం ఎక్కువగా ఉంటుందని. వీటికి తోడుగా విటమిన్ ఎ,బి లతో పాటు తగినంత ఐరన్ తో పాటు బిడ్డకు సంజీవని వంటివని, ఇవి అమృతంతో సమానమని ఆయన వివరించారు. అదే విధంగా పుట్టిన బిడ్డ ప్రేగులకు జీర్ణశక్తిని బాగా పెంచడమే కాక కామెర్లు, విరేచనాల వంటి ప్రమాదకర మైన రోగాల నుండి కాపాడ తాయని ఆయనతెలిపారు. తల్లిపాలు బిడ్డకు అత్యంత సహజమైన,సురక్షితమైన పుష్టికరమైన ఆహారం, సీసా పాలు త్రాగే పిల్లల కన్నా తల్లి పాలు త్రాగే పిల్లలు ఎక్కువ బలంగా తెలివిగా ఎదుగుతారన్నారు. తల్లిపాలు పిల్లలను శ్వాస కోశ వ్యాధులు, అలర్జీలు, ఆస్తమా, చర్మవ్యాధుల నుండి రక్షిస్తాయన్నారు. బిడ్డకు పాలు త్రాగించే తల్లికి మనసులో తృప్తితో పాటు, నెలసరిలో రక్తస్రావం కూడా తక్కువగా ఉంటుందన్నారు. పాలిచ్చినంత కాలం గర్భం రాకుండా గర్భ నిరోధకంగా కూడా పని చేస్తుందన్నారు. వగలూ, రాత్రీ కలిపి బిడ్డకు కనీసం 8-10 సార్లు పాలివ్వాలి. పుట్టిన దగ్గర నుండి 6 నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని పై ఆహారం వద్దని 7 నుండి 8 నెలల వయస్సు లో తల్లిపాల తో పాటు 3 సార్లు ఆహారం ఇవ్వాలని సూచించారు. 9 నుండి 11 నెలలు, తల్లిపాల తో పాటు 4 సార్లుపై ఆహారం ఇవ్వాలని తెలిపారు

### బిడ్డకు పాలిచ్చే విధానం..

బిడ్డ తల శరీరం అడ్డంగా ఉండేలా పట్టుకోవాలి.
బిడ్డ తల స్తనం వైపుకి, ముక్కు చనుమొన వైపుకి ఉండాలి.
బిడ్డ శరీరం పూర్తిగా తల్లి ఒడిలో ఉంచినందువల్ల బిడ్డకు చక్కటి ఆసరా లభిస్తుంది.
దీని వల్ల తల్లి బిడ్డకు చక్కని అనుబంధం ఏర్పడుతుంది, బిడ్డకు వెచ్చదనం లభిస్తుంది.
బిడ్డ నోరు తెరవగానే చనుమోనను బిడ్డ నోటికి అందించాలి.
బిడ్డ యొక్క క్రింది పెదవి, చనుమొన పూర్తిగాబిడ్డ నోటిలోకి వెళ్ళాలి.
బిడ్డకు రెండు స్తనాల నుంచి పాలు త్రాగించాలి, ఒక స్తనంలో పాలు బిడ్డ పూర్తిగా త్రాగటానికి దాదాపు 20 నిముషాలు పడుతుంది.

# గ్రామీణ యువత ఆర్థికంగా ఎదగాలంటే వ్యవసాయదారిత వ్యాపాలని ఎంచుకోవాలి

### అదనపు కలెక్టర్ నర్సింగరావు

**గద్వాల బ్యూరో, జూలై31(నినాదం):** గ్రామీణ యువత,మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలంటే పుట్టగొడుగుల పెంపకం వంటి లాభదా యకమైన వ్యవసాయ ఆధారిత వ్యాపారాలను ఎంచుకో వాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. నర్సింగ రావు సూచించారు. యూనియన్ బ్యాంక్ ఆర్సెటి (రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ---=ాజు×), జోగులాంబ గద్వాల ఆధ్వర్యంలో నిర్వహించిన 10 రోజుల పుట్టగొడుగుల పెంపకం శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా శుక్రవారం నిర్వహించిన సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం జూలై 22 నుండి 31 వరకు ఆఫ్‌సైట్ బ్యాచ్‌గా నిర్వ హించగా,26 మంది అభ్యర్థులు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసి సర్టిఫికెట్లు అందుకున్నారు. ఈ సంద ర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పుట్టగొడుగుల పెంపకం తక్కువ పెట్టుబడితో ప్రారంభించి అధిక ఆదా యం పొందే అవకాశాలు ఉన్న రంగమని తెలిపారు. శిక్షణ పొందిన యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి ద్వారా ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలను ఆచరణలో పెట్టి వ్యాపారవేత్తలుగా ఎదగాలని సూచించారు. సాంప్ర దాయ ఉద్యోగాలపై మాత్రమే ఆధారపడకుండా స్వంత స్టార్టప్‌లను ప్రారంభించి,వాణిజ్య స్థాయిలో ఉత్పత్తిని విస్తరించాలని తెలిపారు. పెరుగుతున్న ఆహార, పోషకాహార అవసరాలను దృష్టిలో ఉంచుకుని మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి చేసి, సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు అధిక డిమాండ్ ఉన్న ప్రాంతాలకు సరఫరా, ఎగుమతుల అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా, వ్యాపార స్థాపన, విస్తరణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక పథకాలు, బ్యాంకుల రుణ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ కలందర్ బాషా,రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఎస్సీ కార్పొరేషన్) రమేష్, బోటనీ విభాగాధిపతి డాక్టర్ కరుణాకర్,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎల్.శ్రీనివాస రావు,డిస్ట్రిక్ట్ స్కిల్ ట్రైనింగ్ ఆఫీసర్ రాహుల్, యూనియన్ ఆర్‌సెటి డైరెక్టర్ డి.ఎం.శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# పోలేపల్లి-బిజినేపల్లి రహదారి దుస్థితి

### చెరువు కట్టపై ప్రమాదకరంగా మారిన మార్గం
### విద్యార్థులు, ప్రయాణికుల ఆందోళన

**బిజినపల్లి, జులై 31 (నినాదం):** నాగర్‌కర్నూలు జిల్లా బిజినపల్లి మండలంలోని పోలేపల్లి గ్రామం నుంచి బిజినేపల్లి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా అధ్వానంగా మారడంతో స్థానిక ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన నిర్వహణ లేక రహదారంతా గుంతలమయంగా మారగా, స్వల్ప వర్షానికే బురదగా మారి వాహనాల రాకపోకలకు ఆటంకంగా మారుతోంది. ఈ మార్గంలో ప్రతిరోజూ ఐదు నుంచి ఆరు ప్రైవేట్ పాఠశాల బస్సులతో పాటు అనేక ఆటోల్లో విద్యార్థులు ప్రయాణిస్తున్నారు. ముఖ్యంగా గ్రామ సమీపంలోని చెరువు కట్టపై రహదారి అత్యంత ప్రమాదకరంగా ఉండటంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు ఆందోళన చెందుతున్నారు. వాహనాలు అదుపుతప్పే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. ఈ రహదారిపై ప్రతి రోజూ వందలాది మంది ప్రజలు ప్రయాణిస్తున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. ముఖ్యంగా చెరువు కట్టపై దెబ్బతిన్న మార్గాన్ని అత్యవసరంగా బాగు చేసి, విద్యార్థులు, ప్రజలు సురక్షితంగా ప్రయాణించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# ప్రాణహిత వరదతో గ్రామాలకు ముంపు ముప్పు లేదు

### కె. హరిత, జిల్లా కలెక్టర్
### తుమ్మిడిహెట్టి, వెంకట్రావుపేట్ వద్ద వరద పరిస్థితుల పరిశీలన

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 31 (నినాదం) :** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ప్రవాహాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. హరిత సూచించారు. శుక్రవారం కౌటాల మండలం తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత నది, అనంతరం సిర్పూర్ (టి) మండలం వెంకట్రావుపేట్ వద్ద పెన్‌గంగా నదిపై ఉన్న వంతెనను పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.

**ప్రాణహితలో 7.75 లక్షల క్యూసెక్కుల ప్రవాహం**

ప్రస్తుతం ప్రాణహిత నదిలో నీటిమట్టం 146.65 మీటర్లు నమోదైందని, దిగువకు 7.75 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వెళ్తోందని కలెక్టర్ తెలిపారు. ఎగువ ప్రాంతాల నుంచి సుమారు 12 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వచ్చే అవకాశం ఉన్నప్పటికీ గ్రామాలకు ముంపు ముప్పు లేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ ఇరిగేషన్, రెవెన్యూ, పోలీసు శాఖలు అప్రమత్తంగా ఉండి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

**నదులు, వాగుల వద్దకు వెళ్లొద్దు**

వరద ప్రభావిత ప్రాంతాలు, నదులు, వాగులు, చెక్‌డ్యాంలు, వంతెనల వద్దకు ఎవరూ వెళ్లవద్దని కలెక్టర్ హెచ్చరించారు. సరదాగా సెల్ఫీలు దిగడం, ఈతకు దిగడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.

**ప్రాణహిత-చేవెళ్ల పనులు వేగవంతం చేయాలి**

తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణ పనుల పురోగతిపై ఇరిగేషన్ టెక్నికల్ కన్సల్టెంట్ సత్యానంద్‌ను అడిగి తెలుసుకున్న కలెక్టర్, పనులను నాణ్యతతో పాటు నిర్దేశిత ప్రణాళిక ప్రకారం వేగవంతం చేయాలని సూచించారు.

**రైతులు అప్రమత్తంగా ఉండాలి**

భారీ వర్షాల సమయంలో రైతులు, వ్యవసాయ కూలీలు పొలాల్లో పనిచేసేటప్పుడు మెరుపులు, ఉరుములు, వరద ప్రవాహాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని అధిక నీటి అవసరమున్న వరికి బదులుగా పత్తి, పప్పుధాన్యాలు, కూరగాయలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని తెలిపారు. పంటల వైవిధ్యీకరణపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.

**పెన్‌గంగా వంతెన వద్ద భద్రత కట్టుదిట్టం..**

వెంకట్రావుపేట్ వద్ద పెన్‌గంగా వంతెనను పరిశీలించిన కలెక్టర్‌కు గ్రామస్తులు ఓవర్‌లోడ్ వాహనాల రాకపోకల వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. వంతెన వద్ద సిబ్బందిని ఏర్పాటు చేసి వరద ప్రభావిత ప్రాంతంలోకి ఎవరూ వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్.సి. వినయ్ బాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ, అసిస్టెంట్ ఇంజనీర్ రాజ్‌కుమార్, రెవెన్యూ శాఖ అధికారులు, తుమ్మిడిహెట్టి సర్పంచ్ సూరజ్, ఇరిగేషన్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





## పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీసు అధికారులకు
# జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఘన సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 31 (నినాదం) :** పోలీసు శాఖలో సుదీర్ఘకాలం పాటు నిబద్ధతతో విధులు నిర్వహించి విశిష్ట సేవలందించిన ఇద్దరు పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా 37 సంవత్సరాల పాటు పోలీసు శాఖలో సేవలందించిన ఏఎస్ఐ గంట ప్రసాద్ రావు, 36 సంవత్సరాల పాటు విశిష్ట సేవలందించిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఓంకారం శ్రీముఖ రాజు పదవీ విరమణ పొందారు. వీరికి ఎస్పీ శాలువాలు కప్పి, పూలమాలలు వేసి సత్కరించడంతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన అధికారులు తమ సేవా కాలంలోని అనుభవాలను పంచుకోగా, వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. వ్యాయామం, యోగా, ధ్యానం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను కొనసాగించాలని సూచించారు. పదవీ విరమణ పొందిన అధికారులు, సిబ్బందికి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఎదురైనా జిల్లా పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అలాగే ప్రభుత్వం నుంచి అందాల్సిన పదవీ విరమణ ప్రయోజనాలు సకాలంలో అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్య నాయక్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్‌బీ--2 ఇన్‌స్పెక్టర్ ఈ. శ్రీనివాస్, ఆర్ఐ కృష్ణారావు, పోలీసు అధికారుల సంఘం సభ్యులు, పోలీసు సిబ్బంది, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కూల్చివేతల పర్వం కాదు... నిర్మాణాల పర్వం కావాలి..!

### బిజెపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి

**గోదావరిఖని జూలై 31 (నినాదం):** రామగుండం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, ఎమ్మెల్యే ఎన్నికై మూడు సంవత్సరాలు పూర్తవుతున్నా, ఎక్కడ చూసినా నిర్మాణాలు కాదు... కూల్చివేతలే కనిపిస్తున్నాయి అన్నారు బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి.. తిలక్‌నగర్‌లో ఉన్న దుకాణాలను కూల్చివేసి, లబ్ధిదారుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసి నిర్మాణాలు చేపడతామని చెప్పినా, ఇప్పటికీ పూర్తి స్థాయిలో పనులు జరగలేదన్నారు. మధ్యలో ఎక్కడ లోపం జరిగిందో తెలియదు కానీ,ఇప్పుడు సింగరేణి అధికారులు వచ్చి నిర్మాణం చేపట్టిన సెటర్లు వారు కూలగొట్టడం జరిగిందని, సింగరేణి అధికారులని తప్పుతోవ పట్టిస్తూ ప్రజల సొమ్మును, ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారా అనే అనుమానం కలుగుతోంది అన్నారు. ఎమ్మెల్యేకు ప్రజల జీవితాలపై బాధ్యత ఉందా? లేక కూల్చివేతలే పరిపాలన అని భావిస్తున్నారా? దుకాణాలు కూల్చివేస్తే, ప్రజల ఉపాధి రోడ్డున పడితే,అడిగేవారు ఎవరూ లేరని అనుకోవడం సరికాదు అన్నారు మేము స్పష్టంగా హెచ్చరిస్తున్నాం అని అన్నారు, మీరు కూల్చేది కేవలం భవనాలు కాదు ప్రజల విశ్వాసం అన్నారు,ఇది ఇలాగే కొనసాగితే రామగుండంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయ సామ్రాజ్యమే కూలిపోతుంది అన్నారు. ఈరోజు ప్రజాప్రతినిధులకు కుర్చీలు లేక అధికారులని నిలదీసే పరిస్థితి వచ్చిందన్నారు. ఎమ్మెల్యే మీదికి ఎదురు తిరగడానికి కార్పొరేటర్లు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రామగుండం ప్రజలకు వారు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నామనీ ఉద్యమాలకు, పోరాటాలకు పేరుగాంచిన ఈ నేలలో మన చైతన్యం ఎక్కడికి పోయింది అని నిలదీశారు.

**ఇలా రెండు నుండి మూడు వేల కుటుంబాలు రోడ్డున పడినా మనం మౌనంగా ఉండాలా..?**

రండి... కదలిరండి... ప్రశ్నించండి అంటూ.... ఈరోజు మౌనంగా ఉంటే రేపు ఈ కూల్చివేతల పర్వం ప్రతి ప్రాంతానికీ విస్తరిస్తుంది అని, దీనిని అడ్డుకోవాలంటే ప్రజలంతా చైతన్యవంతులై ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు. అవసరమైతే పోరాడాలి, రోడ్డెక్కాలి, ప్రజాస్వామ్యబద్ధంగా తమ స్వరం వినిపించాలి అని తెలియజేశారు. ఎమ్మెల్యేకు కూడా స్పష్టమైన హెచ్చరిక చేస్తున్నాం అని సామాన్య ప్రజల జీవితాలతో ఆటలాడడం మానుకోవాలని హెచ్చరించారు.. లేకపోతే ప్రజల తరపున ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తాం అనిహెచ్చరించారు. అధికారులను కూడా కోరుతూ... ఇక్కడ నష్టపోయిన లబ్ధిదారులు, బాధితుల అందరికీ వెంటనే న్యాయం చేయాలని, వారికి హామీ ఇచ్చిన నిర్మాణాలను ఆలస్యం లేకుండా పూర్తి చేసి అప్పగించాలనికోరారు... ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సులువలక్ష్మీ నరసయ్య మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ, గుండబోయిన భూమయ్య,జక్కుల పద్మ,బూడిద హర్ష,ఆకునూరి తిరుమల,వీరబోయిన శ్రీనివాస్,కుర్ర రాజేందర్, పంగ రవి, జక్కుల ప్రవీణ్,కొట్టె నరేష్,హనుమాన్ల వెంకటేష్, మీసవికాస్,తిరుపతి,అ-రవింద్,తరుణ్ తదితరులు పాల్గొన్నారు...





## ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు..
# ఊరేగింపులు, బహిరంగ సభలు నిర్వహించరాదు

### జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్



**నిర్మల్ ప్రతినిధి, జూలై 31 (నినాదం ):** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా ప్రశాంతతను దృష్టిలో ఉంచుకుని 01 ఆగస్టు 2026 నుండి 31 ఆగస్టు 2026 వరకు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ సెక్షన్--30 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. సెక్షన్-30 అమలులో ఉన్న కాలంలో సంబంధిత పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, బహిరంగ సభలు, సమావేశాలు లేదా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనే కార్యక్రమా లు నిర్వహించరాదని సూచించారు. నిబంధ నలను ఉల్లంఘించి ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా, సోషల్ మీడియా వేదికల ద్వారా తప్పుడు ప్రచారం, వదంతులు, మత విద్వేషాలు లేదా సామాజిక ఉద్రిక్తతలకు దారితీసే పోస్టులు, వీడియోలు, సందేశాలు ప్రసారం చేసిన వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు చట్టాన్ని గౌరవించి పోలీసు శాఖకు సహకరించాలని, సభలు, సమావేశాలు లేదా ఇతర బహిరంగ కార్యక్రమాలు నిర్వహించాలనుకుంటే సంబంధిత పోలీసు అధికారుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లా శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

# రామగుండం కమిషనరేట్‌లో కఠిన ఆంక్షలు..!!

### బహిరంగ మద్యం, డీజేలు, అనుమతి లేని డ్రోన్లపై ఉక్కుపాదం
### ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 1 వరకు నిషేధాజ్ఞలు అమలు,
### ధర్నాలు, ర్యాలీలకూ ముందస్తు పోలీసు అనుమతి తప్పనిసరి
### పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**గోదావరిఖని జూలై 31 (నినాదం):** ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 1 వరకు ప్రత్యేక నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అనుమతి లేకుండా అధిక శబ్దంతో డీజే సౌండ్ సిస్టమ్‌లు వినియోగించడం, డ్రోన్లు ఎగరవేయడంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే సమయంలో ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, బహిరంగ సభలు నిర్వహించాలంటే సంబంధిత పోలీసు అధికారుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) మరియు హైదరాబాద్ సిటీ పోలీస్ చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.




# భద్రాచలం ఆలయ నిర్మాణ పనులు పరిశీలించిన ఎస్పీ

### గోదావరి వరదల నేపథ్యంలో భద్రతా చర్యలపై అధికారులకు కీలక ఆదేశాలు





**భద్రాచలం, జూలై 31 (నినాదం) :** గోదావరి వరదల నేపథ్యంలో భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పరిసరాల్లో కొనసాగుతున్న ఆలయ నిర్మాణ పనులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, చేపడుతున్న భద్రతా చర్యలు, వరదల ప్రభావంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. గోదావరి నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా నిర్మాణ పనుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. నిర్మాణ సామగ్రి, యంత్రాలు, విద్యుత్ పరికరాలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రాచలానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యాలు, అత్యవసర మార్గాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. రద్దీ ప్రాంతాల్లో పోలీసు బందోబస్తును మరింత పటిష్ఠం చేయడంతో పాటు నిర్మాణ పనుల వల్ల వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. వరద పరిస్థితుల దృష్ట్యా ట్రాఫిక్ మళ్లింపు అమలు చర్యలపై ప్రజలకు ముందస్తు సమాచారం అందించాలని పేర్కొన్నారు. భక్తులు, ప్రజల భద్రతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని, ఆలయ అధికారులు, పోలీసు శాఖ, ఇతర సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఎస్పీ రోహిత్ రాజు ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆలయ ఈవో దామోదర్ రావు, భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సీఐ నాగరాజు, ఆలయ నిర్మాణ అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదవ తరగతి విద్యార్థి మిరియాలతో
# స్పందించిన మున్సిపల్ చైర్మన్ తుమ్మోల్ల దత్తాత్రి

**నిర్మల్ ప్రతినిధి, భైంసా : జూలై 31(నినాదం):** నిర్మల్ జిల్లా,భైంసా పట్టణంలోని న్యూ సంతోష్ మాత కాలనీలో రహదారులు, వీధి దీపాల సమస్యలపై ఐదవ తరగతి విద్యార్థిని శ్రీదేవిక ఇటీవల సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తాత్రి కాలనీలో సందర్శించి స్థానిక ప్రజలతో మాట్లాడారు. కాలనీలోని రహదారులు, వీధి దీపాలు తదితర సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన, స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే కాలనీలో గ్రావెల్ రోడ్డు పనులు చేపట్టడంతో పాటు వీధి దీపాల సమస్యను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన విద్యార్థిని శ్రీదేవికను స్థానికులు అభినందించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు మున్సిపాలిటీ కృషి చేస్తుందని చైర్మన్ తుమొల్ల దత్తాత్రి తెలిపారు. కాలనీవాసులు మున్సిపల్ చైర్మన్ గారిని శాలువాతో సత్కరించారు.



# పార్లమెంట్‌ను సాగనివ్వని.. లాఠీఛార్జ్, పెల్లెట్ గన్స్ !

సంపాదకీయం

పార్లమెంట్ సజావుగా సాగడం లేదు. వారం దాటినా కార్యక్రమాలు చేపట్టలేక పోయారు. కేవలం పేపర్ లీక్ బిల్లు మాత్రం ఆమోదం పొందింది. ఇక అనేకానేక సమస్యలు ఉన్నా వాటిపై చర్చ సాగుతుందన్న నమ్మకం లేదు. ఎందుకంటే గతంలోనూ ఇలాగే సాగింది. గత పార్లమెంట్ రికార్డును పరిశీలిస్తే ఇదే కనిపిస్తుంది. విపక్షాలు కేవలం ఆందోళనలతో పార్లమెంట్‌ను స్తంభింప చేస్తున్నారు. పార్లమెంట్‌లో లాఠీఛార్జ్ పై చర్చకు పట్టుబట్టడం ద్వారా తమ మొండి వైఖరిని కన బరుస్తున్నారు. పార్లమెంట్ బయటా ప్లకార్డులతో ప్రదర్శనలు చేస్తున్నారు. విద్యార్థులపై లాఠీఛార్జ్, పెల్లెట్ గన్స్ వాడడంపై నిలదీస్తున్నారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తుండ దంతో సభ సాగడం లేదు. ఇలా ఉభయసభలు రోజూ వాయిదా పడుతూనే ఉన్నాయి. జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల ఆందోళనలపై పోలీసులు జరిపిన లాఠీఛార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే బలప్రయోగానికి దిగడంపై ప్రతిపక్ష పార్టీలు హక్కుల సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. అయితే జంతర్ మంతర్ ఘటనలో పలుఉవరు పోలీసులు కూడా తీవ్రంగా గాయపడ్డారు. కొందరి తలలు పగిలాయి. ఎందరో రక్తమోడారు. దీనిపై ఎవ్వరూ మాట్లాడడం లేదని ఆయా కుటుంబాలు వాపోతున్నాయి. ఇదంతా ఒక ఎత్తయితే పోలీసులు రెండురకాల ఒత్తిళ్లను ఎదుర్కొంటుంటారు. ఆందోళనలను అణచివేయడంతో పాటు, తమతను తాము కాపాడుకుంటూ, పై అధికారులను కాపాడాలి. ఈ సందర్భంగా వారు విధిలేని సమయంలో లాఠీఛార్జ్‌కు పాల్పడాల్సి వస్తుంది. ఇకపోతే అనేక సందర్భాల్లో అతిగా కూడా వ్యవహరించిన సంఘటనలు ఉన్నాయి. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత ప్రకారం ఎలాంటి గుంపునైనా చెదరగొట్టడానికి నోటీసులు ఇచ్చిన తర్వాతే బలప్రయోగం చేయాలి. మానవ హక్కుల కమిషన్ నిబంధనల ప్రకారం కౌన్సెలింగ్, హెచ్చరికల తర్వాతే అత్యల్ప బలాన్ని ఉపయోగించాలి. రాజ్యాంగం పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులను క్షేత్రస్థాయిలో పోలీసులు పూర్తిగా కాలరాస్తున్నారు. అరెస్టు సమయంలో పాటించాల్సిన చట్టబద్ధమైన పక్రియలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి. అరెస్టు నిబంధనలు ఎల్లప్పుడూ పాటిస్తున్నామని కేవలం 41 శాతం మంది పోలీసులు మాత్రమే అంగీ కరిస్తున్నారు. అరెస్టు చేసిన వ్యక్తులకు కారణాలు చెప్పడం, వైద్య పరీక్షలు నిర్వ హించడం వంటివి సరిగ్గా జరగడం లేదు. నిందితులు తమ న్యాయవాదిని సంప్రదించే హక్కును శాశ్వతంగా రద్దు చేయాలని 20 శాతం మంది పోలీసులు వాదిస్తున్నారు. లాఠీఛార్జీలు, హింసాత్మక సంఘటనల్లో గాయపడిన పౌరుల లెక్కల విషయంలో అధికారిక గణాంకాలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయి. మానవ హక్కుల ఉల్లంఘనలు, కస్టడీ మరణాల వివరాల సేకరణలో మన డేటా వ్యవస్థ విఫల మవుతోంది. పోలీస్ వ్యవస్థలో సమ ల సంస్కరణలు తేకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. పౌరుల హక్కుల రక్షణతో పాటు చట్ట పాలన సక్రమంగా సాగేలా చూడటమే ప్రజాస్వా మ్యానికి శ్రీరామరక్ష. ఒత్తిళ్లకు తలొగ్గి అక్రమ మార్గాలను ఎంచుకోవడం పోలీసు వ్యవస్థకే తీవ్ర నష్టం కలిగిస్తుంది. పోలీసులు చట్టానికి లోబడి పనిచేసేలా ఉన్నతాధికారులు, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. శిక్షణ సమయంలో మానవ హక్కుల పట్ల అవగా హన పెంచడం ద్వారానే పౌర హక్కుల పరిరక్షణ సాధ్యమవుతుంది. కానీ స్టేటస్ ఆఫ్ పోలీసింగ్ ఇన్ ఇండియా 2025 సర్వేలో వెల్లడైన నిజాలు అందరినీ దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయి. 17 రాష్ట్రాల్లోని 8,276 మంది పోలీసుల అభిప్రాయాలను సేక రించగా విస్తుపోయే విషయాలు బయటపడ్డాయి. పోలీసు శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో ఎక్కువ మంది తమ చర్యలపై ఎలాంటి విచారణ ఉండకూడదని భావిస్తున్నారు. ఈ సర్వేలో వెల్లడైన గణాంకాలు దేశంలో పోలీసుల అధికార దుర్వినియోగానికి అద్దం పడుతున్నాయి. సర్వేలో పాల్గొన్న వారిలో 70 శాతానికి పైగా పోలీసులు బాధ్యతల నిర్వహణలో బలప్రయోగం చేసినా తమపై ఎలాంటి శిక్ష పడకూడదని స్పష్టం చేస్తున్నారు. కోర్టు విచారణ లేకుండానే అను మానితులను అరెస్టు చేసి డిటైన్ చేసే అధికారం పోలీసులకు ఉండాలని 69 శాతం మంది కోరు కుంటున్నారు. ప్రజల్లో భయం పుట్టించడానికి కఠిన పద్ధతులు ఉపయోగించడం అత్యంత అవ సరమని 55 శాతం మంది పోలీసులు అభిప్రాయపడ్డారు. నిరసనకారులపై లాఠీఛార్జీలు, టియర్ గ్యాస్ ప్రయోగాలు చూస్తున్నప్పుడు ప్రతీ ఒక్కరి మనసులో మెదిలే ప్రశ్న ఇది. నేరస్థుల పట్ల కఠినంగా వ్యవహరించడానికి సమాజం నుంచి వస్తున్న ఒత్తిడే కారణమని పోలీసులు చెబు తున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ పేరుతో అమాయకులు సైతం పోలీసుల ఆగడాలకు బలవు తున్నారు. నిందితులపై తీవ్రంగా విరుచుకుపడటానికి ప్రజల ఒత్తిడే ప్రధాన కారణమని మూడింట రెండు వంతుల మంది పోలీసులు చెబుతున్నారు.. నేరాల నియంత్రణకు అసాంఘిక శక్తుల ముందస్తు అరెస్టులు చాలా ఉపయోగపడతాయని 48 శాతం మంది స్పష్టం చేశారు. నిర్బంధాల కోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేయాలని 43 శాతం మంది కోరుతు న్నారు. 2024 రైతు ఆందోళనలు, మణిపూర్ నిరసనల్లో పదుల సంఖ్యలో విద్యార్థులు గాయప డినా ఎన్‌సిఆర్‌బి రికార్డుల్లో కేవలం ఇద్దరేనని చూపించారు. ఈ క్రమంలో ఆందోళనల సమయంలో పోలీసుల తీరును విమర్శించే వారు, వాటిని ఎలా కంట్రోల్ చేయాలో చెప్పాల్సి ఉంది. పోలీసులకు సరైన దిశానిర్దేశం చేయాలి.

# విద్యార్థుల ముసుగులో అసాంఘికశక్తుల దాడి

## మీ నిరసనలు సరే.. మా సంగతేంటి?

## దాడిలో గాయపడ్డ పోలీస్ కుటుంబాల ఆందోళన

## తమకు న్యాయం చేయాలని పలువురు డిమాండ్

**న్యూఢిల్లీ,జులై31(నినాదం):**

జంతర్‌మంతర్ వద్ద ఇటీవల జరిగిన నిరసనల సందర్భంగా గాయపడిన ఢిల్లీ పోలీసు సిబ్బంది కుటుంబాలు న్యాయం కోసం డిమాండ్ చేశాయి. విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై ఆందోళనకారులు.. రాళ్లురువ్వడం సహా చెప్పులతో దాడి చేశారని ఆరోపిస్తూ శుక్రవారం మీడియా ఎదుట బాధిత కుటుంబ సభ్యులు వాపోయారు. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన విద్యార్థుల ఆందోళ నల సమయంలో ఎంతో మంది పోలీసులు గాయపడినా.. వారి గురించి ప్రజలకు పట్టట్లే దని ఆయా కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశాయి. ఈ నిరసనల్లో గాయపడిన కొంతమంది పోలీసుల కుటుంబసభ్యులు శుక్రవారం మీడియా ముందుకొచ్చారు. నాటి సంఘటనలను గుర్తుచేసుకుంటూ తమకు కూడా న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గాయపడిన ఓ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్(ఏసీపీ) కుమారుడు మాట్లాడుతూ తన తండ్రి ఎదుర్కొన్న పరిస్థితిని వివరిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. 'మా నాన్న యూనిఫాం రక్తంతో తడిసిపోయింది' అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆందోళనల సమయంలో ఆయన తలకు తీవ్ర గాయమైందని, నాలుగు కుట్లు కూడా పడినట్లు చెప్పుకొచ్చారు. తన తండ్రిని ఆ పరిస్థితుల్లో చూసి తీవ్ర భయాందోళనకు గురయ్యానని వాపోయారు. నిరసనల సమయంలో గుంపులో కొందరు అసాంఘిక శక్తులు కలిసిపోయి యూకుమ్మడిగా రాళ్ల దాడికి దిగారని తన తండ్రి చెప్పినట్లు కుమారుడు వివరించారు. పోలీసులు స్పందించే
అవకాశం లేకుండా వరుస దాడులు జరిగాయని కుటుంబ సభ్యులు ఆరోపించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది.. నిరసనకారుల దాడులకు గురయ్యారని, గాయపడిన వారికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ప్రజల రక్షణ కోసం పనిచేసే పోలీసులపై దాడులను సహించరాదని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నేను దిల్లీ యూనివర్సిటీలో చదువుతున్నా. మా నాన్న 15 ఏళ్ల పాటు నేవీలో మెరైన్ కమాండోగా సేవలందించారు. ఇప్పుడు దిల్లీ పోలీసు విభాగంలో సబ్ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. విద్యార్థుల ఆందోళనల సమయంలో నాన్న ప్రధాన వేదిక అయిన జంతర్ మంతర్ వద్ద విధులు నిర్వహించారు. ప్రతి రాత్రి ఇంటికి వచ్చిన తర్వాత.. నిరసనల గురించి మాకు చెప్పేవారు. విద్యార్థుల ముసుగులో కొంతమంది సంఘ విద్రోహ శక్తులు ఆందోళనల్లో చేరారని అన్నారు. ఆందోళనల సమయంలో మా నాన్నను కొంతమంది లాగి.. మ క దాడికి యత్నించారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆయనను ఆసుపత్రికి తరలించారు. దాదాపు నాలుగు గంటల పాటు నాన్న స్పృహలో లేరు. ఇంటికి తీసుకొచ్చేటప్పుడు ఆయనయూనిఫామ్ అంతా రక్తంతో తడిసిపోయింది. అలాంటి రోజు మా జీవితంలో ఎన్నడూ చూడలేదు. ఈ ఘటన తర్వాత నేను సోషల్ మీడియా తెరవగా.. మా నాన్ననే నేరస్థుడిగా నిందిస్తున్నారు. ఆయనపై దాడి చేసిన




వారే.. న్యాయం కావాలంటూ సుప్రీంకోర్టు ను ఆశ్రయించారు. అప్పుడే నిర్ణయించుకున్నా.. మాకూ న్యాయం జరగాల్సిందే. అందుకే గాయపడిన పోలీసుల కుటుంబాలతో కలిసి సుప్రీంలో పిటిషన్ వేశాం అని ఓ ఎస్సై కుమార్తె మీడియా ముందు తన ఆవేదనను పంచుకున్నారు. నా భర్త దిల్లీ పోలీసు విభాగంలో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్. 33 ఏళ్లుగా పోలీసు శాఖలో ఉన్నారు. ఆందోళనల సమయంలో ఆయనపై కొంతమంది దాడికి పాల్పడ్డారు. రాళ్లు, చెప్పులు.. ఏది దొరికితే దాంతో కొట్టారని ఆయన చెప్పారు. రాళ్ల దాడికి ఆయన పెట్టుకున్న హెల్మెట్ విరిగిపోయింది. ఈ నిరసనల తర్వాత ఎక్కడ చూసినా.. ఆందోళనకారులను పోలీసులు కొట్టారనే వార్తలే కన్పిస్తున్నాయి. కానీ, నాణెళినికి మరోవైపు కూడా ఉంది. దాన్ని ఎవరూ పట్టించుకోవట్లేదు. ప్రజల కోసం సేవలందిస్తున్న వారి ఆవేదనను దేశమంతా వినాలని ఓ అసిస్టెంట్ ఎస్సై భార్య సీమా భావోద్వేగానికి గురయ్యారు. మా తాత బీఎస్ఎఫ్‌లో పనిచేశారు. 1971 యుద్ధంలో పాల్గొన్నారు. ఆయన స్ఫూర్తితోనే నాన్న పోలీసు శాఖలో చేరి అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఆందోళనల సమయంలో బారికేడ్ల వద్ద విధులు నిర్వహిం చారు. ఉన్నట్టుండి తమపై ఆందోళనకారులు రాళ్లు విసిరారని నాన్న చెప్పారు. సీనియర్ అధికారులను రక్షించే క్రమంలో ఆయన తలకు తీవ్ర గాయమైంది. నాలుగు కుట్లు పడ్డాయ్. నేనూ విద్యార్థినే. విద్యార్థుల పట్ల నాన్న ఎప్పుడూ దురుసుగా ప్రవర్తించరు. ఈ నిరసనల్లో రౌడీలు, సంఘ విద్రోహ శక్తులు ఉన్నారని మరో పోలీసు కుమారుడు మీడియాకు తెలిపారు.

# నేటినుంచి తల్లిపాల వారోత్సవాలు

## తల్లిపాల శ్రేష్ఠతపై అవగాహన

కర్నూలు :
శిశువుల ఆరోగ్యవంతమైన ఎదుగుదల, సంపూర్ణ పోషణకు తల్లిపాలే అత్యుత్తమ ఆహారమనే సందేశాన్ని ప్రతి కుటుంబానికి చేరవేసే లక్ష్యంతో ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను కర్నూలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను వేదికగా చేసుకుని గర్భిణులు, బాలింతలు, కుటుంబ సభ్యుల్లో తల్లిపాల ప్రాధాన్యతపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించనున్నట్లు జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ,సాధికారత అధికారి ప్రగడ విజయ తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి ప్రగడ విజయ వెల్లడించారు. ప్రసవం జరిగిన మొదటి గంటలోనే శిశువుకు తల్లిపాలు పట్టించడం, మొదటి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం, అనంతరం తగిన అనుబంధ ఆహారంతో పాటు రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించడం ద్వారా శిశువులు ఆరోగ్యంగా ఎదుగుతారని ఆమె వివరించారు. వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు కౌన్సెలింగ్, గ్రామ సభలు, అవగాహన ర్యాలీలు, గృహ సందర్శనలు, ఐఈసీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తల్లిపాల ప్రాధాన్యత, శిశు పోషణ, తల్లి ఆరోగ్యం, కుటుంబ సభ్యుల సహకారం వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

# తల్లికి మించిన దైవం లేదు... అమ్మ పాలకు మించిన అమృతం లేదు

"తల్లికి మించిన దైవం లేదు. అమ్మ పాలకు మించిన అమృతం లేదు." నవమాసాలు గర్భంలో ఉండి, అమ్మ నుండి అందుకున్న తొలి వరం కమ్మనైన క్షీరం. ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుంచి 7 వరకు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ, యునిసెఫ్, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖలు కూడా శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లిపాలే అత్యుత్తమ ఆహారమని స్పష్టం చేస్తున్నాయి.

తల్లి ఇచ్చే తొలి బహుమతి:
"ఆరోగ్యంగా ఉంటే అడవిలోనైనా ఆనందంగా బ్రతికేవచ్చు" అన్నట్లు తల్లి పాలు తాగడం నుండే బిడ్డ ఆరోగ్యం ఆరంభం అవుతుంది. తల్లి పాలివ్వడం అనేది తనకు, తన బిడ్డకు, ప్రపంచానికి తల్లి నుండి లభించే తొలి బహుమతి. ఇది ఎల్లప్పుడూ అందరికీ సులభం కానప్పటికీ ఇది ఎల్లప్పుడూ విలువైనదే. తల్లిపాలు శిశువుకు ప్రకృతి ఇచ్చే సహజ సిద్ధమైన టీకా. ఇవి సహజమైన, పునరుత్పాదక ఆహారం. వ్యర్థాలు, కాలుష్యం లేని వనరు. బిడ్డకు ఈ పాలు ఎంతో శ్రేష్ఠమే కాక, పౌష్టికాహారం కూడా. శిశువుకు తల్లి పాలకు మించిన ఆహారం లేదు, ఉండదు, ఉండబోదు కూడా. ఇవి ప్రోటీన్లు, విటమిన్లు, పిండి పదార్థాలు, కాల్షియం, పొటాషియం, ఖనిజాలు, సూక్ష్మపోషకాలు అవసరమైన మేరకు పుష్కలంగా ఉండటం వలన పిల్లలు తగినంత బరువు పెరుగుతారు. వీటిలో శక్తివంతమైన ప్రతిరోధకాలు ఉండటం వల్ల అంటువ్యాధులు, వైరల్ ఇన్ఫెక్షన్లు, అలర్జీలు, ఆస్తమా, చెవి సంబంధిత వ్యాధులు, సెప్సిస్, న్యుమోనియా, డయేరియాల నుండి శిశువును కాపాడతాయి. ఇందులో ఉండే ఫ్యాటీ యాసిడ్స్ బిడ్డ మెదడు పెరుగుదలకు దోహదం చేయడం వలన తెలివితేటలు పెరుగుతాయి. అంతేకాదు, అటెన్షన్ డెఫిసిట్ హైపర్‌యాక్టివిటీ డిజార్డర్‌ని అభివృద్ధి చేసే అవకాశాలను తగ్గించడమే కాక నరాల అభివృద్ధిపై సానుకూల ప్రభావాన్ని చూపుతాయి. తల్లిపాలు తేలికగా జీర్ణమవడం వలన మలబద్ధకం సమస్యలు రాకుండా కాపాడతాయి. భవిష్యత్తులో స్థూలకాయం, అధిక రక్తపోటు, మధుమేహ వ్యాధి రాకుండా ఇవి ఒక రక్షణ కవచంలా పనిచేస్తాయి.

తొలి గంటే కీలకం:
బిడ్డ పుట్టిన తొలి గంటలోనే తల్లిపాలను ప్రారంభించాలి. మొదటి గంటలో వచ్చే కొలొస్ట్రమ్ శిశువుకు తొలి టీకాలా పనిచేసి వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. జీవితంలోని తొలి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. ఈ కాలంలో శిశువుకు అవసరమైన పోషకాలు, శక్తి, నీరు అన్నీ తల్లిపాల ద్వారానే అందుతాయి. అందువల్ల వేడి వాతావరణంలోనూ ఆరు నెలల లోపు పిల్లలకు అదనంగా నీరు అవసరం లేదు. ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు వయస్సుకు తగిన పరిపూర్ణ ఆహారాన్ని ప్రారంభించాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించినట్లుగా కనీసం రెండేళ్ల వయస్సు వరకు లేదా వీలైనంత కాలం తల్లిపాలను కొనసాగించడం మంచిది. అవసరమైతే వైద్యుల సలహా మేరకు విటమిన్లు, మినరల్స్ ఇవ్వవచ్చు. తల్లికి, శిశువుకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకపోతే తల్లి మళ్లీ గర్భవతిగా ఉన్నా కూడా పాలివ్వడం కొనసాగించవచ్చు.

అమ్మతనానికి మించిన అందం ఉందా?
మన దేశంలో కొంత మంది తల్లులు బిడ్డకు పాలు పెట్టడం వలన తమ అందం పోతుందని పాలివ్వరు. బిడ్డకు బయట నుండి డబ్బా పాలు అందిస్తారు. ఇది చాలా తప్పు. ప్రకృతిలో ఏ జంతువు ఇలా ఆలోచించదు. అమ్మతనానికి మించిన అందం ఈ ప్రపంచంలో లేదని తెలుసుకోవాలి. పాలివ్వడం వలన అందం ఏమీ తరగదు, ఇంకా పెరుగుతుంది.
బిడ్డకు పాలివ్వడం వలన తల్లికి కూడా లాభాలున్నాయి. ప్రసవంలో తల్లి బరువు ఎక్కువ పెరుగుతుంది. పాలివ్వడం వలన బరువు తగ్గుతారు. రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్, రక్తపోటు, టైప్ 2 మధుమేహం వంటి రోగాలు భవిష్యత్తులో రాకుండా అడ్డుకుంటాయి.

ప్రత్యామ్నాయం లేదు!
ప్రకృతి ప్రసాదించిన గాలినే పీల్చుతాం. ప్రకృతి అందించిన నీటినే త్రాగుతాం. వీటికి ప్రత్యామ్నాయంగా ఇంకేమైనా తీసుకోగలమా? అలానే తల్లి పాలకు కూడా ఇంకో ప్రత్యామ్నాయం లేదు. విదేశాల నుండి తీసుకొచ్చిన పాల పొడులు కూడా అమ్మ పాలకు మించిపోవు. తల్లులందరూ బాగా ఆలోచించాలి. పిల్లలకు పెద్దయిన తరువాత ఆస్తులు, అంతస్తులు, డబ్బు ఇవ్వాలనుకుంటారు. కానీ వాటి కంటే పిల్లలకు ఇచ్చే మొదటి ఆస్తి తల్లిపాలే అన్న విషయం గుర్తెరగాలి. కొన్ని పరిస్థితులలో, అనగా ఉద్యోగరీత్యా బయట పనులు చేయడం వలన తల్లులు తమ శిశువుకు పాలు అందివ్వలేరు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వారికి ప్రసవానంతర సెలవులు ఇస్తున్నారు. అలానే ప్రైవేటు రంగంలో కూడా కనీసం ఆరు మాసాలు వేతనంతో కూడిన సెలవివ్వాలి. పాలిచ్చే అమ్మ పొలం పనులకు, కూలీ పనులకు ఆ ఆరు మాసాలు వెళ్లకుండా ఇంటిలోని యజమానులు, కుటుంబసభ్యులు సహకరించాలి.

అపోహలను వీడాలి:
తల్లిపాలపై సమాజంలో ఇంకా అనేక అపోహలు ఉన్నాయి. పాలు తాగిన తర్వాత కొద్దిగా పాలు బయటకు రావడం (పొసెట్టింగ్) సహజమే, అది వాంతి కాదు. ఆరు నెలల లోపు పిల్లలకు అదనంగా నీరు అవసరం లేదు. విరోచనాలు వచ్చినా వైద్యుల సలహా లేకుండా తల్లిపాలను ఆప కూడదు. సిజేరియన్ ప్రసవం జరిగినా తల్లి ఆరోగ్యం అనుకూలంగా ఉంటే వీలైనంత త్వరగా పాలివ్వాలి. వైద్యపరంగా అవసరమైతే తప్ప పాల పొడికి బదులు తల్లిపాలకే ప్రాధాన్యం ఇవ్వాలి. సాధారణ పరిశుభ్రత పాటిస్తే సరిపోతుంది; ప్రతిసారీ సబ్బుతో రొమ్మును కడగాల్సిన అవసరం లేదు.

అవగాహన అవసరం:
ప్రసూతి ప్రయోజన చట్టం–2017, శిశు ఆహార చట్టం–1992 (2003 సవరణలతో), జాతీయ ఆహార భద్రతా చట్టం–2013 పాలిచ్చే తల్లులు, శిశువుల హక్కులకు రక్షణ కల్పిస్తున్నాయి. ఈ చట్టాలపై మహిళలకు, ముఖ్యంగా ఉద్యోగినులకు విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, ఆరోగ్య కేంద్రాలు, కార్యాలయాల్లో అందుబాటులో ఉన్న ప్రసూతి ప్రయోజనాలు, ఇతర సహాయ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలి. ఈ దిశగా సమాజంలోని ప్రతి ఒక్కరూ అవగాహన పెంపులో భాగస్వాములు కావాలి.

**కింజరాపు అమరావతి**
kinjarapuamaravathi588@gmail.com



# భారీ వర్షాలతో... అప్రమత్తతే ప్రాణరక్ష!

## మూడు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు... ప్రజల ఆరోగ్యంపై ముప్పు,

## అప్రమత్తతతోనే సురక్షిత జీవనం



తెలంగాణ రాష్ట్రాన్ని గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. అనేక జిల్లాల్లో వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. రహదారులు జలమయమవడంతో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొన్ని ప్రాంతాల్లో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి కూడా భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. వాతావరణ శాఖ మరో 24 గంటల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. భారీ వర్షాలు కేవలం వరదలనే కాదు... అంటువ్యాధులు, విద్యుత్ ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, గోడలు కూలిపోవడం, విషజంతువుల బెడద వంటి అనేక ముప్పులను వెంట తెస్తాయి. అందువల్ల ప్రభుత్వం, వైద్యాధికారులు, విపత్తు నిర్వహణ శాఖ జారీ చేసే సూచనలను ప్రజలు తప్పనిసరిగా పాటించాలి.

### అత్యవసరం లేకుంటే ఇంట్లోనే ఉండండి

వర్షం తీవ్రంగా కురుస్తున్న సమయంలో అత్యవసర పరిస్థితి తప్ప బయటకు వెళ్లకుండా ఉండటమే మంచిది. పిల్లలు, వృద్ధులు, గర్భిణులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు ఇంట్లోనే ఉండేలా కుటుంబ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలి. వరద ప్రవాహాలు, వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయరాదు. సెల్ఫీలు, వీడియోల కోసం ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లడం ప్రాణాంతకం.

### లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి

చెరువులు, కాలువలు, వాగుల సమీపంలో నివసించే వారు అధికారులు ఇచ్చే హెచ్చరికలను వెంటనే పాటించాలి. అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలి. ఇంట్లో తాగునీరు, పొడి ఆహారం, అవసరమైన మందులు, టార్చిలైట్, అదనపు బ్యాటరీలు, మొబైల్ పవర్‌బ్యాంక్, ముఖ్యమైన పత్రాలను వాటర్‌ప్రూఫ్ కవర్లలో భద్రపరచుకోవాలి.

### విద్యుత్ ప్రమాదాలకు దూరంగా ఉండండి

తెగిపడిన విద్యుత్ తీగలు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల సమీపానికి వెళ్లకూడదు. ఇంట్లోకి వరద నీరు చేరితే వీలైనంత త్వరగా మెయిన్ విద్యుత్ స్విచ్‌ను ఆఫ్ చేయాలి. నీటితో నిండిన రోడ్లలో విద్యుత్ లీకేజీ ఉండే అవకాశం ఉన్నందున అలాంటి ప్రాంతాల్లో నడవకూడదు. సమస్యలు కనిపిస్తే వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి.

### బలహీనమైన చెట్లు, పాత గోడల వద్ద నిలవొద్దు

బలమైన గాలులతో చెట్లు విరిగిపడే ప్రమాదం ఉంది. శిథిలావస్థలో ఉన్న గోడలు, పాత భవనాలు ఎప్పుడైనా కూలిపోయే అవకాశం ఉంది. అలాంటి ప్రాంతాల్లో నిలబడకూడదు. వాహనాలను కూడా చెట్ల కింద లేదా బలహీనమైన గోడల పక్కన నిలిపి వేయకూడదు.

### వర్షాకాల వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

భారీ వర్షాల తర్వాత డెంగీ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, టైఫాయిడ్, కలరా, విరేచనాలు వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. రెండు రోజులకుపైగా జ్వరం, తీవ్రమైన తలనొప్పి, వాంతులు, శరీర నొప్పులు, బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలి. స్వయంగా మందులు వాడకుండా వైద్యుల సలహా తీసుకోవాలి.

### కాచిన వేడి నీళ్లు, పరిశుభ్రమైన ఆహారమే రక్షణ

తాగునీటిని తప్పనిసరిగా కాచి చల్లార్చిన తర్వాత మాత్రమే ఉపయోగించాలి. బయట విక్రయించే ఆహారం తినకుండా ఇంట్లో తాజాగా వండిన వేడి ఆహారానికే ప్రాధాన్యం ఇవ్వాలి. పండ్లు, కూరగాయలను శుభ్రంగా కడిగి వాడాలి. చేతులను తరచూ సబ్బుతో కడుక్కోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చు. శిశువులకు తయారు చేసే ఆహారం, పాలు కూడా పరిశుభ్రమైన నీటితోనే సిద్ధం చేయాలి.

### దోమలు, విషజంతువుల పట్ల జాగ్రత్త

ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూడాలి. కూలర్లు, పాత టైర్లు, కుండీలు, ఖాళీ డబ్బాల్లో నిల్వ నీటిని తొలగించాలి. దోమతెరలు, దోమల నివారణ పరికరాలు ఉపయోగించాలి. భారీ వర్షాల సమయంలో పాములు, తేళ్లు వంటి విషజంతువులు ఇళ్లలోకి వచ్చే అవకాశం ఉంటుంది. ఇంటి మూలలు, నిల్వ గదులు, నీరు చేరిన ప్రదేశాల్లో జాగ్రత్తగా ఉండాలి. పాము లేదా తేలు కాటు పడితే మంత్రాలు, మూఢనమ్మకాలను ఆశ్రయించకుండా వెంటనే సమీప ఆసుపత్రికి వెళ్లాలి.

### అధికారుల సూచనలను పాటించడం అందరి బాధ్యత

భారత వాతావరణ శాఖ, జిల్లా యంత్రాంగం, రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, ఆరోగ్య శాఖలు జారీ చేసే హెచ్చరికలను నిర్లక్ష్యం చేయకూడదు. సోషల్ మీడియాలో వచ్చే నిర్ధారణ లేని సమాచారాన్ని నమ్మరాదు. అత్యవసర పరిస్థితుల్లో హెల్ప్‌లైన్ నంబర్లకు వెంటనే సమాచారం ఇవ్వాలి. మురుగు నీరు నిల్వ కాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత.

# ఇది కప్పు తిన్నా చాలు.. దెబ్బకు షుగర్ పరార్..



ఓట్స్ ను తక్కువగా చూడకండి. మన ఆరోగ్యానికి ఎంత మంచివో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.. దీనిలో బీటా-గ్లూకాన్ అనే ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది మీరు బ్రేక్ ఫాస్ట్ గా కూడా తీసుకోవచ్చు. ఇంకా ఈ ఫుడ్ నెమ్మదిగా జీర్ణం చేసి రక్తంలో షుగర్ పెరగకుండా ఇది సహాయపడుతుంది. ఎలా తీసుకోవాలో ఇక్కడ చూద్దాం.. మీరు రోజులో ఒక కప్పు తిన్నా చాలు.. 3శరీరంలో కొత్త మార్పులు వస్తాయి. అయితే, ఉదయం లేదా సాయత్రం తీసుకున్నా సరిపోతోంది. రోజులో రెండు కప్పుల మించి వీటిని తీసుకోకండి. మీరు ఎంత తినాలకుంటే అంత వరకే దీనిని తినండి. ఇతర అనారోగ్య సమస్యలు ఉంటే దీనిని మితంగానే దీనిని తీసుకోవాలి. షుగర్ ఉన్నవాళ్లు ఎలా తీసుకోవాలి: ఒక గ్లాస్ పాలు తీసుకుని దానిలో వీటిని ఉడికించి తీసుకోవాలి. ఆ తరువాత దీనిలో పంచదార వేయొద్దు. వాటికీ బదులు దాల్చినచెక్క పొడి, డ్రైఫ్రూట్స్, ఇంకా వేరే గింజలు వేసి మంచిగా మిక్స్ అయ్యేలా దీనిని కలుపుకోవాలి. ఒకసారి టేస్ట్ చేస్తే ఎంతో రుచిగా ఉంటుంది. ఈ ఓట్స్ వల్ల ప్రయోజనాలు ఇవే.. రక్తంలో చక్కెర నియంత్రణకు ఇది హెల్ప్ చేస్తుంది. ఇది తింటే ఎక్కువ సేపు ఆకలి కానివ్వకుండా చేస్తుంది. అలాగే,



బాడీలో ఉన్న అవసరం లేని కొలెస్ట్రాల్ ను కూడా ఇది తగ్గిస్తుంది. అధిక బరువును తగ్గించడంలో ఇది కీలక పాత్ర వహిస్తుంది. జీర్ణక్రియ పనితీరుకు కూడా మెరుగుపరుస్తుంది.

## వర్షాకాలంలో చెరకు రసం
# తాగుతున్నారా?
### అయితే ఈ విషయాలు ఖచ్చితంగా తెలుసుకోవాల్సిందే!



వర్షాకాలంలో దాహం తీర్చుకోవడానికి చల్లని చెరకు రసం తాగడం చాలామందికి ఇష్టం. చెరకు రసంలో విటమిన్స్, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండి శరీరానికి తక్షణ శక్తిని ఇస్తాయి. అయితే, వర్షాకాలంలో రోడ్డుపక్కన అమ్మే చెరకు రసం తాగడం వల్ల అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ఈ సీజన్లలో ఈగలు, బ్యాక్టీరియా, ఈగలతో కూడిన పరిశుభ్రత లేని వాతావరణం వల్ల కలరా, టైఫాయిడ్, విరేచనాలు వంటి ఇన్ఫెక్షన్లు త్వరగా వ్యాపిస్తాయి.

**ఇన్ఫెక్షన్ల ప్రమాదం:**

వర్షాకాలంలో వాతావరణం బ్యాక్టీరియా, వైరస్‌లు వ్యాప్తి చెందడానికి అనుకూలంగా ఉంటుంది. ఈ సమయంలో వీధుల పక్కన ఈగలు ముసిరిన లేదా పరిశుభ్రత లేని ప్రదేశాల్లో తయారుచేసే చెరకు రసం తాగడం వల్ల కలరా, టైఫాయిడ్, కామెర్లు, డయేరియా వంటి తీవ్రమైన జీర్ణకోశ సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

**ఐస్ వాడకం వల్ల ప్రమాదం:**

చెరకు రసంలో కలిపే ఐస్ పరిశుభ్రమైన నీటితో తయారు చేయకపోతే, అందులోని బ్యాక్టీరియా వల్ల గొంతు నొప్పులు, జలుబు, ఇన్ఫెక్షన్లు వస్తాయి. చెరకు రసం తీసే యంత్రాలు, ఉపయోగించే గ్లాసులు సరిగ్గా కడగకపోతే, వాటిపై పేరుకుపోయే మురికి వల్ల వర్షాకాలంలో రోగనిరోధక శక్తి తగ్గి త్వరగా జబ్బుల పడతారు.

**ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి?**

వర్షాకాలంలో రోడ్డు పక్కన





కాకుండా, అత్యంత పరిశుభ్రంగా ఉండే ప్రదేశాల్లో ఫ్రెష్‌గా తీసిన చెరకు రసాన్ని మాత్రమే ఎంచుకోవాలి. చెరకు రసంలో ఐస్ వేయకుండా తాగడం చాలా మంచిది. చెరకు రసం తీసిన కొన్ని నిమిషాల్లోనే తాగేయాలి. ఎక్కువ సేపు నిల్వ ఉంచితే అది ఆక్సీకరణం చెంది విషపూరితంగా మారే ప్రమాదం ఉంది.

మధుమేహం ఉన్నవారు లేదా జీర్ణక్రియ సమస్యలు ఉన్నవారు ఈ సీజన్‌లో చెరకు రసానికి దూరంగా ఉండటం లేదా వైద్యుల సలహాతో మితంగా తీసుకోవడం శ్రేయస్కరం. వర్షాకాలంలో చెరకు రసం పోషకాలను ఇచ్చే మంచి పానీయమే అయినప్పటికీ, దానిని తయారుచేసే విధానం, పరిశుభ్రతపైనే మీ ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. పరిశుభ్రమైన రసాన్ని మాత్రమే తాగుతూ ఈ సీజన్‌లో ఆరోగ్యంగా ఉండండి.



## పిచ్చి చెట్టు అనుకుంటే
# మీరు తిక్కలోళ్లే..
### ఆర్థరైటిస్ నొప్పులను అంతం చేసే మొనగాడు మూలిక

ప్రకృతిలో ఎన్నో రకాల ఔషధ మొక్కలు దాగున్నాయి.. అవి సహజ ఔషధాలుగా పనిచేయడంతోపాటు ఆరోగ్యాన్ని కాపాడటంలో సహాయపడతాయి. కొన్ని వందల సంవత్సరాల నుంచి మన ఆయుర్వేదంలో ఎన్నో రకాల మొక్కలను పలు రకాల చికిత్సలకు మెడిసిన్‌గా వాడుతున్నారు. అయితే.. మనకు తెలిసిన ఆయుర్వేద మూలికలు చాలానే ఉన్నప్పటికీ, అద్భుతమైన ఔషధ గుణాలు ఉండి చాలామందికి తెలియని మూలికల్లో 'గంభారి' ఒకటి.




దీనిని సాధారణంగా గుమ్మడి టేకు లేదా 'చందహర చెట్టు' అని కూడా పిలుస్తారు. దీని శాస్త్రీయ నామం (గ్మెలినా అర్బోరియా).. ఈ చెట్టు హిమాలయాలు, నీలగిరి కొండలతో పాటు భారతదేశంలోని తూర్పు, పశ్చిమ తీర ప్రాంతాల్లో ఎక్కువగా పెరుగుతుంది. ఆయుర్వేదంలో ప్రసిద్ధి చెందిన 'దశమూల చూర్ణం'లో ఉపయోగించే ముఖ్యమైన మూలికల్లో ఇది ఒకటి.. ఇది ఆర్థరైటిస్ నొప్పులకు అద్భుతమైన ఆయుర్వేద మూలిక అని నిపుణులు చెబుతున్నారు.

ఆయుర్వేద నిపుణుల ఆధారంగా, గంభారి మొక్క వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, ఆర్థరైటిస్ నొప్పులను తగ్గించడంలో దీని పాత్ర, దీనిని ఎలా ఉపయోగించాలో వివరంగా తెలుసుకుందాం..

**గుమ్మడి టేకుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు:**

ఆర్థరైటిస్ (కీళ్ల నొప్పుల) నివారణ: గంభారీలో అనాల్జేసిక్ (నొప్పి నివారిణి), యాంటీ ఇన్ఫ్లమేటరీ (వాపులను తగ్గించే) గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ వల్ల వచ్చే వాపులు, నొప్పులను సమర్థవంతంగా తగ్గిస్తాయి.

వాత దోష సమతుల్యత: ఆయుర్వేదం ప్రకారం శరీరంలో 'వాతం' అసమతుల్యత వల్ల కీళ్ల నొప్పులు వస్తాయి. గంభారి శరీరంలోని వాతాన్ని సమతుల్యం చేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది.

జీర్ణ సమస్యల నివారణ: ఈ మూలికలో ఉన్న లాక్సేటివ్ గుణాలు రకరకాల జీర్ణ సంబంధిత సమస్యలను నివారించి, జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి.

**గంభారీని ఎలా ఉపయోగించాలి?**

గంభారీని ఆరోగ్య ఆయుర్వేద నిపుణుల ప్రకారం.. శరీరానికి అంతర్గతంగా (నోటి ద్వారా తీసుకోవడం), బాహ్యంగా (పైపూతగా) కూడా ఉపయోగించవచ్చు:

ఆకుల వినియోగం: గంభారి (గుమ్మడి టేకు) ఆకులను కషాయంగా లేదా నేరుగా తీసుకోవడం, లేదా ఆకుల పేస్ట్‌ను నొప్పులు ఉన్నచోట పైపూతగా రాయడం వల్ల ఆర్థరైటిస్ నొప్పుల నుండి ఉపశమనం లభిస్తుంది.

పొడి రూపంలో: ప్రస్తుతం మార్కెట్‌లో గంభారి చూర్ణం/పొడి లభిస్తోంది.

మోతాదు: 2 నుండి 3 గ్రాముల గంభారి పొడిని గోరువెచ్చని నీటిలో కలిపి రోజుకు 1 లేదా 2 సార్లు తీసుకోవచ్చు.

ఈ చూర్ణాన్ని తప్పనిసరిగా భోజనం చేసిన తర్వాతే తీసుకోవాలి.

**జాగ్రత్తలు:**


అధిక మోతాదు ప్రమాదకరం: గంభారీని పరిమితికి మించి ఎక్కువ మోతాదులో తీసుకుంటే సైడ్ ఎఫెక్ట్స్ (దుష్ప్రభావాలు) వచ్చే అవకాశం ఉంది.

వైద్యుని సలహా తప్పనిసరి: దీనిని వాడటం ప్రారంభించే ముందు ఒక అర్హత కలిగిన ఆయుర్వేద వైద్యుడిని (ఙశీఛ్షిశీ) సంప్రదించి, మీ శరీర తత్వానికి తగిన మోతాదును తెలుసుకోవడం శ్రేయస్కరం.

ప్రకృతి మనకు ప్రసాదించిన అద్భుతమైన ఆయుర్వేద మూలికల్లో గంభారి ఒకటి. సరైన మోతాదులో, నిపుణుల సలహాతో దీనిని ఉపయోగిస్తే కీళ్ల నొప్పుల నుండి సహజంగా ఉపశమనం పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.



## మూడో రోజూ లాభాలతో
# ముగిసిన సూచీలు




**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, క్రూడా యిల్ ధరలు తగ్గుముఖం పట్టడంతో వరుసగా మూడో రోజూ రాణించాయి. ముఖ్యంగా ఆటో, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. సెన్సెక్స్ 166 పాయింట్లు లాభపడగా.. నిఫ్టీ 24,300 ఎగువన స్థిరపడింది.

సెన్సెక్స్ ఉదయం 77,998.66 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 77,928.15) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. ఆరంభంలో కాసేపు నష్టాల్లోకి జారుకున్న సూచీ.. తర్వాత మళ్లీ లాభాల్లోకి వచ్చింది. ఇంట్రాడేలో 78,272.25 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 166.49 పాయింట్ల లాభంతో 78,094.64 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 66.45 పాయింట్ల నష్టంతో 24,383.60 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.41గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్ లాభాల్లో ముగిశాయి. టీసీఎస్, ఎటర్నల్, ఇన్ఫోసిస్, ఐటీసీ, టెక్ మహీంద్రా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 87 డాలర్ల వద్ద కొనసాగుతుం డగా.. బంగారం ఔన్సు 4055 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.




## ఫ్లిప్‌కార్ట్ వినియోగదారులకు
# నెట్‌ఫ్లిక్స్ మొబైల్ ప్లాన్ ఫ్రీ!




ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్.. ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్‌తో జట్టు కట్టింది. తన ప్లస్ లాయల్టీ మెంబర్లకు నెట్‌ఫ్లిక్స్ మొబైల్‌ప్లాన్‌ను ఉచితంగా అందించనుంది. నెలవారీ షాపింగ్ ఆధారంగా ఈ రివార్డును ఇవ్వనుంది. ఆగస్టు 1 నుంచి కొత్త రివార్డు ప్రోగ్రామ్‌ను ప్రారంభించనుంది. ఒక క్యాలెండర్ నెలలో నాలుగు సార్లు రూ.299, లేదా అంతకంటే ఎక్కువ మొత్తం షాపింగ్ చేసిన వినియోగదారులకు ఈ మొబైల్ ప్లాన్ ఉచితంగా లభిస్తుంది. ఫ్లిప్‌కార్ట్, ఫ్లిప్‌కార్ట్ గ్రాసరీ, ఫ్లిప్‌కార్ట్ మినిట్స్‌లో ఆర్డర్లకు ఇది వర్తిస్తుంది. నాలుగో ఆర్డర్ పూర్తయిన నాటి నుంచి 30 రోజుల పాటు మొబైల్ ప్లాన్ చెల్లుబాటు అవుతుంది.

**వన్‌ప్లస్ నుంచి ఎంట్రీ లెవల్ స్మార్ట్‌ఫోన్.. ఫీచర్లు ఇవే**

ఆ తదుపరి నెల కూడా నిర్ణీత ఆర్డర్ల విలువ దాటగానే నెట్‌ఫ్లిక్స్ మొబైల్ ప్లాన్‌ను అన్‌లాక్ చేయొచ్చు. ప్రతి నెలా 4 ఆర్డర్లు పూర్తి చేయడం ద్వారా ఈ ప్రయోజనాన్ని ఉచితంగా కొనసాగించొచ్చు. ఫ్లిప్‌కార్ట్ ప్లస్ సభ్యులు కానివారూ ఈ ప్రయోజనాన్ని పొందొచ్చు. ఇందుకోసం 12 నెలల వ్యవధిలో 15 ఆర్డర్లు పూర్తి చేయాల్సి ఉంటుంది. అప్పుడే ప్లస్ మెంబర్‌షిప్‌కి అర్హత సాధిస్తారు. అయితే, మొబైల్ ప్లాన్‌లో ఒక మొబైల్/టాబ్లెట్‌లో ఏదో ఒకదాంట్లో మాత్రమే చూసేందుకు వీలవుతుంది. టీవీ లేదా ఇతర ప్లాన్‌లకు అప్‌గ్రేడ్ చేయడానికి కుదరదు. నెలలో4 ఆర్డర్లు పూర్తయ్యాక ఫ్లిప్‌కార్ట్ యాప్‌లో My Accounts> Plus Page> Netflix Pageకి వెళ్లాలి. అక్కడ Claim Now పై క్లిక్ చేసి, మీ ఫోన్ నంబర్ లేదా ఇమెయిల్ ఐడీ ద్వారా లాగిన్ అయ్యి ఆఫర్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చు.

## కోస్పి దూకుడు.. శాంసంగ్,
# ఎస్‌కే హైనిక్స్ 23% జంప్

దక్షిణకొరియా సూచీ కోస్పి భారీగా పుంజుకొంది. వరుసగా మూడు రోజుల పాటు నష్టాలు చవిచూసిన సూచీ.. శుక్రవారం పైకెగిసింది. దాదాపు 18 శాతం మేర లాభపడింది. ఒక్కరోజులో ఈ స్థాయిలో లాభపడి సరికొత్త రికార్డు సృష్టించింది. దాదాపు 17.91 శాతం లాభంతో.. వెయ్యికి పైగా పాయింట్లు ఎగబాకి 6,595.45 వద్ద ట్రేడవుతోంది. దక్షిణకొరియాకు చెందిన ప్రధాన కంపెనీలైన ఎస్‌కే హైనిక్స్, శాంసంగ్ షేర్లు కూడా 23 శాతానికి పైగా రాణించడం గమనార్హం.

**కారణాలు ఇవీ..**

అమెరికా మార్కెట్లు నిన్న లాభాల్లో ముగియడం ఆసియా మార్కెట్లలో కొత్త ఉత్సాహం నింపింది. ముఖ్యంగా టెక్నాలజీ, చిప్ స్టాక్స్ రాణించడం కోస్పికి కలిసొచ్చింది. దీనికితోడు అమెజాన్ మెరుగైన త్రైమాసిక ఫలితాలు ప్రకటించడం ఆసియా మార్కెట్లలో పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీ కండక్టర్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కోస్పికి కలిసొచ్చింది. దక్షిణకొరియాకు




చెందిన ప్రధాన కంపెనీలైన ఎస్‌కే హైనిక్స్, శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ 23 శాతం చొప్పున రాణించాయి. తైవాన్ సెమీకండక్టర్ మానుఫ్యాక్చరింగ్ కంపెనీ కూడా 10 శాతానికి పైగా రాణించడంతో కోస్పి దూసుకెళ్లింది.

గత కొన్ని రోజులుగా కోస్పి దాదాపు 17 శాతానికి పైగా పతనమైంది. దీంతో కనిష్ఠాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు దిగడమూ దక్షిణ కొరియా సూచీ రాణించడానికి మరో ప్రధాన కారణమని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సైతం లాభాల్లో ట్రేడవుతున్నాయి. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి సెన్సెక్స్ 313 పాయింట్ల లాభంతో 78,241.25 వద్ద, 100 పాయింట్ల లాభంతో నిఫ్టీ 24,417 వద్ద కొనసాగుతోంది.

# మా ఏఐ మోడల్.. 3 కంపెనీలను హ్యాక్ చేసింది: ఆంథ్రోపిక్

క్లాడ్ చాట్‌బాట్ సృష్టికర్త, ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సంస్థ ఆంథ్రోపిక్ సంచలన విషయాన్ని బయటపెట్టింది. టెస్టింగ్ దశలో ఉన్న తమ ఏఐ మోడళ్లు పొరపాటున మూడు ఇతర కంపెనీల నెట్‌వర్క్‌లలోకి ప్రవేశించి హ్యాక్ చేశాయని ప్రకటించింది. తమ ఏఐ వ్యవస్థ ఇంకో ఏఐ కంపెనీ మోడల్‌ను హ్యాక్ చేసిందని చాట్‌జీపీటీ రూపకర్త ఓపెన్‌ఏఐ ఇటీవల వెల్లడించిన నేపథ్యంలో.. తాము కూడా అప్రమత్తమై సైబర్‌సెక్యూరిటీ సమీక్ష చేపట్టినట్లు తెలిపింది. రికార్డులు పరిశీలిస్తుండగా.. ఈ ఏడాది ప్రారంభంలో




హ్యాకింగ్ జరిగినట్లు గుర్తించామంది.

హ్యాకింగ్ వల్ల ప్రభావితమైన సంస్థలను తాము ఇప్పటికే సంప్రదించామని ఆంథ్రోపిక్ వెల్లడించింది. అయితే వాటి వివరాలు మాత్రం వెల్లడించలేదు. ఆయా సంస్థలు బలహీనమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించడం వల్ల వాటి మౌలిక సదుపాయాలను క్లాడ్ దెబ్బతీసిందని పేర్కొంది. ఇది దురుద్దేశంతో చేసిన పని కాదని.. ఒక మోడల్ సామర్థ్యం ఏమిటో తెలియాలంటే దానిని విడుదల చేయడానికి ముందు భద్రతా పరీక్షలు నిర్వహిస్తామని తెలిపింది. ఆ సమయంలో అనుకోకుండా ఈ సైబర్ భద్రత ఘటన చోటుచేసుకున్నట్లు వివరించింది. దీంతో అత్యాధునిక ఏఐ మోడళ్లతో సైబర్ భద్రతకు సవాళ్లు ఏర్పడవచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి

# పీఎం కిసాన్ పథకంపై కేంద్రం బిగ్ అప్డేట్..
### అప్పటివరకు కొనసాగింపు.. అకౌంట్లోకి ఎంతంటే..?

అకౌంట్లోకి దేశంలోని రైతులకు భారీ గుడ్ న్యూస్. పీఎం కిసాన్ పథకంపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన శుక్రవారం కేంద్ర మంత్రివర్గం సమావేశం జరిగింది.




ఈ సమావేశంలో రైతుల కోసం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకంపై కీలక నిర్ణయం తీసుకున్నారు. రైతులకు ప్రస్తుతం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకాన్ని పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2026-27 నుండి 2030-31 వరకు ఈ పథకం కొనసాగించాలని నిర్ణయించింది. ఈ పథకం కోసం మొత్తం రూ.3.15 లక్షల కోట్లు కేటాయించేందుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో పీఎం కిసాన్ పథకం 2031 వరకు యథావిధిగా కొనసాగనుంది.

**2019లో ప్రారంభమైన పథకం**

పీఎం కిసాన్ పథకాన్ని మోదీ ప్రభుత్వం ఫిబ్రవరి 2019లో ప్రారంభించింది. ఈ పథకం కింద అర్హులైన రైతులకు సంవత్సరానికి రూ.6 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోంది. మూడు విడతలుగా వీటిని నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేస్తున్నారు. ఆధార్ ధృవీకరణ, డిజిటల్ ధృవీకరణ, పటిష్టమైన డీబీటీ (ఐదీ) వ్యవస్థ ద్వారా ఈ పథకంలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా అమలు చేస్తున్నారు. రైతులు వ్యవసాయ పెట్టుబడులను పెంచుకోవడానికి, వారి జీవనోపాధిని బలోపేతం చేసుకోవడానికి ఈ ఆర్థిక సాయం ఉపయోగపడుతుంది. ఇప్పటివరకు ఈ పథకం కింద 23 విడతల ద్వారా రూ.4.47 లక్షల కోట్లకు పైగా నిధులను రైతులకు కేంద్ర అందించింది. ఇటీవల 23వ విడత కింద రూ.18,984 కోట్లకు పైగా విడుదల చేయగా. దీని ద్వారా 9.49 కోట్లకు పైగా రైతులు లబ్ధి పొందారు.

**మహిళా రైతులే ఎక్కువమంది..**

పీఎం కిసాన్ పథకం కింద మహిళా రైతులకు రూ.1.06 లక్షల కోట్లకు పైగా అందాయి. పీఎం కిసాన్ కింద లబ్ధి పొందుతున్నవారిలో దాదాపు ప్రతి నలుగురిలో ఒకరు మహిళా రైతు ఉన్నారు. పీఎం కిసాన్ కింద అందించిన సాయాన్ని రైతులు విత్తనాలు, ఎరువులు, నీటిపారుదల, వ్యవసాయ యంత్రాలు, ఇతర వ్యవసాయ అవసరాలకు వినియోగించుకోవచ్చు. 92 శాతం కంటే ఎక్కువ మంది లబ్ధిదారులు ప్రభుత్వం అందించే సొమ్మును వ్యవసాయ కార్యకలాపాలు, వ్యవసాయ పెట్టుబడి కోసం వినియోగించుకున్నట్లు తెలింది. సుమారు 85% మంది లబ్ధిదారులు తమ వ్యవసాయ ఆదాయం మెరుగుపడిందని, అనధికారిక రుణాలపై ఆధారపడటం తగ్గిందని ప్రభుత్వం చెబుతోంది. దేశంలో అమలవుతున్న సంక్షేమ పథకాల్లో అతిపెద్ద పథకంగా ఇది నిలిచింది. కాగా పీఎం కిసాన్ 24వ విడత సొమ్ము అక్టోబర్‌లో విడుదలయ్యే అవకాశముంది.



నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఉమ్మడి రంగారెడ్డి-హైదరాబాద్-మెదక్
శనివారం, తెలంగాణ
01 ఆగస్టు 2026
ninadam.in

## దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తా..

**కొలను హనుమంత రెడ్డి**



**కుత్బుల్లాపూర్, జులై 31 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట రాజీవ్ గృహకల్పలో శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం శ్రీ నల్ల పోచమ్మ దేవస్థానం అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించాలని కోరుతూ శుక్రవారం బాచుపల్లిలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించేందుకు తన వంతు సహకారం అందిస్తానని కొలన్ హన్మంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం రాజీవ్ గృహకల్పలో జరగనున్న బోనాల మహోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ప్రెసిడెంట్ పితాని శ్రీనివాస్ రావు, టెంపుల్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, కుమార్ రెడ్డి, రాంచందర్ నాయక్, రమణ, ప్రభాకర్ రెడ్డి, కూరగాయల శివ, వారికుప్పల దశరథ్, తోట బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ చీఫ్ విప్‌ను పరామర్శించిన టీపీసీసీ అధ్యక్షుడు



**వికారాబాద్, జూలై 31(నినాదం):** తెలంగాణ శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాతృమూర్తి పట్నం రుక్కమ్మ ఇటీవల పరమపదించిన నేపథ్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ శుక్రవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా దివంగత రుక్కమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం పట్నం మహేందర్ రెడ్డితో పాటు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాట్ చైర్మన్ శివసేన రెడ్డి, మాజీ టీపీసీసీ ఉపాధ్యక్షులు రమేష్ మహారాజ్, వికారాబాద్ జిల్లా ప్రెసిడెంట్ దారసింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ ప్రచార కో ఆర్డినేటర్ కరణం పురుషోత్తం రావు, భీమ్ భరత్, తదితరులు దివంగత రుక్కమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.

# సర్ పై మిశ్రమ స్పందన



**వికారాబాద్, జూలై 31(నినాదం ):** గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న సర్ ప్రక్రియ పై ప్రజలనుండి, ఆయా పార్టీల నుండి మిశ్రమ స్పందన లభిస్తుంది. ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టి సారించడంతో ఈ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతున్నది. దీంతో అధికార కాంగ్రెస్ పార్టీ, బీజేపీ, ఆయా పార్టీల నాయకుకు ఈ కార్యక్రమంలో పాల్గొని అధికారులకు సహకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర పార్టీ సూచనల మేరకు ప్రవాస్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వికారాబాద్ పట్టణంలో బీజేపీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు వివేకానంద రెడ్డి పాల్గొని అక్కడ గల, 136, 137, 164, 165, 166 బూత్ లలో సర్ గురంచి బీ ఎల్ వో, బీ ఎల్ ఏ లతో శక్తి కేంద్రల ఇంచార్జ్ మరియు బూత్ అధ్యక్షులు లతో కలిసి అక్కడ జరుగుతున్న సమాచారం సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బూత్‌కు చేరుకోవాలన్నారు. ప్రతి కార్యకర్తతో మాట్లాడాలని, ప్రజల సమస్యలు తెలుసుకోవాలని అన్నారు. కార్యకర్తలే పార్టీకి బలమని వారి సూచనలు, సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకుని వాటిని పార్టీ నాయకత్వానికి చేరవేయడం కూడా ఈ కార్యక్రమం లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమం లో పట్టణ పార్టీ అధ్యక్షులు యాస్కి శిరీష, కౌన్సిలర్ లావణ్యసురేంద్రబాబు, పోకల సతీష్, పట్టణ ప్రధాన కార్యదర్శి అమర్నాథ్, వెంకట్ పాల్గొన్నారు.

## నకిలీ ఎరువులు, నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి



**వికారాబాద్, జూలై 31(నినాదం):** రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ ప్రజా సంఘం జిల్లా కన్వీనర్ బుడగ జంగం వెంకటేష్ డిమాండ్ చేశారు. అన్నం పెట్టే రైతన్నను మోసం చేసి నకిలీ ఎరువులు, విత్తనాలు విక్రస్తున్న వ్యాపారులపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టిసారించి చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల యాలాల మండలం హాజీపూర్ గ్రామంలో నకిలీ ఎరువులు అమ్ముతూ పట్టుబడిన విషయం తెలిసిందేనని ఇలాంటి సంఘటనలు భవిష్యత్ లో జరగకుండా అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. తాండూరు ప్రాంతంలో విత్తనాలు, ఎరువుల దుకాణాలు వాడవాడలో వెలిశాయన్నారు. ఈ నేపథ్యంలో రైతన్నకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తే పంట సాగుతో దిగుబడులు అందరికి అన్నం పెట్టే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని కోరారు. కొందరు వ్యాపారులు తమ లాభాల కోసం నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు అమ్ముతున్న వారి పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి కట్టిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విదంగా కొందరు వ్యాపారులు అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. వాటిపై కూడా వ్యవసాయ ఉన్నతధికారులతో తనిఖీలు చేయించి బాద్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**జిన్నారం, జూలై 31(నినాదం):** తెలంగాణ ఉద్యమ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి మరణ వార్త విని జిన్నారం బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో అయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం తెలంగాణ రాష్ట్రానికి బి ఆర్ స్ పార్టీ కి తీరని లోటని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మునిసిపల్ చైర్మన్ నక్కిర్తి జనార్దన్ ,జిన్నారం పార్టీ అధ్యక్షులు నాయికోటి రాజేష్, జిన్నారం గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, నరేందర్, భ్రమేందర్ గౌడ్,మోహన్,నాగరాజు, దుబాక మహేష్, మంద రమేష్, గణేష్, రాజ్ కుమార్, రతన్, శ్రీకాంత్, శేఖర్, నర్సిములు, మల్లేష్, పాషా, కిషన్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్



**ఆమనగల్లు, జూలై 31 (నినాదం):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో రూ. 25 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, స్థానిక కౌన్సిలర్ రమేష్‌తో కలిసి పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఈ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది, కాంట్రాక్టర్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- వాగులు, వంకలు, కాజ్‌వేల వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలి
- లోతట్టు ప్రాంతాలను గుర్తించి పునరావాస కేంద్రాలు సిద్ధం చేయాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి బ్యూరో, జూలై 31 (నినాదం):** రాష్ట్రంలో కొనసాగుతున్న వాతావరణ మార్పులు, భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో వచ్చే వారంలో కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పూర్తి అప్రమత్తతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, జిల్లా నుంచి గ్రామ స్థాయి వరకు విపత్తు నిర్వహణ వ్యవస్థను పటిష్ఠంగా సిద్ధం చేయాలని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండుతో కలిసి రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్, వైద్య ఆరోగ్య, వ్యవసాయ, పశు సంవర్ధక, విద్య, మత్స్య, పోలీస్ తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో నమోదైన వర్షపాతం, రానున్న రోజుల వర్ష సూచనలు, తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్, ఎంపీడీవో, పోలీస్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులతో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసి స్థానిక పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ మీడియా ద్వారా హెచ్చరికలు జారీ చేయాలని చెప్పారు. జిల్లాలోని అన్ని లోతట్టు ప్రాంతాలను గుర్తించి అవసరమైన చోట పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో శిథిలావస్థలో ఉన్న పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాత భవనాలను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల వారీగా పూర్తి వివరాలను అన్ని శాఖలు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. వాగులు, వంకలు, చెరువులు, కుంటలు, కాలువల నీటి ప్రవాహాన్ని ఇరిగేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. కాజ్‌వేలపై నీరు ప్రవహిస్తున్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, ప్రజలను అటువైపు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన చోట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో వరదలు లేదా ఇతర నష్టాలు సంభవించిన వెంటనే సంబంధిత అధికారులు జిల్లా యంత్రాంగానికి సమాచారం అందించి అత్యవసర చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు, పశుసంపద, పంటలు, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు నష్టం జరగకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను మిషన్ మోడ్‌లో నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని, ప్రత్యేక మండల అధికారులు తమకు కేటాయించిన మండలాల్లో స్వయంగా పర్యవేక్షించాలని సూచించారు. తాగునీటికి ప్రాధాన్యతనివ్వాలని, జిల్లాలో ప్రజలకు ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా సరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలను చూసి రైతులు అధిక నీరు అవసరమయ్యే పంటల సాగు చేయకుండా, భూగర్భ జలాల లభ్యత, ఎల్‌నినో ప్రభావం దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో తక్కువ కాలంలో అధిక దిగుబడినిచ్చే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ, వరదనీటి పారుదల, అత్యవసర సేవలకు సంబంధించి ముందస్తు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ, రాత్రికి రాత్రే భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతి మండలంలో ప్రత్యేక విపత్తుల నివారణ కమిటీలు ఏర్పాటు చేసి తరచూ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ప్రమాదకర చెరువులు, కాలువలు, కాజ్‌వేలు, ఇతర ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, జెడ్పీ సీఈఓ జానకిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అనుమానస్పద కదలిక వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

**కుషాయిగూడ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి**
**మీ సురక్ష పై కాలనీ వాసులకు అవగాహన**



**మల్కాజిగిరి, జులై 31(నినాదం ):** కాలనీలో అనుమానాస్పద కదలిక వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ప్రజల రక్షణే మా బాధ్యతగా విదులు నిర్వర్తిస్తున్నామని కుషాయిగూడ ఇన్స్పెక్టర్ ఎల్ భాస్కర్ రెడ్డి అన్నారు. కుషాయిగూడ డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కాలనీ లో గురువారం రాత్రి మీ సురక్ష కార్యక్రమం లో భాగంగా సైబర్ నేరాల నివారణ, మహిళలు అనుమానస్పద వ్యక్తుల పై జాగ్రత్త లు తదితర అంశాల పై శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కాలనీ అధ్యక్షులు జె సుధాకర్ అధ్యక్షతన కాలనీలో అవగాహన కార్యక్రమం నునిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా కుషాయిగూడ ఇన్స్పెక్టర్ ఎల్ భాస్కర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ సతీష్, లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఇండ్లలో పని చేసే పనిమనుషులు, ఇండ్లలో ఉండే రెంటర్స్ ల పూర్తి సమాచారం ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, తీసుకొని జాగ్రత్త వహించాలని, ఇటీవల కాలంలో పనిమనిషి రూపంలో ఇళ్లల్లోకి ప్రవేశించి చోరీలు మోసాల సంఘటనలు పెరుగుతున్నాయన్నారు. సైబర్ నేరాలు, ఇండ్లల్లో చోరీలు, మోసాలు లాంటి వాటిపై అప్రమత్తం గా ఉంటూ కాలనీలోని ప్రజలు పోలీసులతో సమన్వయం పెంచుకొని, ఎప్పటికప్పుడు సమాచారాలు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కాలనీ లోని మహిళలు, సభ్యులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించాలి

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు ప్రభుగౌడ్**



**సంగారెడ్డి బ్యూరో, జులై 31 (నినాదం):** ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు ప్రభుగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ గురించి సంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ పాండుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు ప్రభు గౌడ్ మరియు సంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పట్లోళ మల్లికార్జున్ పాటిల్ లు మాట్లాడుతూ ప్రభుత్వం సుమారు 8 వేల కోట్ల రూపాయల మేరకు ఫ్లీజ్ బకాయిలు చెల్లించాల్సి ఉందని, ఈ బకాయిల మూలంగా విద్యార్థులు చాలా మానసికంగా బాధపడుతున్నారని, వారి సర్టిఫికెట్లు కళాశాలలుఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరియు కొత్తవారికి అడ్మిషన్లు కూడా కష్టంగా అవుతుందన్నారు. కాబట్టి రాష్ట్రప్రభుత్వం తొందరలోనే ఫీజు రియంబర్స్మెంట్ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రప్రధాన కార్యదర్శి పార్వతి కృష్ణ కార్యదర్శి ముత్యనీశేఖర్ జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు కవేలి ఆంజనేయులు ఉపాధ్యక్షులు కొత్తగొల్ల మల్లేష్ యాదవ్ శ్రీధర్ మహేంద్ర. అధికార ప్రతినిధి కుమ్మరి సాయిలు. కార్యదర్శి శ్రీనివాసు ప్రవీణ్ సభ్యులు రవీందర్ మెఫీ మహిళా కమిటీ కార్య నిర్వాహక అధ్యక్షురాలు మానస తదితరులు పాల్గొన్నారు.

## సీఆర్పీఎఫ్ క్యాంపస్‌లో అంబేద్కర్ దూరవిద్యా దరఖాస్తులకు గడువు పొడిగింపు

- సీఆర్పీఎఫ్ డీఐజీపీ వీర్రాజు



**జవహర్ నగర్, జూలై 31(నినాదం):** సీఆర్పీఎఫ్ క్యాంపస్ అంబేద్కర్ దూరవిద్యా కేంద్రంలో దరఖాస్తుల స్వీకరణకు గడువు పొడగిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సీఆర్పీఎఫ్ డీఐజీపీ డాక్టర్ బి. వీర్రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి, ఇంటర్ మధ్యలో చదువును ఆపేసిన వారికి సువర్ణావకాశమని, దూరవిద్య ద్వారా చదువును కొనసాగించవచ్చని తెలిపారు. బీఏ, బీకామ్ కోర్సులు ఏర్పాటు చేశామన్నారు. మరింత సమాచారం కోసం స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ హరిశంకర్ను సంప్రదించాల న్నారు. 7 ఆగస్టు 2026లోగా దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు.

## గాజులరామారం పోలింగ్ స్టేషన్ పొలిటికల్ ప్రతినిధులతో సమీక్ష

- ఏఈఆర్ఓ, డి సి బాలకృష్ణ



**కుత్బుల్లాపూర్, జులై 31 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ పరిధి ఏ ఈ ఆర్ ఓ, డిప్యూటీ కమిషనర్ బి బాలకృష్ణ శుక్రవారం గాజులరామారం సంబందించిన పోలింగ్ స్టేషన్ల లో గల పోలిటికల్ పార్టీ ప్రతినిధులతో "సర్"( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను గురించి చర్చించారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు సంబంధించి రాజకీయ పార్టీల సమావేశంలో చర్చించిన విధంగా, గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ,స్థాన మార్పు కోసం ఏవైనా సూచనలు ఉంటే సమర్పించాలని కోరారు. ఏదైనా పోలింగ్ కేంద్రం యొక్క స్థల మార్పు అవసరమైనా, దానిని మెరుగుపరచడానికి ఏవైనా సూచనలు ఉన్నా, దయచేసి ఆ ప్రతిపాదనలను సరైన కారణాలతో సమర్పించాలని కోరారు. ఈ సమావేశంలో గాజులరామారం యు . వెంకటరాములు, ఏ ఈ ఆర్ ఓ, డిప్యూటీ కమిషనర్, బి. బాలకృష్ణ ఎలెక్షన్ సుపెరిటెండెంట్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాటల్లో కాదు... చేతల్లో చూపించే ఏకైక నాయకుడు మధు యాష్కీగౌడ్

- గడ్డిఅన్నారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దెల సునీల్ బాబు







**ఎల్బీనగర్, జూలై 31(నినాదం):** ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మధు యాష్కీ గౌడ్ అని మరోసారి తన కార్యాచరణతో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నారని గడ్డిఅన్నారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దెల సునీల్ బాబు తెలిపారు. శుక్రవారం ప్రతిపక్షాలు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన పరిస్థితుల్లో, గురువారం గడ్డి అన్నారం డివిజన్‌లోని పీఅండ్‌టీ కాలనీలో రోడ్డు తవ్వి వదిలేయడంతో స్థానిక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్న విషయాన్ని మధు యాష్కీ గౌడ్ స్వయంగా పరిశీలించారు. సమస్య తీవ్రతను గుర్తించిన ఆయన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకునేలా ఆదేశించగా, సమస్యకు వెంటనే పరిష్కారం లభించిందన్నారు.

ప్రజల ఇబ్బందులను తన ఇబ్బందులుగా భావిస్తూ, సమస్య తెలిసిన వెంటనే స్పందించి పరిష్కరించడం మధు యాష్కీ గౌడ్ నాయకత్వానికి నిదర్శనం అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్న ఆయనకు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణతో పాటు పచ్చదనాన్ని పెంపొందించే బాధ్యత ప్రతి ఒక్కరిది

- జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ వెల్లడి





**మేడ్చల్ కలెక్టరేట్, జులై 31 ( నినాదం):** పర్యావరణ పరిరక్షణతో పాటు పచ్చదనాన్ని పెంపొందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పేర్కొన్నారు. చర్లపల్లి మేధా సర్వో డ్రైవ్స్ సంస్థలో శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు పచ్చదనాన్ని పెంపొందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఐడిఏ చర్లపల్లి ఫేజ్-2 లోని 'ఎం/ఎస్ మేధా సర్వో డ్రైవ్స్ లిమిటెడ్' ప్రాంగణంలో పరిశ్రమల శాఖ ఫ్యాక్టరీల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతాలలో కాలుష్య నివారణకు మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పర్యావరణ సమతుల్యత కోసం పరిశ్రమల యాజమాన్యాలు కూడా సామాజిక బాధ్యతగా వనమహోత్సవం లాంటి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి. వినయ్ కుమార్ -- జాయింట్ డైరెక్టర్ ఉ జనరల్ మేనేజర్, పరిశ్రమల శాఖ, మనోహర్ రెడ్డి -- డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, శ్రీవిద్య -- ఫ్యాక్టరీల శాఖ ప్రతినిధి, రఘునాథ్ -- డిప్యూటీ డైరెక్టర్, పరిశ్రమల శాఖ, వీరితో పాటు మేధా సర్వో డ్రైవ్స్ సంస్థ ప్రతినిధులు, సిబ్బంది ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.


# ఆలయ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాస రాజ్



**కొడంగల్, జులై31(నినాదం):** ఆలయ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సీఎంఓ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాస రాజు సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం కొడంగల్ లో నిర్మిస్తున్న శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తో కలిసి సీఎంఓ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరిశీలించారు. అనంతరం కడ కార్యాలయంలో ఇంజనీరింగ్, కన్సల్టెన్సీ ఏజెన్సీ, ప్లానింగ్ డిజైనర్స్, కాంట్రాక్టర్ లతో ఆలయ పనుల నిర్మాణాలపై సీఎంఓ ప్రిన్సిపల్ సెక్రెటరీ సమీక్షించారు. సందర్భంగా సీఎంఓ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు మాట్లాడుతూ... ఫిబ్రవరి మాసంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలకు గాను దేవాలయ నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. దేవాలయానికి సంబంధించి భూ సేకరణ పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సమీక్ష సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైని) సచిన్ బస్వరాజ్ గుట్టూరు, దేవాలయ సీఈఓ ఆర్ అండ్ బి ఎస్ఇ వసంత నాయక్, డిఇ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్, కమిషనర్ బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్





**పటాన్చెరు, జూలై 31(నినాదం):** అమీన్పూర్ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డి పేట గ్రామంలో గల శ్రీ శ్రీ శ్రీ ఏడుపాయల దుర్గమ్మ తల్లి దేవాలయంలో శుక్రవారం నిర్వహించిన కళ్యాణ మహోత్సవం, బోనాల కార్యక్రమంలో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి,సీనియర్ నాయకులు సత్యనారాయణ, శ్రీనివాస్, దర్శన్, కుమ్మరి శాలివాహన సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి బాధాకరం

**జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య**



**జవహర్ నగర్, జూలై 31 (నినాదం):** బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి బాధాకరమని జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య శుక్రవారం సంతాపం ప్రకటించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో పోషించిన పాత్ర మరువలేనిదని బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ప్రజాసేవలో తనదైన ముద్ర వేసిన ప్రతి కార్యకర్తను అక్కున చేర్చుకొని అండగా నిలిచాడని సుదర్శన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతాడని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని కోరుతూ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి 'సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్..

# లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం

విద్యారంగంలో విశిష్ట సేవలకు అంతర్జాతీయ గుర్తింపు. విద్యార్థులు విజయమే లక్ష్యంగా కృషి చేయాలని పిలుపు



**కరీంనగర్, జులై 31(నినాదం):** అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డికి విద్యారంగంలో అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ యునైటెడ్ కింగ్ డమ్‌కు చెందిన సంస్థ 'ఉత్తమతా ప్రశంస పత్రం' (సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్) ప్రదానం చేసింది. ఈ గుర్తింపుతో ఆయనకు ప్రతిష్ఠాత్మక లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్లో స్థానం లభించింది. ఈ సందర్భంగా కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలలో ప్రత్యేక అభినందన సభ నిర్వహించారు. డా. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు జీవితంలో విజయాలనే లక్ష్యంగా పెట్టుకుని నిరంతరం శ్రమిస్తే సమాజంలో విశిష్ట గుర్తింపు, గౌరవం పొందగలరని అన్నారు. గత 36 ఏళ్లుగా అల్ఫోర్స్ విద్యా సంస్థలు నాణ్యమైన విద్యను అందిస్తూ, ఉత్తమ ఫలితాలతో వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నాయని తెలిపారు. విద్యారంగంలో నాయకత్వం, విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల సాధికారత, విద్యాసంస్థల అభివృద్ధి, సామాజిక సేవల పట్ల అంకితభావాన్ని గుర్తించి ఈ అంతర్జాతీయ గౌరవం లభించిందలన్నారు. ఇది అల్ఫోర్స్ విద్యా విధానానికి లభించిన గుర్తింపుగా పేర్కొన్నారు. ఈసందర్భంగా ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, వివిధ సేవా సంస్థలు, యువజన సంఘాలు, విద్యాసంస్థల ప్రతినిధులు, విద్యార్థి సంఘాలు, క్రీడా సంఘాల ప్రతినిధులు డా. నరేందర్ రెడ్డిని ఘనంగా అభినందించారు. ఈ గౌరవానికి సహకరించిన తల్లిదండ్రులు, అధ్యాపకులు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి జాతీయ, అంతర్జాతీయ గుర్తింపులు అందరి సమిష్టి కృషి ఫలితమేనని పేర్కొన్నారు.

# కరీంనగర్‌లో సంచలన ఇంటిదోపిడీ కేసు ఛేదన..

అల్లుడు, మనవడే సూత్రధారులు..
మీరట్‌లో ముగ్గురు నిందితుల అరెస్ట్, రూ.2.09 లక్షల నగదు, బంగారం, వెండి ఆభరణాల స్వాధీనం




**కరీంనగర్, జులై31(నినాదం):** నగరంలోని భగత్‌నగర్‌లో 21/22 జూలై రాత్రి జరిగిన సంచలనాత్మక ఇంటి దోపిడీ కేసును కరీంనగర్ పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ కేసులో బాధితుడు ఎం.డి. అజ్మత్ అలీ (80) అల్లుడు మొహమ్మద్ రాజావుద్దీన్ (ఏ1), మనవడు మొహమ్మద్ అజీమ్ రజా (ఏ2) ప్రధాన సూత్రధారులుగా పోలీసులు గుర్తించారు. అని శుక్రవారం రోజున కమిషనర్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో కేసు వివరాలను వెల్లడించారు. వారు మాట్లాడుతూ, వీరితో కలిసి దోపిడీకి పాల్పడిన ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌కు చెందిన సల్మాన్ అలియాస్ భూరే అలియాస్ యాదవ్ (ఏ3), సల్మాన్ అలియాస్ విమాన్ (ఏ4), మొహమ్మద్ హాసీన్ (ఏ5)లను అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ. 2,09,000 నగదు, 43.67 గ్రాముల బంగారు ఆభరణాలు, 64.98 గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన దోపిడీ సొత్తు స్వాధీనం కోసం చర్యలు, కొనసాగుతున్నాయి. పోలీసుల వివరాల ప్రకారం, దోపిడీ జరిగిన రాత్రి నిందితులు నకిలీ తుపాకులు, కత్తులతో ఇంట్లోకి చొరబడి కుటుంబ సభ్యులను బెదిరించి, చేతులు, కాళ్లు కట్టి నగదు, బంగారం, వెండి ఆభరణాలు, మొబైల్ ఫోన్లు దోచుకెళ్లారు. అనంతరం అక్కడి అద్దెదారులకు చెందిన రెండు మోటార్ సైకిళ్లను తీసుకెళ్లి హుజూరాబాద్ వైపు పారిపోయి, పెద్ద పాపయ్యపల్లి సమీపంలో వాటిని వదిలేశారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఏర్పాటు చేసి, సీసీటీవీ దృశ్యాలు, సాంకేతిక, డిజిటల్ ఆధారాలను విశ్లేషించారు. దర్యాప్తులో లభించిన కీలక సమాచారంతో నాలుగు ప్రత్యేక బృందాలు ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌కు వెళ్లి, అక్కడి పోలీసుల సహకారంతో ముగ్గురు నిందితులను జూలై 29న అదుపులోకి తీసుకున్నాయి. దర్యాప్తులో బాధితుడి అల్లుడు రాజావుద్దీన్‌కు కుటుంబంతో ఉన్న విభేదాలు, వ్యాపార నష్టాల కారణంగా డబ్బు అవసరం ఏర్పడిందని, బాధితుడి ఇంట్లో విలువైన వస్తువులు ఎక్కడ ఉన్నాయన్న సమాచారాన్ని ఉపయోగించుకుని తన కుమారుడు అజీమ్ రజా, ఇతర సహచరులతో కలిసి దోపిడీకి పథకం రచించినట్లు వెల్లడైంది. నిందితులు జూలై 20న మీరట్ నుంచి రైలులో రామగుండానికి చేరుకుని, అక్కడి నుంచి కరీంనగర్‌కు వచ్చి నేరానికి పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. ఏ1 రాజావుద్దీన్, ఏ2 అజీమ్ రజాపై మీరట్‌లో హత్య, అక్రమ ఆయుధాల కలిగి ఉండటం, దొంగతనం తదితర కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. తమ సహచరులు అరెస్ట్యారని తెలుసుకున్న వీరిద్దరూ కరీంనగర్ పోలీసులకు చిక్కకుండా పాత కేసుల్లో మీరట్ న్యాయస్థానంలో లొంగిపోయి ప్రస్తుతం జైలులో ఉన్నారు. వారిని ఖైదీల తరలింపు వారెంట్లపై కరీంనగర్‌కు తీసుకువచ్చేందుకు సంబంధిత న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును స్వల్ప వ్యవధిలో ఛేదించిన దర్యాప్తు అధికారులు, ప్రత్యేక పోలీసు బృందాలను పోలీసు కమిషనర్ అభినందించారు. నిందితుల అరెస్టులో సహకరించిన మీరట్ పోలీసులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు లేదా 100/112 అత్యవసర సేవలకు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఏసిపి వెంకటస్వామి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవోఎస్ ఆధ్వర్యంలో మేయర్ శ్రీనివాస్‌కు

## ఘన సన్మానం

నగరాభివృద్ధికి చేస్తున్న సేవలను కొనియాడిన టీఎన్జీవోఎస్ నాయకులు



**కరీంనగర్, జులై31(నినాదం):** నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ టీఎన్జీవోఎస్ (తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం) ఆహ్వానం మేరకు జిల్లా కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు, సభ్యులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. నగరాభివృద్ధి, ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం, పచ్చదనం వంటి రంగాల్లో మేయర్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని టీఎన్జీవోఎస్ నాయకులు పేర్కొన్నారు. మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, టీఎన్జీవోఎస్ సభ్యులు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు పరస్పర సహకారంతో పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు, కిరణ్, అభేందర్ సింగ్, సందీప్, రాజేష్, రఘుతం రెడ్డి, అమరేందర్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బొంకూరు శంకర్, మామిడి రమేష్‌తో పాటు కరీంనగర్ జిల్లా నాయకులు, కార్యవర్గ సభ్యులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా మున్సిపల్ సర్వసభ్య సమావేశం

పట్టణ అభివృద్ధికి 38 అంశాలపై ఏకగ్రీవ తీర్మానం






**జమ్మికుంట, జులై 31 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 38 అంశాలకు సంబంధించిన తీర్మానాలను సభ్యులు ఏకగ్రీవంగా అంగీకరించారు. ఈ అంశాలలో కార్యాలయంలో వెహికల్ రిపేరు, శ్రీరామ హాస్పిటల్ నుండి హోటల్ నరసయ్య ఇంటి వరకు డ్రైనేజీ, కల్వర్టు నిర్మాణం, రానున్న వర్షాకాలం దృష్ట్యా నీటి నిలువ ఉన్న చోట ఆర్ సి సి పైపులు కొనుగోలు చేయడం పై సభ్యులకు చదివి వినిపించారు. అదేవిధంగా లీకేజీ వాటర్ ను అరికట్టుట, వాళ్ళు రిపేరు, బ్లేడ్ ట్రాక్టర్, జెసిబి, లాడర్ రిపేరు చేయుట, రానున్న వినాయక చవితి వినాయక విగ్రహాలు నిమజ్జనం చేయుట క్రేన్లు కిరాయి తీసుకోవడం, జనరేటర్ టైంటూ స్టేజ్, రోడ్లపై గుంతలు పూడ్చడం, మున్సిపల్ కార్యాలయంలో సీసీ కెమెరాలు ఇంటర్ ఫోన్ కనెక్షన్స్, టీవీ ఏర్పాటు చేయుట, గాంధీ చౌక్ వద్ద జాతీయ జెండా పోల్ మరమ్మత్తులు చేసి జెండా ఆవిష్కరణ చేయడం, లక్ష రూపాయలు కౌన్సిల్ ఆమోదం, వీధి దీపాల కొరకు పిసిబిఎస్ సెన్సార్లు, డైవర్స్ ఎల్ఈడి లైట్లు, వీధి దీపాల సామాను కొనుగోలు కొరకు 10 లక్షలు, డెవలప్మెంట్ మొక్కలు కొనుగోలు చేయడం కొరకు, డ్రైనేజీ నిర్మాణం మొత్తం 38 అంశాలు కౌన్సిల్ సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ జావిద్ మున్సిపల్ కౌన్సిలర్ లు మేనేజర్ రాజిరెడ్డి, ఏఈ వికాస్, జే ఏ ఓ రాజశేఖర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన 'ఆపరేషన్ ముస్కాన్

151 మంది చిన్నారుల రక్షణ.. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సమిష్టి కృషి



**కరీంనగర్, జులై31(నినాదం):** కరీంనగర్ జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ నిర్వహించిన 'ఆపరేషన్ ముస్కాన్--12' విజయవంతంగా ముగిసిందని జిల్లా బాలల సంక్షేమ కమిటీ (సీడబ్ల్యూసీ) చైర్‌పర్సన్ ధనలక్ష్మి తెలిపారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతో పాటు చిన్నారుల జీవితాల్లో వెలుగు నింపడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, కమిటీ సభ్యులు రేండ్ల కళింగ శేఖర్, కె. విజయ్‌కుమార్, రాధ, అర్చనలతో కలిసి కరీంనగర్ బాలరక్ష భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. జూలై 1 నుంచి 31 వరకు పోలీసు శాఖ, కార్మిక శాఖ, బాలల సహాయవాణి--1098, సమగ్ర బాలల పరిరక్షణ పథకం, రెవెన్యూ, విద్యాశాఖలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో జిల్లాలో ప్రత్యేక బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించాయి. కరీంనగర్ అర్బన్, కరీంనగర్ రూరల్, హుజూరాబాద్, టాస్క్‌ఫోర్స్ పరిధిలోని 16 మండలాల్లో నిర్వహించిన తనిఖీల్లో 151 మంది చిన్నారులను (147 మంది బాలురు, 4 మంది బాలికలు) రక్షించి బాలల సంక్షేమ కమిటీ ఎదుట హాజరుపరిచారు. రక్షించిన చిన్నారుల్లో తెలంగాణతో పాటు బీహార్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, నేపాల్‌కు చెందిన వారు ఉన్నారు. వీరంతా నిర్మాణ రంగం, హోటళ్లు, ధాబాలు, క్వారీలు, రహదారి పనులు, దుకాణాలు తదితర ప్రాంతాల్లో పనిచేస్తున్నట్లు గుర్తించారు. చిన్నారులకు కౌన్సెలింగ్ నిర్వహించి, 18 ఏళ్లలోపు పిల్లలను పనిలో పెట్టడం చట్టవిరుద్ధమని అవగాహన కల్పించారు. అనంతరం వారిని తల్లిదండ్రులు, బంధువులకు అప్పగించి స్వస్థలాలకు పంపించడంతో పాటు పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు చేపట్టారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యాజమాన్యాలపై పోలీసు శాఖ 58 కేసులు నమోదు చేయగా, కార్మిక శాఖ 113 మంది చిన్నారులకు కనీస వేతనాలు ఇప్పించే చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమంలో పోలీసు, కార్మిక, మహిళా-శిశు సంక్షేమ శాఖ అధికారులు, బాలల సహాయవాణి-1098 సిబ్బంది, సమగ్ర బాలల పరిరక్షణ పథకం సిబ్బంది, బాలల సంక్షేమ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సమిష్టిగా పాల్గొన్నారు.

## ఘనంగా మడేలయ్యా బోనాల వేడుకలు

మడేలయ్య ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి
మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్



**జమ్మికుంట, జూలై 31 (నినాదం)** జమ్మికుంటలోని రజక సంఘం ఆధ్వర్యంలో మడలేశ్వర స్వామి బోనాల పండుగ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా జమ్మికుంట పట్టణంలోని రజక సంఘం ఆధ్వర్యంలో మాడలేశ్వర బోనాల జాతర మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక కుల బాంధవులందరూ ప్రతి ఇంటి నుండి బోనాలను నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుల మధ్య నృత్యాలు చేస్తూ అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహిస్తూ మాడలేశ్వర స్వామికి బోనాలను సమర్పించి మొక్కలను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే బోనాల పండుగ జాతరలో పాల్గొనడం సంతోషంగా ఉందని మాడలేశ్వర స్వామి కృపాకటాక్షాల వల్ల ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు వరగంటి సదానందం బూరుగుపల్లి రాము శంకర్ భద్రయ్య రజక కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కుట్టుశిక్షణలో మెలుకువలను వివరించిన మెప్మా పీడీ



**జమ్మికుంట, జూలై 31 (నినాదం):** జమ్మికుంట, హుజురాబాద్ మెప్మా సంఘసభ్యులు స్కూల్ యూనిఫాం స్టిచ్చింగ్ చేయు కేంద్రాలను మెప్మా పిడి స్వరూప రాణి గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం స్కూల్ యూనిఫాం కుట్టే కేంద్రాలను స్వయంగా పరిశీలించారు. టైలర్ లకు పలు సూచనలు చేస్తూ యూనిఫాం కట్టే ప్రతి టైలర్ 12 అంశాలైన సూత్రాలను దృష్టిలో పెట్టుకొని పిల్లలకు నాణ్యతగా యూనిఫాం కుట్టి అందించాలన్నారు. నేడు వెల్ఫేర్ పాఠశాలలో యూనిఫాం అందించాలని, ఆగష్టు నెల 10వ తేదీ వరకు స్కూల్ పిల్లలకు యూనిఫామ్ లు ఇవ్వాలి అని పీడీ గారు ఆదేశించారు. పీడీ గారు స్వయంగా స్టిచ్చింగ్ చేసి స్టిచ్చింగ్ మెలుకువలు తెలిపారు. ఆర్పి, ఓబిల రివ్యూ సమావేశానికి మెప్మా పిడి స్వరూప రాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పిడి స్వరూప రాణి బి.ఎల్. వో వర్క్ లేని అర్పిలు, ఓబిలతో మెప్మా కార్యక్రమాలు బ్యాంక్ లింకేజ్, కొత్త సంఘాల ఏర్పాటు, చీరల పంపిణీ, సంఘ సభ్యుల ఆధార్ సీడింగ్ వంటి అంశాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించగా వారం రోజుల వ్యవధిలో పెండింగ్ పనులు పూర్తి చేస్తామని అర్పిలు తెలిపారు. మళ్ళీ నిర్వహించే ప్రత్యేక సమావేశం వరకు పెండింగ్ లో ఉన్న అన్ని పనులు పూర్తి చేయాలని అర్పిలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెప్మా డి.ఏం.సి శ్రీవాణి, టి.ఎల్.ఎఫ్. ఓబీలు గీత, జ్యోతి, సి ఎల్. అర్పిలు జ్యోతి, మంజుల, అర్పిలు విజయ, అభేదభాను, మాలతి, సంధ్య, ఉమ, శిరీష, శ్రీదేవి, శ్రీలతలతో పాటు పలువురు పాల్గొన్నారు.

బాలవికాస ఆధ్వర్యంలో

## ఉచిత వైద్య శిబిరం



**జమ్మికుంట, జూలై 31 (నినాదం) :** ఇల్లంతకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామంలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం హనుమకొండ లక్ష్మీనరసింహ లూమినస్ హాస్పిటల్ వైద్యుల సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుత్తికొండ రమ్య--రవికుమార్ మాట్లాడుతూ, ఆసుపత్రులకు వెళ్లలేని సామాన్య ప్రజలకు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రతి వ్యక్తి రోజూ తగిన మోతాదులో మంచినీరు తాగాలని, తగినంత నీరు తీసుకోకపోవడం వల్ల కూడా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని సూచించారు. హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ తేజస్విని మాట్లాడుతూ, మహిళలు ఇంటి పనులకే పరిమితం కాకుండా తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. గర్భాశయ సంబంధిత సమస్యలు, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అలాగే సీజనల్ వ్యాధులపై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కారోబర్ తిప్పారపు వీరన్న మాట్లాడుతూ, గ్రామంలోని మహిళలు ఎదుర్కొంటున్న శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలను వైద్యులు ఓపికగా విని తగిన సూచనలు, సలహాలు అందించారని తెలిపారు. అవసరమైన వారికి షుగర్, రక్తపోటు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారని చెప్పారు. కార్యక్రమంలో జమ్మికుంట బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, కోఆర్డినేటర్లు సుమలత, స్వాతి, ఆసియా, హనుమకొండ లక్ష్మీనరసింహ లూమినస్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సంకీర్తన, పీఆర్‌వో బిక్షపతి, సంపత్ రెడ్డి, రాజేష్, సిబ్బంది ప్రసన్న, భారతి, కృష్ణవేణి, ఉపసర్పంచ్ ఇంగ్లే లక్ష్మయ్య, గ్రామ కార్యదర్శి సుమలత, వార్డు సభ్యులు, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి గౌడుగు మానస, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ చిత్రా మిశ్రా



**జమ్మికుంట, జూలై 31 (నినాదం)** కరీంనగర్ జిల్లా జమ్మికుంట లోని బీసీ, ఎస్సీ బాలుర వసతి గృహాలను జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాలకు వచ్చిన కలెక్టర్ చిత్రా మిశ్రా ముందుగా విద్యార్థుల మధ్యకు వెళ్లి వారితో ఆత్మీయంగా మమేకమయ్యారు. ఒక్కో విద్యార్థిని పలకరిస్తూ చదువు, భోజనం, వసతి, ఆరోగ్యం, పాఠశాలకు వెళ్లే విధానం గురించి ఆరా తీశారు. విద్యార్థులు చెప్పిన ప్రతి విషయాన్ని ఓపికగా వింటూ, సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హాస్టల్‌లోని గదులు, పడకగదులు, వంటగది, స్టోర్ రూమ్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ సమస్యలను గురించి ఆరా తీశారు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వంటగది, స్టోర్‌రూమ్‌లోని బియ్యం, పప్పులు, కూరగాయలు, నూనె తదితర నిత్యావసర సరుకులను పరిశీలించారు. గడువు ముగిసిన ఆహార పదార్థాలు లేదా ఇతర సామగ్రిని ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించరాదని సిబ్బందిని హెచ్చరించారు. ప్రతి వస్తువు గడువు తేదీలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. రెండు వసతి గృహాల్లో అవసరమైన మరమ్మతులను వెంటనే చేపట్టి అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. భవనాల్లో ఉన్న లోపాలను గుర్తించి సమగ్ర అంచనా వ్యయం సిద్ధం చేయాలని టీజీడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్‌కుమార్‌కు ఆదేశాలు జారీ చేశారు. రిపేర్లను ఆలస్యం చేయకుండా పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన వసతి కల్పించాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీలో జమ్మికుంట డిప్యూటీ తహసీల్దార్ శంకర్, టీజీడబ్ల్యూఐడీసీ ఏఈ రమేష్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పెద్దికి ఓసీ జేఏసీ ఘన నివాళి

ఆయన మరణం తెలంగాణ సమాజానికి
నర్సంపేట ప్రజలకు తీరని లోటు:
పోలాడి రామారావు, గోపు జైపాల్ రెడ్డి



**కరీంనగర్, జులై31(నినాదం):** ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణంపై ఓసీ జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం తెలంగాణ సమాజానికి, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు, ముఖ్యంగా నర్సంపేట నియోజకవర్గానికి పూడ్చలేని లోటని పేర్కొన్నారు. శుక్రవారం సమాఖ్య కార్యాలయంలో పోలాడి రామారావు, గోపు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ నెల 26న తీవ్ర ఛాతినొప్పితో హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చేరిన సుదర్శన్ రెడ్డి చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి తర్వాత కన్నుమూశారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన సుదర్శన్ రెడ్డి సౌమ్య స్వభావం కలిగిన ప్రజానాయకుడని, సామాన్యులకు ఎప్పుడూ అందుబాటులో ఉండేవారని కొనియాడారు. ఆయన ఆకస్మిక మరణం తీవ్ర విషాదానికి గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి నాయకుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన సుదర్శన్ రెడ్డి నల్లబెల్లి జడ్పీటీసీగా ఎన్నికై, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిషత్‌లో అప్పటి టీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా సేవలందించారని గుర్తు చేశారు. అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా, పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడిగా కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో వీణవంక మండల ఇన్‌చార్జిగా సమర్థవంతంగా పనిచేశారని పేర్కొన్నారు. ఓసీ పేదల సంక్షేమం, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారంలో ఆయన విశేష కృషి చేశారని, ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఓసీ జేఏసీ తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ నివాళి కార్యక్రమంలో ఓసీ జేఏసీ వర్కింగ్ అధ్యక్షుడు తాడిశెట్టి పశుపతి, ప్రధాన కార్యదర్శి దుబ్బా శ్రీనివాస్‌తో పాటు రాష్ట్ర నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆలోచనలు ముందుకు తీసుకెళ్దాం



**బుగ్గారం, జులై 31,(నినాదం )** డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆశయాలు, ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ధర్మ సమాజ్ పార్టీ మండల నాయకుడు దూడ పోచారాజు కృషి చేస్తున్నారు. బుగ్గారం మండల కేంద్రంలో ప్రజలను చైతన్యపరుస్తూ, సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల హక్కులు, సామాజిక న్యాయం కోసం తన వంతు కృషి చేస్తున్నారు. డాక్టర్ విశారదన్ మహారాజ్ చూపిన బాటలో నడుస్తూ, ఆయన ఆలోచనలను గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా దూడ పోచారాజు ముందుకు సాగుతున్నారు. సమాజంలో మార్పు రావాలంటే ప్రజల్లో చైతన్యం పెరగాలని, ప్రతి ఒక్కరూ తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఆయన పేర్కొంటున్నారు. బుగ్గారం మండలంలో ధర్మ సమాజ్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూనే, సామాజిక మార్పు కోసం ప్రజలను ఏకం చేసే దిశగా దూడ పోచారాజు చేస్తున్న ప్రయత్నాలు స్థానికంగా చర్చనీయాంశంగా మారుతున్నాయి.

# వైభవంగా మడలేశ్వరస్వామి బోనాల మహోత్సవాలు





**జమ్మికుంట, జులై 31 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని రజక సంఘం ఆధ్వర్యంలో మడలేశ్వర స్వామి బోనాల పండుగ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా జమ్మికుంట పట్టణంలోని రజక సంఘం ఆధ్వర్యంలో మాడలేశ్వర బోనాల జాతర మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక కుల బాంధవులందరూ ప్రతి ఇంటి నుండి బోనాలను నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుల మధ్య నృత్యాలు చేస్తూ అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహిస్తూ మాడలేశ్వర స్వామికి బోనాలను సమర్పించి మొక్కలను చెల్లించుకున్నారు. కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే బోనాల పండుగ జాతరలో పాల్గొనడం సంతోషంగా ఉందని మాడలే శ్వర స్వామి కృపాకటాక్షాల వల్ల ప్రతి ఒక్కరు సుఖసం తోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

# జీపీడీపీ పటిష్ట ప్రణాళికలను రూపొందించాలి

- శాఖల కార్యాచరణ ప్రణాళికలను సమర్పించి సమన్వయంతో పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



**హన్మకొండ, జూలై 31 (నినాదం):** 2026--27 ఆర్థిక సంవత్సరానికి గ్రామ, మండల, జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు (జీపీడీపీ,బీపీడీపీ, సమగ్రంగా పటిష్ట ప్రణాళికలను రూపొందించి నిర్ణీత గడువులోగా సమర్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ ప్రణాళికల రూపకల్పనపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సర్వ శిక్షా అభియాన్, వ్యవసాయ, సంక్షేమ, వైద్యారోగ్య, విద్యుత్, గ్రామీణాభివృద్ధి (డీఆర్‌డీఓ), మత్స్య, అటవీ, పౌర సరఫరాలు, పశుసంవర్ధక, మిషన్ భగీరథ,పంచాయతీరాజ్, విద్య, రెవెన్యూ తదితర శాఖలు తమ 2026--27 కార్యాచరణ ప్రణాళికలు, అమలులో ఉన్న పథకాలు, ప్రతిపాదిత పనులు, అందుబాటులో ఉన్న వనరులు, లబ్ధిదారుల వివరాలు, నిధుల వినియోగం తదితర సమాచారాన్ని సమగ్రంగా సిద్ధం చేసి జీపీడీపీ ప్రణాళికల్లో పొందుపరచాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. అన్ని శాఖల జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు గ్రామసభలు, మండల స్థాయి సమావేశాల్లో తప్పనిసరిగా పాల్గొని ప్రజల అవసరాలకు అనుగుణంగాప్రణాళికలు రూపొందించాలని,శాఖల మధ్య సమన్వయంతో గ్రామాభివృద్ధికిఉపయోగపడేకార్యాచరణప్రణాళికలను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ శేషాద్రి, డీఆర్వో శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యమ సహచరుడు, పెద్దిని కోల్పోవడం పార్టీకి తీరని లోటు

మాజీ ప్రభుత్వ విప్ దాస్యం వినయ్ భాస్కర్



**హన్మకొండ,జూలై31, (నినాదం):** తెలంగాణ ఉద్యమ సాధనలో అశేష కృషి చేసిన తోటి ఉద్యమకారుడు, సహచర మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం పార్టీ తీరని లోటని వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే,ప్రభుత్వ చీఫ్ విప్ హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ యశోద హాస్పిటల్ నుండి నేరుగా హనుమకొండ అదాలకు జంక్షన్లో ఉన్న అమరవీరుల స్థూపం దగ్గరికి తీసుకు వచ్చి అక్కడ వినయ్ భాస్కర్ తో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్ , ఓడితల సతీష్, నాగూర్ల వెంకటేశ్వర పలువురు నేతలు ఘనంగా నివాళులర్పించారు. అంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు,కార్యకర్తలకు పెద్ది కుటుంబసభ్యులకు బీ ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందనీ ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం నర్సంపేట లో కొనసాగిన అంతిమ యాత్రలో వినయ భాస్కర్ తో పాటు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జలసిరి పనులను వేగవంతం చేయాలి

ఫార్మ్ పాండ్స్ నిర్మాణాలకు శ్రీకారం చుట్టిన ఎంపీడీవో



**ఆలేరు, జూలై 31 (నినాదం):** జలసిరి కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో రెండు ఫార్మ్ పాండ్స్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆలేరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఎం సత్యాంజనేయ ప్రసాద్ సూచించారు. శుక్రవారం ఆయన శ్రీనివాసపురం, పటేల్‌గూడెం గ్రామాలను సందర్శించి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేపడుతున్న ఫార్మ్ పాండ్స్ నిర్మాణ పనులకు సర్పంచ్‌లతో కలిసి శ్రీకారం చుట్టి నిర్మాణ స్థలాలను మార్కింగ్ చేశారు. అనంతరం వనమహోత్సవంలో భాగంగా చేపడుతున్న మొక్కల నాటకం పనులు, సోక్‌పిట్ల నిర్మాణాలను పరిశీలించి, నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఎల్-నినో ప్రభావం, వాతావరణ మార్పులు, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహా స్వామి ఆలయంలో

## వైభవంగా నిత్యారాధనలు



**హుజుర్నగర్ (మఠంపల్లి) జూలై 31 (నినాదం):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రంలో శుక్రవారం శ్రీ స్వామివారికి ప్రాతఃకాల నిత్యాభిషేకాలు, నిత్య హోమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మీనర సింహమూర్తి, ఆంజనేయాచార్యులు శాస్త్రోక్తంగా నిత్య కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో 110 మంది భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు. నిత్యం నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయని దేవస్థాన అధికారులు తెలిపారు.

# రెవెన్యూ డివిజన్ సాధనకై అఖిలపక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో

- పట్టణ బంద్, రాస్తారోకో, ధర్నాతో ప్రభుత్వంపై ఒత్తిడి
- హామీ ఇచ్చి అమలు చేయడం లేదంటూ ఎమ్మెల్యేపై మండిపడ్డ నాయకులు





**ఆలేరు, జూలై 31 (నినాదం):** ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన పట్టణ బంద్, రాస్తారోకో, ధర్నా కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. బంద్‌కు వ్యాపారులు, ప్రజలు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు స్వచ్ఛందంగా మద్దతు తెలపడంతో పట్టణంలో దుకాణాలు మూతపడి సాధారణ కార్యకలాపాలు కొంత మేర స్థంభించాయి. ఉదయం అఖిలపక్ష నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా బయలుదేరి స్థానిక బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, బీఎస్పీ, అంబేద్కర్ యువజన సంఘం, వ్యాపార సంఘం, మీడియా సంఘం ప్రతినిధులు పాల్గొని ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. నాయకులు మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని ఎన్నికల హామీ ఇచ్చిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కూడా ఇదే హామీని ప్రజలకు ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి చాలా కాలం గడిచినా హామీ అమలు చేయకపోవడం ప్రజలను మోసం చేసినట్లేనని విమర్శించారు. ఆలేరు విద్య, వైద్యం, వ్యాపారం, పరిశ్రమలు, ప్రభుత్వ పరిపాలన తదితర రంగాల్లో వెనుకబడుతోందని, ప్రభుత్వ కార్యాలయాలు క్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని కూడా ఆలేరు నుంచి యాదగిరి గుట్టకు తరలించడం ప్రజాప్రతినిధి నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. రెవెన్యూ డివిజన్ ఏర్పడితే ఆలేరు, రాజపేట, యాదగిరిగుట్ట, మోటకొండూరు, గుండాల మండలాలతో కలిపి సుమారు 98 గ్రామాలు పరిధిలోకి వస్తాయని, రెవెన్యూ డివిజన్ కార్యాలయంతో పాటు దాదాపు 23 ప్రభుత్వ శాఖల కార్యాలయాలు ఏర్పాటు అయ్యే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. దీంతో ప్రజలకు పరిపాలనా సేవలు స్థానికంగానే అందడంతో పాటు ఆలేరు పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం వెంటనే రెవెన్యూ డివిజన్ ప్రకటించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అఖిలపక్ష నాయకులు హెచ్చరించారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మద్దతు ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాటానికి మద్దతుగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి ధర్నాలో పాల్గొన్నారు. ప్రజల పరిపాలనా సౌకర్యాల కోసం రెవెన్యూ డివిజన్ అత్యవసరమని నాయకులు పేర్కొన్నారు.

కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం, కో-కన్వీనర్ చెక్క వెంకటేష్, రాచకొండ జనార్ధన్, వడ్డెమాన్ నరేందర్, పుట్ట మల్లేష్, మొరిగాడి శేఖర్, మొరిగాడి రమేష్, తుంగ కుమార్, చిరిగే శ్రీనివాస్, ఇక్కిరి సహదేవ్, ఇక్కిరి శ్రీనివాస్, ఎలుగల వెంకటేష్, ఎలుగల కుమారస్వామి, చిలుకూరు నర్సిరెడ్డి, పూల హనుమంత్, గంగుల శ్రీనివాస్, కంతుల శంకర్, బేతి కృష్ణహరి, సీహెచ్ ప్రకాష్, కందుల దుర్గేష్, వంగాల నరసింహారెడ్డి, కల్లెపు అడివయ్య, రాచకొండ సీత, ఆర్. ఉదయ్, పద్మ సుద ర్శన్, తీరబోయిన రాజయ్య, చిరబోయిన కొమురయ్య, పున్నపురెడ్డి రాఘవరెడ్డి, చిన్ని అబ్బ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు వేగవంతమైన ఆధునిక న్యాయ సేవలు అవసరం

- వరంగల్ న్యాయ మౌలిక వసతులపై పార్లమెంట్‌లో ప్రశ్నించిన ఎంపీ కడియం కావ్య



**హన్మకొండ, జూలై 31 (నినాదం):** ప్రజలకు వేగవంతమైన ఆరదర్శకమైన న్యాయ సేవలు అందుబాటులోకి రావాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య శుక్రవారం పార్లమెంట్లో లేవనెత్తారు. వరంగల్ జిల్లాలో న్యాయ మౌలిక వసతుల అభివృద్ధి, ఈ-కోర్టుల విస్తరణ, కోర్టు భవనాల నిర్మాణం, డిజిటల్ న్యాయ సేవల పురోగతిపై ఎంపీ లోక్‌సభలో ప్రశ్నించారు. జిల్లాకు కేంద్ర ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం, పూర్తయిన ప్రాజెక్టులు, అమలులో ఉన్న పనులు, ఈ-కోర్టుల అభివృద్ధి పనుల చర్యలపై ఆమె స్పష్టమైన వివరణ కోరారు. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ లిఖితపూర్వక సమాధానం ఇస్తూ జిల్లా, సబ్‌ఆర్డినేట్ కోర్టుల మౌలిక వసతుల అభివృద్ధి పై రాష్ట్రాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు కేంద్రం 1993-94 నుంచి ప్రత్యేక కేంద్ర ప్రాయోజిత పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. తెలంగాణకు గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో రూ. 11.16 కోట్ల నిధులు విడుదల చేసివినియోగించినట్లు కేంద్రం వెల్లడించడం జరిగిందని పేర్కొన్నారు. 2024-25లో రూ. 1.96 కోట్లు, 2025-26లో రూ. 9.20 కోట్లు విడుదల కాగా, 2026-27 సంవత్సరానికి రూ. 15.79 కోట్ల మదర్ శాంక్షన్ మంజూరు చేసినట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన న్యాయ సేవలు అందుబాటులోకి రావాలంటే ఆధునిక సాంకేతికతతో పాటు మెరుగైన మౌలిక వసతులు అవసరమని ఆమె కోరారు. ఈ-కోర్టుల ఫేజ్-3 కింద జిల్లాకు నిధులు మంజూరు చేసి డిజిటల్ సేవలను విస్తరించడం, ఈ-సేవా కేంద్రాల ఏర్పాటు, వీడియో కాన్ఫరెన్సింగ్ సదుపాయాలు కల్పించడం వల్ల న్యాయ సేవలు మరింత ప్రజలకు చేరువవుతాయని ఆమె పేర్కొన్నారు. జిల్లాలో కోర్టుల ఆధునికీకరణ, సాంకేతిక సదుపాయాల విస్తరణతో పాటు భవిష్యత్తులోఅవసరమైన చోట కొత్త న్యాయ మౌలిక వసతులఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని ఎంపీ కోరారు.

# హిందూ స్మశానవాటికలో రెండు విశ్రాంతి గదులు నిర్మిస్తాం

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, జూలై 31 (నినాదం):** ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని లక్ష్మారెడ్డి అన్నారు . శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని హిందూ స్మశానవాటికను పరిశీలించారు. స్మశానవాటిక పరిసరాలను ప్రతిరోజూ మున్సిపల్ కార్మికులతో శుభ్రపరచాలని, పరిశుభ్రమైన వాతావరణాన్ని నిరంతరం కొనసాగించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ సొంత ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలు అద్దె ఇళ్లలో నివసిస్తూ కుటుంబ సభ్యుల మరణానంతరం అంత్యక్రియల సమయంలో తాత్కాలికంగా ఉండేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసింది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే ఉద్దేశంతో బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సహకారంతో హిందూ స్మశానవాటిక ప్రాంగణంలో రెండు విశ్రాంతి గదులను నిర్మించనున్నట్లు తెలిపారు. సొంత ఇళ్లు లేని కుటుంబాలు తమ ఆప్తులను కోల్పోయిన సమయంలో అంత్యక్రియలు పూర్తయ్యే వరకు ఆ గదులను వినియోగించుకునేలా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కన్నవారిని, కట్టుకున్నవారిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబాలు,శవాన్ని రోడ్డుపై పెట్టుకుని నరకయాతన అనుభవించిన దయనీయ పరిస్థితులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, రాష్ట్రరైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, మిర్యాలగూడ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్‌ఓ, బి ఎల్‌ఎలు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్



**నల్లగొండ ప్రతినిధి, జూలై 31 (నినాదం) :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) కార్యక్రమంలో భాగంగా, ఓటరు జాబితాలో చనిపోయిన, శాశ్వతంగా చిరునామా మారిన , ఆబ్సెంటు ఓటర్ల విషయంలో ఆగస్టు 1, 2 తేదీలలో బిఎల్ ఓ స్థాయిలో నిర్వహించే సమావేశానికి బి ఎల్ ఏ లు తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ కోరారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు ఆగస్టు 1న ప్రతిపాదనలను పంపడం జరుగుతుందని, ఆగస్టు 10న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు తెలిపారు. సర్ సందర్భంగా ఓటర్ల నుండి సేకరించిన ఎన్యూమరేషన్ ఫామ్స్ లో తప్పులు, అలాగే చనిపోయిన, శాశ్వతంగా చిరునామా మారిన, వివిధ కారణాలవల్ల ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని ఓటర్ల విషయంలో బిఎల్ఓ స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి జాబితా తయారు చేసేందుకు గాను, ఈనెల ఒకటి రెండు తేదీలలో బి ఎల్ వో స్థాయిలో సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి బిఎల్ఎలు తప్పనిసరిగా హాజరు అయ్యేలా చూడాలని రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ కోరారు. మరోసారి ఎన్యూమరే షన్ ఫారాలను తనిఖీ చేసి ఎక్కడైనా తప్పులు దొర్లినట్లయితే గుర్తించి బిఎల్ఎ ల దృష్టి తీసుకువచ్చి ముసాయిదా జాబితా ప్రచురించే కన్నా ముందే వాటిని సరిచేసుకునే విధంగా చూడాలన్నారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ డబుల్ ఓటర్ల తొలగింపు, ఆన్లైన్ లో ఎన్యూమరేషన్ ఫామ్స్ సమర్పించి ఏదైనా సాంకేతిక సమస్య వల్ల తప్పులు దొర్లినట్లయితే వాటిని సవరించుకునే అవకాశం కల్పించాలని, ఆబ్సెంట్ ఓటర్లను వెంటనే జాబితా నుండి తొలగించకుండా నోటీసులు జారీచేసి మరోసారి అవకాశం కల్పించి తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదన కలెక్టర్ శ్రీనివాస్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి ముంతాజ్ అలీ, బిజెపి పార్టీ తరఫున లింగస్వామి, బి ఆర్ ఎస్ నుండి పిచ్చయ్య, సిపిఐఎం నుండి నర్సిరెడ్డి, టిడిపి నుండి తేలు అన్న రవి, ఏ ఏపీ నుండి ఎస్ కె ఆర్ అన్సారీ, ఎన్సీపీ నుండి రఫీక్,ఏఐఎంఐఎం నుండి ఖాజా గౌస్ మొయినుద్దీన్ ,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణమూర్తి డీటీలు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## వీఆర్ఏ కుటుంబానికి చేయూతనిచ్చిన రెవెన్యూ శాఖ



**కోదాడ,జూలై 31(నినాదం):** అనంతగిరి మండలంలోని వాయిలసింగారం గ్రామానికి చెందిన వీఆర్ఏ బుడిగ భద్రయ్య విధి నిర్వహణలో ఉండగానే మృతి చెందడంతో తహసీల్దార్ (ఎమ్మార్వో) పోలె కమలాకర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. భద్రయ్య కుటుంబానికి రూ. 30 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. భద్రయ్య చేసిన ప్రజాసేవ మరువలేనిదని, ఆయన మృతి రెవెన్యూ శాఖకు తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబానికి రెవెన్యూ శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఏడుకొండలు, ఆర్ఐ వెంకట నాగేష్, గ్రామ పెద్దలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై శ్రద్ధ.. కుటుంబానికి సమయం కేటాయించండి



### రిటైర్డ్ పోలీసులకు ఘన సన్మానం

జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, జూలై 31(నినాదం):** జయశంకర్ భూపాల పల్లి జిల్లా పోలీసు విభాగంలో సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను జిల్లా పోలీసు అధికారుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, రిటైర్డ్ అధికారులను అభినందించి, వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు ఉద్యోగం అత్యంత బాధ్యతాయుతమైనదని, కుటుంబానికి దూరంగా ఉంటూ ప్రజల భద్రత కోసం అంకితభావంతో సేవలందించడం పోలీసు సిబ్బంది గొప్పతనమని అన్నారు. విధి నిర్వహణలో ఎన్నో ఒత్తిడులు, సవాళ్లను సమర్థంగా ఎదుర్కొని సేవలందించిన రిటైర్డ్ అధికారుల సేవలు పోలీసు శాఖకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే కుటుంబ సభ్యులతో విలువైన సమయాన్ని గడుపుతూ ప్రశాంతమైన, ఆనందకరమైన జీవితాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ అధికారులు ఎండి. ఫజల్ ఉల్లా ఖాన్ (ఎస్సై, షీటీమ్), జే. సమ్మిరెడ్డి (ఏఎస్ఐ, ఘణపురం పోలీస్ స్టేషన్), ఎస్. ఉపేందర్ (ఏఆర్ఎస్ఐ, హెడ్‌క్వార్టర్స్)లను ఎస్పీ శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, అడ్మిన్ ఆర్ఐ రత్నం, రిటైర్డ్ అధికారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## జలసిరి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టాలి






### మండల ప్రత్యేక అధికారి కిరణ్

**మహాదేవపూర్, జూలై 31, (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలసిరి కార్యక్రమాన్ని ప్రతి గ్రామపంచాయతీ లో తప్పకుండా చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి కిరణ్ అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలసిరిలో భాగంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి గ్రామానికి ఊట కుంట, పంట కుంట, బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్ యుద్ధ ప్రాతిపదికన ఈనెల 15 లోపు పూర్తి చేయాలని ఆయన తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని ప్రస్తుత వర్షాకాలంలో అన్ని గ్రామ పంచాయతీలలో అంటురోగాలు ప్రబలకుండా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో శానిటేషన్ నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు ఫేస్ 2 వేగవంతంగా పూర్తి చేయాలని గ్రామ పంచాయతీలోని ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు,డివిల్పిఓ మల్లికార్జున్ రెడ్డి, ఎంపీడీవో రవీంద్రనాథ్, తాసిల్దార్ సత్యనారాయణ స్వామి,డి ఈ సాయిలు, ఎంపి ఓ ప్రకాష్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, మండల స్థాయి అధికారులు, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


## స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



బీసీ జాతీయ సంక్షేమ సంఘం పిలుపుతో ఇంటర్ విద్యార్థుల తరగతుల బహిష్కరణ

**చింతపల్లి, జూలై 31 (నినాదం):** బీసీ జాతీయ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య పిలుపు మేరకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం చింతపల్లిలోని మోడల్ స్కూల్ ఇంటర్ విద్యార్థులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల (గవర్నమెంట్ కాలేజ్) ఇంటర్ విద్యార్థులు తరగతులను బహిష్కరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలలో జరుగుతున్న జాప్యం కారణంగా పేద, బీసీ విద్యార్థులు విద్యను కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బకాయిలను విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ఏనుగుల వెంకటేష్, చీమల వెంకటేష్, కుందేళ్ల శ్రీశైలం, సీత శివకుమార్, గంట జగదీష్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే ఈ ఉద్యమానికి మద్దతుగా ఆర్టీఐ ప్రచార సమితి మండల అధ్యక్షుడు చెట్టిమల్ల సురేష్ రావు హాజరై విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

## నూతన ఎస్సైని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



**కోదాడ,జూలై 31 (నినాదం):** అనంతగిరి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఏడుకొండలను బీఆర్ఎస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఎం.డి. ఆఫ్జల్, మాజీ సర్పంచ్ పందిరి వీరయ్య, మాజీ ఎంపీటీసీ బానోతు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**కోదాడ,జూలై 31 (నినాదం):** అనంతగిరి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఏడుకొండలను కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కొండపల్లి వాసు, బుర్ర పుల్లారెడ్డి, ముత్తినేని కోటేశ్వరరావు, బుర్ర నరసింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ వ్యవస్థపై ఫోకస్..

**అంతర్గాంలో అదనపు కలెక్టర్ విస్తృత పర్యటన..!!**

**అంతర్గాం మండలంలో భూ భారతి, ప్రజావాణి దరఖాస్తులపై సమీక్ష**

**స్పిన్నింగ్ మిల్ భూముల పరిశీలన. యెల్లంపల్లి ప్రాజెక్టులో నీటి పరిస్థితుల అంచనా**





**అంతర్గాం, జూలై 31 (నినాదం):** పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అంతర్గాం మండలంలో శుక్రవారం విస్తృతంగా పర్యటించి, రెవెన్యూ శాఖ పనితీరును క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ముఖ్యంగా 30 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న భూ భారతి దరఖాస్తులు, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యంపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, నిర్ణీత గడువులోపు అన్ని దరఖాస్తులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండల కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం పురోగతిని పరిశీలించిన అదనపు కలెక్టర్, ప్రతి దరఖాస్తును పారదర్శకంగా, వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. అనంతరం అంతర్గాం పరిధిలోని స్పిన్నింగ్ మిల్ భూములను ప్రత్యక్షంగా పరిశీలించి, భూములకు సంబంధించిన అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. తదుపరి శ్రీపాద యెల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించిన అదనపు కలెక్టర్, ప్రస్తుత నీటి ఇన్‌ఫ్లో--అవుట్‌ఫ్లో పరిస్థితులను పరిశీలించారు. సాగునీటి శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ), డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డీఈఈ) తో పాటు ఇతర అధికారులతో సమావేశమై జలాశయ పరిస్థితులు, నీటి నిర్వహణ, భవిష్యత్ కార్యాచరణపై సమీక్ష నిర్వహించారు. మండలంలో పెండింగ్ సమస్యల పరిష్కారంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.

# వర్షాకాలంలో పారిశుద్ధ్యంకి పెద్దపీట

**కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, జూలై 31, (నినాదం):** వర్షాకాలం లో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ లతో కలిసి పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ప్రతిరోజు చెత్త సేకరణ, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని తెలిపారు. త్రాగునీటి సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలోని పాతకొమ్ముగూడెం గ్రామంలోని చెరువును మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ తో కలిసి పరిశీలించారు. చెరువు పరిస్థితి, నీటి నిల్వలు తదితర అంశాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారులు తమ ఇండ్లను నిర్ణీత విస్తీర్ణంలో త్వరగా నిర్మించుకునే విధంగా అధికారులు అవగాహన కల్పించాలని, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. మండల కేంద్రంలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యులు, సిబ్బంది హాజరు, పారిశుధ్య నిర్వహణ, ఓ.పి., ల్యాబ్, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం దృష్ట్యా అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు.

# భైంసా మున్సిపల్ కార్మికులకు డ్రస్సులు గ్లౌజుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**నిర్మల్ ప్రతినిధి, జూలై 31 ( నినాదం):** భైంసా పట్టణ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ కార్మికులకు కిట్ డ్రెస్సులు, గ్లౌజులను ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, మున్సిపల్ చైర్మన్ తుమోల్ల దత్తు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, పట్టణ పరిశుభ్రతతో పాటు ప్రజారోగ్య పరిరక్షణలో మున్సిపల్ కార్మికుల సేవలు ఎంతో విలువైనవని తెలిపారు. ఎండ, వానలను లెక్కచేయకుండా ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు వారు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమోల్ల దత్తు మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

**అధికారులకు వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత ఆదేశాలు**



**సుల్తానాబాద్, జూలై 31 (నినాదం):** సుల్తానాబాద్ పట్టణంలోని స్మశాన వాటికను శుక్రవారం మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత ఆకస్మికంగా సందర్శించి పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. పరిసరాల్లో పేరుకు పోయిన చెత్తను వెంటనే తొలగించడంతో పాటు వర్షపు నీరు నిల్వ కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్మశాన వాటికలోని బాత్రూంలను పరిశుభ్రంగా ఉంచాలని, వర్షాల కారణంగా నిలిచిన నీటిని వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. అలాగే ఎవరూ చెత్త వేయకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. స్మశాన వాటికను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వైస్ చైర్‌పర్సన్ స్పష్టం చేశారు. ప్రజలు కూడా చెత్త వేయకుండా సహకరించి పరిశుభ్రతను కాపాడాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# బాలికల రక్షణ ఆపరేషన్‌లో ప్రతిభకు గుర్తింపు

**కానిస్టేబుల్ డి.రమేష్ యాదవ్ కు సీఐ రంజిత్ రావు రివార్డు అందజేత**

**సుల్తానాబాద్, జూలై 31 (నినాదం):** ఇటీవల సుల్తానాబాద్ మండల కేంద్రంలోని బాల సదన్ నుంచి ఇద్దరు బాలికలు గోడదూకి పారిపోయిన ఘటనలో వారిని సురక్షితంగా గుర్తించి రక్షించిన ఆపరేషన్‌లో విశేషంగా సేవలందించిన కానిస్టేబుల్ డి. రమేష్ యాదవ్ ను సుల్తానాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పొన్నమనేని రంజిత్ రావు అభినందించి రివార్డు అందజేశారు. బాలికలను అత్యంత వేగంగా గుర్తించి సురక్షితంగా బాలసదన్‌కు చేర్చడం లో కానిస్టేబుల్ రమేష్ యాదవ్ చొరవ, అప్రమత్తత, విధి నిర్వహణలో చూపిన నిబద్ధత ప్రశంసనీయమని సీఐ రంజిత్ రావు పేర్కొన్నారు. విధి పట్ల అంకితభావంతో పనిచేసే సిబ్బందిని ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది కానిస్టేబుల్ రమేష్‌కు అభినందనలు తెలియజేస్తూ, ఇటువంటి గుర్తింపులు మరింత ఉత్తేజాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్ ఉన్నారు.




# సదరం శిబిరం పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్**





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 31 (నినాదం) :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న సదరం శిబిరంలో వైద్య పరీక్షలను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం శిబిరాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆయన లోకోమోటార్ (ఆర్థోపెడిక్) విభాగంలో వైకల్య నిర్ధారణ ప్రక్రియను పరిశీలించారు. అర్హులైన దివ్యాంగులకు యూడీఐడీ (ఖణ×ణ) ధ్రువపత్రాలను త్వరితగతిన జారీ చేయాలని, ధ్రువపత్రాల ప్రక్రియలో ఎలాంటి పెండింగ్‌లు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు సులభంగా అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. శిబిరానికి హాజరైన లబ్ధిదారుల సంఖ్య, వైకల్య నిర్ధారణ విధానం, వివిధ రకాల వైకల్యాలకు నిర్ణయించే శాతం తదితర అంశాలపై ఆర్థోపెడిక్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించి ప్రతి దివ్యాంగుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏపీడీ రామకృష్ణ, ప్రభుత్వ ఆసుపత్రి ఉప పర్యవేక్షకులు డా. కృష్ణ, యూడీఐడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టమే తన బాధ్యత..

**6వ వార్డులో ముందస్తు చర్యలు**

**వార్డు ప్రజల కోసం క్షణాల్లో స్పందన**

**వర్షాకాల అప్రమత్తతలో 6వ వార్డు ఆదర్శం**

**కౌన్సిలర్ బాకం సాయి కిరణ్**







**సుల్తానాబాద్, జూలై31 (నినాదం):** వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సుల్తానా బాద్ మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ బాకం సాయి కిరణ్ ముందస్తు చర్యలు చేపట్టారు. వార్డులో పర్యటిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలను తెలుసుకుని, వెంటనే స్పందించారు. జేసీబీ సహాయంతో రోడ్లు, డ్రైనేజీల్లో పేరుకుపోయిన పూడికను తొలగించే పనులకు శ్రీకారం చుట్టారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా, పారిశుద్ధ్యం మెరుగుపడి ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవడం స్థానికుల ప్రశంసలు అందుకుంది. పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ పరిశీలించి, అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు, యువకులు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, 6వ వార్డులో అభివృద్ధి, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని కౌన్సిలర్ బాకం సాయి కిరణ్ తెలిపారు.

# వర్షాకాలం నేపథ్యంలో బావుల్లో క్లోరినేషన్



**చింతలమానేపల్లి, జూలై 31 (నినాదం):** వర్షాకాలంలో నీటి ద్వారా వ్యాపించే అంటువ్యాధులను నివారించేందుకు చింతలమానేపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తాగునీటి బావుల్లో క్లోరినేషన్ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ మేకల పోశక్క, ఉపసర్పంచ్ టొంబ్రె శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఎంపీడబ్ల్యూ (పీఐ) సిబ్బంది గ్రామంలోని తాగునీటి బావుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ శుద్ధి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేకల పోశక్క మాట్లాడుతూ, వర్షాకాలంలో తాగునీరు కలుషితమై ప్రజలు అంటువ్యాధుల బారిన పడే ప్రమాదం ఉన్నందున ముందస్తు జాగ్రత్తగా బావులను శుభ్రపరిచి క్లోరినేషన్ చేపడుతున్నట్లు తెలిపారు. మురికి నీరు చేరిన ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి నాలీలను గాని రోడ్డుపైన ఆగినటువంటి మురికి నీరులో గాని బ్లీచింగ్ పౌడర్ చల్లిపించి దోమలు ఈగల నుండి ఎలాంటి అంటు వ్యాధులు రాకుండా జాగ్రత్తలు చేపట్టినారు, ఇలా చింతలమానుపల్లి మండల కేంద్రంలోని ప్రతి వార్డు తిరుగుతూ అశుభ్రంగా ఉన్న ప్రాంతాలు అన్నింటిని కూడా మున్సిపాలిటీ సిబ్బందితో శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగింది అట్లాగే ప్రతి వార్డు లో ఉన్న ప్రజలతో మాట్లాడి ఈ వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అందరికీ వివరించడం జరిగింది తమ ఇల్లు పరిశుభ్రంగా ఉంటే గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ గారు అందరికీ తెలిపినారు, కాబట్టి ఇంటి ఆవరణంలో ఎలాంటి చెత్త చెదారం వేయకుండా బయట వేసి కాలపెట్టాలని తెలిపినారు, ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రజలంతా తప్పనిసరిగా కాచి వడబోసిన నీటినే తాగాలని, ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామంలోని ప్రజలు తమ ఇంటి ఆవరణమును పరిశుభ్రంగా ఉంచుకోవాలి, మరి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి ఈ వర్షాకాల సమయంలో కరెంటు స్తంభాల దగ్గరికి పిల్లలను పంపకూడదు మరి తాము వెళ్ళకూడదు అని తెలిపినారు, గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కూడా సహకరించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ టొంబ్రె శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది, ఎంపీడబ్ల్యూ వర్కర్లు పాల్గొన్నారు.

**నాటువైద్యం ప్రాణానికి ప్రమాదం**

చింతలమానేపల్లి కేంద్రంలో గత రెండు సంవత్సరాల క్రితం రాత్రి సమయంలో పాము కాటుకు గురై సరైన సమయంలో ఆసుపత్రి తరలించకపోగా మహిళా మరణించడం జరిగింది దీని దృష్టిలో ఉంచుకొని ప్రజలందరూ కూడా రాత్రి వేళలో చీకటి ప్రాంతంలో సంచరించవద్దని ఎటువంటి వెలుతురు లేకుండా బయట తిరగవద్దని అవగాహన కల్పించినారు, ఇంటి ఆవరణంలో చెత్తాచెదారం ఎక్కువగా ఉంటే క్రిమి కీటకాలు సంచరించే అవకాశం ఉంటుంది కావున మన ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఎటువంటి క్రిమి కీటకాలు రావని చెప్పినారు రాత్రి సమయంలో ఏ క్రిమి కిటకం కాటు వేసినా సరైన సమయంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని చెప్పి అన్నారు ప్రజలందరూ కూడా ఎటువంటి నాటు వైద్యం చేసుకోవద్దని అలా చేస్తే మనసుల ప్రాణానికే ముప్పు ఉంటుందని రాత్రి సమయంలో అందరూ జాగ్రత్తగా ఉండాలని ఉప సర్పంచ్ టోంబ్రే శ్రీనివాస్ తెలిపినారు.

# ప్రతి ఇంటికి ఇంకుడు గుంత

**ప్రతి గ్రామానికి 5 పంట కుంటలు**

**జలసిరి-పారిశుద్ధ్యంపై ఎంపీడీవో దివ్యదర్శనరావు కీలక ఆదేశాలు**




**సుల్తానాబాద్, జూలై 31 (నినాదం):** సుల్తానాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నీలగిరి దివ్య దర్శన్ రావు అధ్యక్షతన మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జల సిరి కార్యక్రమం అమలు, గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై పలు కీలక సూచనలు జారీ చేశారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత, ప్రతి హ్యాండ్‌బోర్ వద్ద కమ్యూనిటీ ఇంకుడు గుంత, అలాగే ప్రతి గ్రామంలో కనీసం ఐదు పంట కుంటలు తప్పనిసరిగా నిర్మించాలని ఎంపీడీవో ఆదేశించారు. వంషపు నీటిని భూగర్భ జలాలుగా మళ్లించేందుకు ఈ చర్యలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. మురుగు నీటి నిల్వల వల్ల పారిశుద్ధ్య సమస్యలు, దోమల వ్యాప్తి పెరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట్ల క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహించాలని సర్పంచులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పెద్దపల్లి డీఎల్పీఓ దేవకీదేవి, మిషన్ భగీరథ సహాయ ఇంజనీర్లు శ్రీకాంత్, సూర్య తేజ, పంచాయతీరాజ్ సహాయ ఇంజనీర్ సచిన్, మండల పంచాయతీ అధికారి కుమారి మౌనికతో పాటు మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# మోకాళ్ళ లోతు వాగు దాటి గిరిజన గూడెంలోకి శ్రీహరి రావు

**ఇల్లు కోల్పోయిన బాధితురాలిని పరామర్శించి.. 11 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి హామీ**





**నిర్మల్ ప్రతినిధి, మామడ : జూలై 31( నినాదం ):** మామడ మండలం తోటిగూడ గ్రామపంచాయతీ పరిధిలోని మల్కాపూర్ ఆదివాసీ గిరిజన గూడెం.. అక్కడికి చేరుకోవాలంటే వాహనాలు వెళ్లవు. వాగులు, ఒర్రెలు దాటి దాదాపు ఐదు కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించాల్సిందే. అనారోగ్యం వచ్చినా.. అత్యవసరం వచ్చినా ఆ గూడెం ప్రజలు ప్రపంచానికి దూరంగా ఒంటరిగానే జీవనం సాగిస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గిరిజన మహిళ సీడం గంగుబాయి ఇల్లు కూలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి కూచాడి శ్రీహరి రావు శుక్రవారం ఎలాంటి హడావుడి లేకుండా కాలినడకన బయలుదేరి, మోకాళ్ల లోతు వాగులు, ఒర్రెలను దాటి మల్కాపూర్ గూడెంకు చేరుకున్నారు. ఇల్లు కోల్పోయిన గంగుబాయిని పరామర్శించి ధైర్యం చెప్పారు. గూడెంలోని 11 ఆదివాసీ గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, గూడెంలో త్రీఫేస్ విద్యుత్తు కోసం జిల్లా కలెక్టర్, విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. శ్రీహరి రావును చూసిన గూడెం ప్రజలు భావోద్వేగానికి గురయ్యారు. "ఇప్పటివరకు మా గూడెం వైపు ఏ నాయకుడు కూడా రాలేదని ఇంత కష్టపడి మమ్మల్ని చూసేందుకు వచ్చిన మొదటి నాయకుడు మీరు" అంటూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోటి గూడ సర్పంచ్ మోతీబాయి భీమ్రావు, గాయిద్ పల్లి సర్పంచ్ రాథోడ్ సోనియా, వాస్తాపూర్ సర్పంచ్ భూమ్ రెడ్డి, మొండిగుట్ట సర్పంచ్ భీమేష్, మాజీ ఎంపీపీ జై సింగ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాథోడ్ సంతోష్ తో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# విశిష్ట సేవలకు గౌరవ వందనం..

**పోలీసు శాఖ నుంచి ఘన వీడ్కోలు**

**దశాబ్దాల సేవలను కొనియాడిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్ఐ సంజీవయ్యకు సన్మానం.. జ్ఞాపిక అందజేత**



**గోదావరిఖని, జూలై 31 (నినాదం):** ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో ఎన్నో సంవత్సరాలు అంకితభావంతో సేవలందించిన పోలీసు అధికారికి రామగుండం పోలీస్ కమిషనరేట్ ఘనంగా వీడ్కోలు పలికింది. పెద్దపల్లి జోన్ పరిధిలోని గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ)గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన సంజీవయ్యను శుక్రవారం కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో ఉద్యోగ విరమణ ఒక సహజమైన మైలురాయేనని, అయితే సేవా కాలంలో చూపిన నిజాయితీ, క్రమశిక్షణ, ప్రజల పట్ల అంకితభావమే ఆ ఉద్యోగికి చిరస్థాయిగా గుర్తింపును తీసుకువస్తాయని పేర్కొన్నారు. పోలీసు శాఖలో సంజీవయ్య అందించిన సేవలు ఆదర్శప్రాయమని ప్రశంసించారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా పోలీసు కుటుంబంలో భాగంగానే ఉంటారని, ఎలాంటి అవసరం వచ్చినా శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. సంజీవయ్య, ఆయన కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని, వారి పిల్లలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ కె. శ్రీనివాస్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏఓ) శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ రమేష్, ఆర్ఐ రమేష్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం, సీసీ సందీప్‌తో పాటు పలువురు పోలీసు అధికారులు పాల్గొని సంజీవయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

# మారుమూల ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు

**సామాజిక ఆసుపత్రిని ఆధునికరిస్తాం**

**వైద్య విద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత**

**ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**





**మహదేవపూర్, జులై 31 (నినాదం):** మరుముల ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యశాలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఐటి పరిశ్రమల శాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో ఐడిబిఐ సహకారం తో ఎంఎన్జి ఆసుపత్రి హైదరాబాద్, ఒమేగా ఆసుపత్రి కరీంనగర్ వైద్యులు మరియు వైద్యసిబ్బందిచే ఉచిత క్యాన్సర్ కంటి నిర్ధారణ పరీక్షలు వైద్య సిబ్బందిచే ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యంగా మహిళలు క్యాన్సర్ వ్యాధి భారిన పడకుండా రాష్ట్రవ్యాప్తంగా సర్వైకల్ పరీక్షలు నిర్వహణకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తుందని తెలిపారు. దీంతో పేదోళ్లకు ఉపయోగపడాలని దాని ద్వారా వారు ఆర్థికంగా చిదిగిపోకుండా ఆదిలోనే వ్యాధిని గుర్తించి వ్యాధి అంకి చూడాలని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అని ఆయన వివరించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పెరిమీటర్, హెల్త్ ఏటీఎం, వంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు, హెల్త్ ఏటీఎం ద్వారా 64 రకాల వైద్య పరీక్షలను వేగంగా నిర్వహించే అవకాశం ఉంటుందని అన్నారు. హెల్త్ ఏటీఎం ద్వారా నిర్వహించిన పరీక్షలకు కార్డు ఇస్తారని తద్వారా ఐదు సంవత్సరాలు వరకు రిపోర్ట్స్ భద్రంగా ఉంటాయని ఆయన వివరించారు. కంటి పరీక్షల కోసం ప్రత్యేక యంత్రం గుండె సంబంధిత సమస్యలను గుర్తించేందుకు ఈసీజీ యంత్రాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కాటారం డివిజన్ పరిధిలో 680 మందికి హైదరాబాదులో ఉచిత కంటి ఆపరేషన్ నిర్వహించి వారికి చూపు ప్రసాదించినట్లు, మంథని నియోజకవర్గ వ్యాప్తంగా 45 వేల మందికి కంటి చికిత్సలు చూపించినట్లు ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజోపయోగ కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని ఈ వైద్య క్యాంపులో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి మంత్రి అభినందించారు. మహదేవపూర్ సామాజిక ఆసుపత్రి శిథిలావస్థలో ఉందని దానిని ఆధునికరిస్తానని ఆయన తెలిపారు. అనంతరం వైద్యులను ఆయన శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ శ్రీకాంత్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాపు, వి బి జి రాంజీ రాష్ట్రసభ్యుడు దండురమేష్, కాటారం ఆర్డీవో రవీందర్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో రవీంద్రనాథ్, అంకాలజిస్ట్ డాక్టర్ సంతోష్ రెడ్డి, స్థానిక సర్పంచ్ హసీనా భాను, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిరుమల, పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, ఐడిబిఐ మేనేజర్ చంద్రమౌళీశ్వర రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# అధికారులు నిరంతరం పరిస్థితిని పర్యవేక్షించాలి

**కలెక్టర్ భవేశ్ మిశ్రా**





**నిర్మల్ ప్రతినిధి, ఖానాపూర్: జులై 31( నినాదం):** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కడెం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాఅధి, కారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన కడెం ప్రాజెక్టును ఆకస్మికంగా సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం, ప్రస్తుత నీటి నిల్వ, ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో వివరాలను ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో గత రెండు రోజులు గా కురుస్తున్న భారీ వర్షాలు, రానున్న రోజుల్లోనూ వర్షాలు కొనసాగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తంగా ఉండి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. ప్రాజెక్టు దిగువ ప్రాంతాల గ్రామాల ప్రజలకు నీటి విడుద లకు సంబంధించిన సమాచారాన్ని ముందుగానే అందించి అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రాజెక్టు అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటూ నీటి మట్టం, ప్రవాహ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రాజెక్టు గేట్లు, నీటి ప్రవాహ ప్రాంతాలు, ఇతర ప్రమాదకర ప్రాంతాల్లోకి అనధికార వ్యక్తులు ఎవరూ ప్రవేశించకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. భవిష్యత్ అవసరా లు, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టులో నీటి నిర్వహణను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం ఖానాపూర్ పట్టణంలోని హైటెక్ సిటీ మైనారిటీ వసతి గృహానికి వెళ్లే మార్గంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారిని కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుం డా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నిత్యావసర వస్తువులు, అవసరమైన సామగ్రిని నిరంతరం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ సహాయక చర్యలను వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక, నీటిపారుదల శాఖ అధికారులు జగదీష్, రాజేంద్ర ప్రసాద్, ప్రవీణ్ కుమార్, వీరన్న, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, తహశీల్దార్లు ఖాజా మొయినుద్దీన్, సుజాత, , ఎంపీడీఓ రాధా రాథోడ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న సీఎం సతీమణి





**హైదరాబాద్ బ్యూరో, జులై 31 (నినాదం ):** బోనాల మహోత్సవాల సందర్భంగా సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహాకాళి అమ్మవారిని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సతీమణి గీతా రెడ్డి శుక్రవారం భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి పట్టు వస్త్రాలు, పసుపు, కుంకుమతో మొక్కులు సమర్పించారు. దర్శనం అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు గీతా రెడ్డికి తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ శాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె ప్రార్థించారు. బోనాల ఉత్సవాల నేపథ్యంలో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. గీతా రెడ్డి ఆలయానికి చేరుకున్న సందర్భంగా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టగా, ఆలయ కమిటీ సభ్యులు ఆమెకు స్వాగతం పలికారు.







# ఉద్యోగుల ఉత్తమ సేవలు గుర్తుండిపోతాయి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల బ్యూరో జులై 31( నినాదం ) :** జిల్లా అభివృద్ధిలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత తన వంతుగా కృషి చేశారని, ఉద్యోగ విరమణ చేసినప్పటికీ ఉద్యోగుల ఉత్తమ సేవలే ఎప్పటికీ గుర్తుండిపోతాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి నుషిత ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమాన్ని శుక్రవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మైనారిటీ సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారిగా కూడా తన సేవలందించారని కొనియాడారు. శేష జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నుషిత దంపతులను కలెక్టర్ శాలువా, జ్ఞాపిక, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కుటుంబ సభ్యులు, సహోద్యోగులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున హాజరై జ్ఞాపికలను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్, సర్వే ఏడి నూకరాజు, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ బాషా, డిపిఓ శ్రీకాంత్, డిఐఈఓ హృదయ రాజ్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్‌లో గోరింటాకు సందడి...

**విద్యార్థినుల్లో భారతీయ సంస్కృతికి నూతన ఊపు**

**ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి**



**సుల్తానాబాద్, జులై 31 (నినాదం):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఆల్ఫోర్స్ పా ఠశాలలో శుక్రవారం విద్యార్థినీల ఆధ్వర్యంలో గో రింటాకు వేడుకలు సంప్రదాయబద్ధంగా, ఉత్సాహ భరితంగా నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థి నీలు ఆనందోత్సా హాల తో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సంద ర్భంగా ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడు తూ ఆషాఢ మాసంలో మహిళలు సామూహికం గా జరుపుకునే గోరింటాకు వేడుక భారతీయ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. డిజిటల్ యుగంలో సంప్రదాయ పండుగల పట్ల ఆసక్తి తగ్గుతున్న నేపథ్యంలో విద్యార్థుల కు మన సంస్కృతి, ఆచార వ్యవహారాల పై అవగాహన కల్పించేందుకు ఆల్ఫోర్స్ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ఇలాంటి వేడుకలు కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు భావితరాలకు మ న వారసత్వాన్ని అందించే గొప్ప వేదికలుగా నిలు స్తాయని, అందుకే ప్రతి ఏడాది ఈ వేడుకలను ని ర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమాన్ని విజ యవంతంగా నిర్వహించిన విద్యార్థినీలను అభి నందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపా ల్, అధ్యాపక బృందం, విద్యార్థినీలు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# 3న అగాధ ట్రైలర్ విడుదలకు సన్నాహాలు




సీనియర్ దర్శకుడు, నిర్మాత ఎంఎస్ రాజు మరోసారి దర్శకుడిగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం 'అగాధ'. మిస్టికల్ డివైన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రలో నటి స్తుండగా, ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. తాజాగా ఈ సినిమా ట్రైలర్ విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఆగస్టు 3 మధ్యాహ్నం 12 గంటలకు 'అగాధ' ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. ఈ ట్రైలర్ ద్వారా సినిమా కథ, ఆధ్యాత్మిక నేపథ్యం, మిస్టరీ ఎలిమెంట్స్‌పై మరింత స్పష్టత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. విడుదలకు ముందే ప్రేక్షకుల్లో ఆసక్తిని మరింత పెంచేలా ట్రైలర్ ఉండబోతుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కాశీ విశాలాక్షి బలుసు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, అజయ్ కెఆర్ సమర్పిస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలను ఎంఎస్ రాజు స్వయంగా నిర్వహించడం విశేషం. తన కెరీర్‌లో ఎన్నో విజయవంతమైన చిత్రాలు అందించిన ఆయన, ఈసారి విభిన్నమైన ఆధ్యాత్మిక థ్రిల్లర్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్లతో పాటు శ్రవణ్ రెడ్డి, ఉల్కా గుప్తా, జోవికా విజయ్ కుమార్, సిజ్జు, రోషన్, శ్రేయా రాణి రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రతి పాత్రకూ కథలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని చిత్రబృందం చెబుతోంది. భారీ స్థాయిలో రూపొందిన 'అగాధ' చిత్రం ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఒకేసారి విడుదల కానుండటంతో ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో తీసుకురాబోతున్నారు. ఇప్పటికే ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసిన చిత్రబృందం, ట్రైలర్ విడుదల అనంతరం మరింత దూకుడుగా ప్రమోషన్స్ నిర్వహించనుంది. మిస్టరీ, ఆధ్యాత్మికత, థ్రిల్లింగ్ అంశాల సమ్మేళనంగా తెరకెక్కిన ఈ చిత్రం ఎంఎస్ రాజుకు దర్శకుడిగా మరో విజయాన్ని అందిస్తుందా అనే ఆసక్తి సినీ అభిమానుల్లో నెలకొంది.

# వారణాసి వాయిదా ప్రచారాలకు చెక్




దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా మెగా ప్రాజెక్ట్ వారణాసిపై గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో వినిపిస్తున్న వాయిదా ప్రచారాలకు ఫుల్ స్టాప్ పడింది. ఈ సినిమా ప్రకటించిన తేదీకే విడుదల కానుందని చిత్ర యూనిట్‌కు చెందిన విశ్వసనీయ వర్గాలు స్పష్టం చేసినట్లు సమాచారం. దీంతో అభిమానుల్లో నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'వారణాసి' ఒకటి. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా జోనాస్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ ముగ్గురు స్టార్‌ల కలయికతో పాటు రాజమౌళి దర్శకత్వం కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల ఈ సినిమా విడుదల వాయిదా పడే అవకాశం ఉందంటూ సోషల్ మీడియాలో పలు కథనాలు వైరల్ అయ్యాయి. భారీ విజువల్ ఎఫెక్ట్స్, విస్తృత స్థాయిలో జరుగుతున్న నిర్మాణ పనుల కారణంగా విడుదల తేదీ మారొచ్చని ప్రచారం జరిగింది. అయితే చిత్ర యూనిట్ వర్గాల సమాచారం ప్రకారం అలాంటి పరిస్థితి ఏదీ లేదని, సినిమా ముందుగా ప్రకటించినట్లుగానే 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందని తెలుస్తోంది. ప్రస్తుతం సినిమా షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రణాళిక ప్రకారమే కొనసాగుతున్నాయని సమాచారం. ఇప్పటికే కీలక షెడ్యూళ్లు పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా నిర్ణీత గడువులో పూర్తి చేసేలా చిత్రబృందం పని చేస్తోందని తెలుస్తోంది. 'వారణాసి' విడుదలకు ఇంకా 250 రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో అభిమాను ల్లో ఉత్సాహం మరింత పెరిగింది. రాజమౌళి ప్రతి సినిమాను అంతర్జాతీయ స్థాయిలో రూపొందించే తీరు, మహేష్ బాబు తొలిసారి ఆయన దర్శకత్వంలో నటిస్తుండటం, ప్రియాంక చోప్రా రీఎంట్రీ వంటి అంశాలు ఈ చిత్రాన్ని మరింత ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి. భారీ బ్జడెట్‌తో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రూపొందుతున్న ఈ చిత్రం భారతీయ సినిమా స్థాయిని మరో మెట్టుకు తీసుకెళ్తుందనే అంచనాలు ఉన్నాయి. విడుదల తేదీపై స్పష్టత రావడంతో ఇకపై చిత్రబృందం నుంచి టీజర్, పోస్టర్లు, ఇతర ప్రచార కార్యక్రమాలకు సంబంధించిన వరుస అప్‌డేట్లు వచ్చే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# రామాయణ మూవీలో డ్రెస్సింగ్‌పై సోషల్ మీడియాలో రచ్చ



బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణం' ట్రైలర్ విడుదలైనప్పటి నుంచీ పలు అంశాలపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. తాజాగా ఈ చిత్రంలో రాణి కైకేయి పాత్రలో నటిస్తున్న ప్రముఖ నటి లారా దత్తా తొలి లుక్‌పై నెటిజన్లు రకరకాల కామెంట్లు చేస్తున్నారు. త్రేతా యుగంలో సాగిన పురాణ గాథ ఆధారంగా రూపొందుతున్న ఈ సినిమాలో, లారా దత్తా ధరించిన మోడ్రన్ డిజైనర్ బ్లౌజ్, స్టైలిష్ హెయిర్‌స్టైల్ పట్ల పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. త్రేతాయుగ కాలానికి తగినట్లుగా కాకుండా, ప్రస్తుత కాలానికి తగ్గట్టుగా నీట్‌గా కుట్టిన డిజైనర్ బ్లౌజ్, హెయిర్, సెలూన్ స్టైల్ హెయిర్‌స్టైల్‌తో లారా కనిపించడంపై విమర్శలు వస్తున్నాయి. త్రేతా యుగంలో ప్లెయిన్ రా సిల్క్ చీరలు, హెవీ స్టోన్ ఎంబ్రాయిడరీ, కాంట్రాస్ట్ బ్లౌజ్‌లు ఎవరూ డిజైన్ చేసేవారు? అంటూ కొందరూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

# తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే నటనలో అడుగుపెట్టా


**అందాల తార**

**ప్రీతి ముకుందన్ అంతరంగం**



తాను నటనని కెరీర్‌గా ఎంచుకోవడానికి తల్లిదండ్రుల ప్రోత్సాహమే కారణమని అందాల తార ప్రీతి ముకుందన్ అభిప్రాయపడింది. ఇటీవల 'బ్లాస్ట్', 'హృదయం మురళీ'లాంటి చిత్రాలలో వైవిధ్యమైన పాత్రల్లో కనిపించి ఆకట్టుకుంది ప్రీతి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన మొదటి ఆడిషన్‌కు సంబంధించిన ఓ ఆసక్తికర సంగతిని పంచుకుంది. మా ఫ్యామిలీలో అందరం చదువుపైనే ఎక్కువ దృష్టి పెట్టే వాళ్లం. మా వాళ్లు చదువులో నన్ను ఎంతగా ప్రోత్సహించేవారో.. నేను నా మనసుకు నచ్చినట్టు కూడా నడుచుకోవాలని అంతే పట్టుదలతో ఉండేవారు. అందుకే కెరీర్ ప్రారంభంలో కొంత కాలం మోడలింగ్ చేశాను. 18 ఏళ్ల వయసులోనే నాకు ఓ చిత్రంలో నటించే అవకాశం వచ్చింది. అప్పుడు నటనపై నాకంత నమ్మకం లేక ఆడిషన్ ఇవ్వలేనని చెప్పేశా. కానీ మా అమ్మానాన్న 'నువ్వు ఇది ఎందుకు ప్రయత్నించకూడదని ఆడిషన్‌కు వెళ్లమని ప్రోత్సహించారు. దాంతో ఆడిషన్‌లో నా వంతు నేను ప్రయత్నించాను కానీ, ఆ పాత్ర దక్కలేదు. కానీ నా తల్లిదండ్రులు నాలో ఆత్మవిశ్వాసాన్ని నింపిన క్షణమది. చిత్రపరిశ్రమ ఓ కొత్త ప్రపంచం. మా వాళ్లకి దాని గురించి ఏ మాత్రం తెలియదు కానీ, మనసుకి నచ్చింది చేయమని చెప్పడంతోనే నా ప్రయాణం మొదలైంది. ఆ తర్వాతే నెమ్మదిగా నటన పట్ల అభిరుచి పెరిగి, సినిమాని ప్రేమించడం మొదలు పెట్టానని అంది.

# దీపావళి బరిలో సూర్య 47 మూవీ



కథానాయకుడు సూర్య ఇటీవలే 'కరుప్పు' సినిమా విజయంతో తదుపరి చిత్రాల విషయంలో జోరు పెంచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వచ్చే నెల ఆయన... మమితా బైజు ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాతో ప్రేక్షకుల్ని మరోసారి పలకరించనున్నారు. అయితే తాజాగా సూర్య, కథానాయిక నజ్రియా జంటగా రూపొందుతున్న 'సూర్య 47' చిత్రం కూడా విడుదల తేదీని ఖరారు చేసుకున్నట్లు తెలిసింది. 'ఆవేశం' ఫేమ్ జీతూ మాధవన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని చిత్రబృందం దీపావళికి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తుందట. దీపావళికి విడుదల ఖరారైతే ఈ ఏడాది సూర్య ఖాతాలో మూడు చిత్రాలు చేరనున్నాయి. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో నస్లేన్ కీలకపాత్ర పోషిస్తున్నాడు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)Published at 6-3-439, kisannagar, Karimnagar-505001 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787